# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

*Hundred and fourth day of the First Session of*
*The Andhra Pradesh Legislative Assembly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 6th July, 1968.

The House met at Half-Past Eight of the Clock.

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS.

### SCARCITY OF SUGAR

2490—

* 5650 Q—Sarvasri S Vemayya and Ahmed Hussain (Put by Sri K. Govinda Rao) (Anakapalli).—Will the hon Minister for Revenue and Civil Supplies be pleased to state ·

(a) whether the Government have taken notice of the serious sugar supply position in the State and if so, action contemplated to relieve it,

(b) the number of hotels, sweetmeat shops, bakeries and pepperment factories which are closed after partial de-control of sugar in the twin cities of Hyderabad and Secunderabad,

(c) how far the partial decontrol of sugar to the extent of 60% is useful to the public in the State now, and

(d) whether it is a fact that this Government is pressing th Government of India to decontrol sugar completely, and if so, the reasons therefor ?

The Minister for Revenue and Civil supplies Sri V B. Raju) ·— (a) Yes, Sir. The matter was taken up with the Government of India for enhancing the monthly quota of sugar but, they have not agreed to it on the ground that other States may seek similar enhancement which is equally difficult to meet the situation.

| | | | |
|---|---|---|---|
| (b) | Hotels | | 26 |
| | Sweetmeat shops | | 1 |
| | Bakeries | | 1 |
| | Confectionaries | .. | 4 |
| | (Peppermint factories). | | |

(c) During the short period of implementation of the partial do-control of sugar, experience has shown that it has created more difficulties.

(d) No, Sir.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) :—"బి" లో చెప్పినవాటిని మూసి వేయటంవల్ల వాటిలో పనిచేసేవారు నిరుద్యోగులయ్యారు కనుక కనీసం చిన్న వాటికైనా బేకరీస్ వగైరాలకు కోటా యిచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇదివరకు 12,870 టన్నులు ఇస్తూ వుండేది, partial de-control వచ్చిన పిదప 4.771 లకు తగ్గించింది. అందువల్ల ఇండివిడ్యువల్ కార్డు హోల్డర్స్‌కు ఇవ్వాలి కాని ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు ఇవ్వకూడదని హోటల్స్ కాని బేకరీలు కాని, కన్ఫెక్షనరీస్ కాని free market నుండి తీసికోవాలని అనుకొని కంట్రోల్ షుగర్ ఇండివిడ్యువల్ కన్జ్యూమర్స్‌కు పోవాలనుకొని ఇతర ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు State Government నుండి ఇవ్వటం లేదు.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— Full de-control చేయాలని కేంద్ర ప్రభుత్వానికి వ్రాశారా ?

శ్రీ వి బి రాజు :— వ్రాయలేదు కాని వుంచితే full control ఉంచండి, లేకపోతే పూర్తిగా ఎత్తేయండి అని చెబితే వచ్చే సీజన్ నుండి ఆలోచిస్తామని చెప్పారు.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—పార్షియల్ డి కంట్రోల్ పెట్టిన తరువాత పంపకం కూడా పార్షియల్‌గా జరుగుతున్నదని, గ్రామీణ ప్రాంతంలో పేదపావల పాలకు కూడా పంచదార దొరకటంలేదని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ వి. బి. రాజు :—ఇబ్బంది వుందని తెలుసు పార్షియాలిటి లేదు కాని తక్కువ వున్నప్పుడు పంచటంలో కష్టమవుతుంది. తక్కువ వుందని మాత్రం తెలుసు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—కలెక్టరు, తహసిల్దార్లు చేసే అలాట్‌మెంట్స్ సరిగా వుండటంలేదు. దెబ్బలాడే అర్బన్ ఏరియాలకు పంపకం వుంటుంది కాని పల్లెటూళ్ళకు పంపకం లేదు. కనుక పంచాయితీలకు కూడా సప్లయి చేయిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఇదివరకు అవుతున్నట్లుగానే పార్షియల్ డి కంట్రోలును దృష్టిలో పెట్టుకొని దానివల్ల ఎంత తగ్గిందో ఆప్రకారం తగ్గించాలి అని కాని

ప్రత్యేకంగా ఫలానాచోట ఇవ్వాలని, ఫలానాచోట ఇవ్వకూడదని లేదు. బెల్లంతినే చోట్ల పంచదారతో అవసరం వుండదు. బెల్లం తినని చోట్ల లటువంటి చోట్ల హైస్కూల్స్ వున్న చోట్ల అని బ్రాడ్ గా చెప్పాము.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్) — పార్షియల్ డి కంట్రోలు వచ్చినప్పుడు ఆ ratio ప్రకారం ఇచ్చే గ్రామాలకు తగ్గించాలి కాని పూర్తిగా మానేయటం మంచిది కాదుకదా.

శ్రీ వి. బి. రాజు —వున్నదానిలోనే సరిపెట్టాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మీరు చెప్పినట్లు గ్రామాలకు ఆ ప్రపోర్షన్‌లో తగ్గిస్తే సంతోషమే. కాని గ్రామాలను ప్రపోర్షనల్‌గా తగ్గించారు. తహాసిల్దార్లు చీట్లు ఇస్తేనే దొరుకుతుంది. గ్రామ సీమలకు అందకుండా black market లోనికి పోతున్నవి

శ్రీ వి. బి. రాజు.—ప్రపోర్షనేట్‌గా తగ్గించమనే వ్రాశాము. ఇదివరకు ఇస్తున్న గ్రామాలను list నుండి తీసివేయవద్దని మళ్ళా కలెక్టర్లకు వ్రాస్తాము.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :—బెల్లం తినని చోట పంచదార ఇవ్వమని చెప్పామన్నారు. బెల్లంతినే చోట్లు, తినని చోట్లు అని ఏదైన list వున్నదా ?

శ్రీ వి. బి. రాజు.—ఇది చిన్న విషయం.

శ్రీ కె. సి. నాగిరెడ్డి —గ్రామాలలో చక్కర లేక చాలా బాధపడుతున్నారు. ఒకతనికి లైసెన్సు ఇవ్వటం తరువాత ఎవరోపిటిషన్ పెడితే కాన్సిల్ చేయటం, తరువాత వారొక రు. 100 రూపాయలు కడితే లైసెన్సు ఇవ్వటం, రెండు నెలలు అయ్యాక మళ్ళా ఎవరైనా అర్జీ ఇస్తే కాన్సిల్ చేయటం వల్ల ఒక్కరు కూడా లైసెన్స్ తీసికోటానికి భయపడుతున్నారు. గ్రామాల్లో వారికి పంచదార ఇవ్వకపోతే ఎలా ? గ్రామాలలో అందరకూ అందేట్లు ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—వచ్చే సంవత్సరం పరిస్థితి బాగుపడవచ్చు. చెరుకు వృద్ధి అయింది. కష్టపు రోజులు కొద్ది రోజులే వుంటాయని ఆశిస్తున్నాను. ఇది వరకు ఇస్తున్న గ్రామాలకు ప్రొరేటాగా తగ్గించి ఏ గ్రామాన్ని వదలిపెట్టవద్దని చెబుతాము.

శ్రీ కె. గోవిందరావు :—మంత్రి గారు చెబుతూ చేస్తే పూర్తిగా డికంట్రోల్ చేయండి, లేదా పూర్తిగా పెట్టండి అని కేంద్ర ప్రభుత్వానికి చెప్పామన్నారు. దానికి సంబంధించి మన ప్రభుత్వానికి ఒక పాలసీ ఏమీ లేదా ? వుంటే స్కేర్సిటి వున్న సందర్భంలో పూర్తిగా డి కంట్రోల్ చేస్తే పరిస్థితి మెరుగవుతుందని నమ్ముతున్నారా ?

శ్రీ వి. బి. రాజు —ఇది స్టేటు గవర్నమెంటు ఆధీనంలో లేదు. మీకు ఇబ్బందివుంటే 19 ఫాక్టరీల యాజమాన్యం మాకు ఇవ్వండి బియ్యం ఎలా ఇస్తు

న్నామో. అటాగే పంచదార కూడా ఇస్తాము, మా యాజమాన్యం క్రింద వుంచండి మేము control చేస్తామని చర్చలసందర్భంలో వారికి చెప్పటం జరిగింది. మన పాలసీ నిర్ణయించటానికి ఇది మన ఆధీనంలో లేదు. మన జూరిస్డిక్షన్‌లో లేదు.

శ్రీ సి. హెచ్. వెంగయ్య (మార్కాపూర్) — చక్కెర ఏ తాలూకాకు ఎంతవచ్చేదీ, ఏ నియోజక వర్గానికి ఎంత పంపకం అయ్యేదీ తెలియటం లేదు. తహసిల్దారు monthly result కలెక్టరుకు పంపుతారు. ఆ copy శాసన సభ్యులకు పంపే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వి. బి రాజు — కాన్‌స్టిట్యూయన్సి ప్రకారం కష్టం ఏ తాలూకాకు ఎంత పంపకం అవుతున్నదొ శాసన సభ్యులకు తెలియచేయవలసిందని కలెక్టర్లకు వ్రాస్తాము.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—బెల్లం నుండి నాటు సారాయి తయారు చేయకుండా చూస్తారా, అలాగే పంచదార ముఖ్యంగా low income group వారికి ఇచ్చేట్లు మిగిలినవారు, ధనికులు open market లో కొనుక్కునేటట్లు ఉత్తర్వులు ఇస్తారా ?

శ్రీ వి బి. రాజు — మొట్టమొదటిది, బెల్లాన్ని నాటుసారాయికి ఉపయోగించకూడదని చెప్పి Government of India వారు తెలియపరచారు.

శ్రీ కె గోవిందరావు — నాటుసారాయికి దేనిని ఉ ప యో గి ం చ మన్నారు ?

శ్రీ వి బి. రాజు — వారు వేసిన ప్రశ్న, ఈ బెల్లం నాటుసారాయికి ఉపయోగపడుతోందని చెప్పారు కదా !

శ్రీ ఆర్. మహానంద :—నాటుసారాయికి దానిని వుపయోగించమంటున్నారని నేననుకొంటున్నాను.

శ్రీ వి. బి రాజు :—అదేమో నాకు తెలీదండి. అయితే ఇపుడు బెల్లం మటుకు ఆట్లా వుపయోగింపబడకుండానే కట్టుదిట్టాలు చేయబడుతున్నాయి అధ్యక్షా, ఇక రెండవ ప్రశ్న నాకు సరిగా వినపడలేదండి.

శ్రీ ఆర్. మహానంద :—ఇప్పుడు వున్నటువంటి sugar low income group వారికి అంటే తక్కువరుమానం వచ్చేటటువంటి బీదలకు మాత్రమే కేవలం యిచ్చేటట్లు గాను, తక్కిన వాళ్ళందరూ కూడా open market లో వుండేటటువంటి sugar ను మాత్రం కొనుక్కోనేటట్లుగాను ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు అదే పద్ధతిలో జరుగుతున్నదనుకోండి. Individual famil'es కు rationing వున్నచోట్ల card holders కు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది కాని industries కు యివ్వడం లేదు. మరి ఎక్కువ కావాలంటే భాగ్యవంతులైన సరే వారికి ఎంత యివ్వవలసివస్తుందో అంతే యిస్తున్నాము తక్కువే యిస్తున్నాము మరి భాగ్యవంతులు, పంచదార అలకావైన వారు బైట open market లోనే

కొనుక్కుంటున్నారు. Black maaket యిప్పుడు లేదసలు ఇప్పుడంతా free మార్కెట్టే.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) —ఇప్పుడు అసలు Government 40 percent చొప్పున sugar అమ్మించుతున్నారు. కిలో గ్రాము 1 రూపాయి 97 పైసలు సుమారు అమ్ముతున్నారు. ఇకపోతే black market లో కిలో 4 రూపాయల వరకు అమ్ముబడుతున్నవి ఇటువంటి partial పాతివ్రత్యంవల్ల మనం సిగ్గుపాలు కావడం లేదా దేశంలో ?

శ్రీ వి బి రాజు —దానికి సమాధానం చెప్పాను అధ్యక్షా ! partial de-control వల్ల ఇబ్బందులు కల్గుతున్నాయని నాకు ఎన్నిసార్లు చెప్పాలి ?

శ్రీ పి గున్నయ్య (పాత పట్టణం) .— ఇది మా మూలుగా యిప్పటి లాగే వుండడం చాలా అవసరం అధ్యక్షా ! ఇప్పుడున్న రెవిన్యూ డివిజనులలో ప్రతి డివిజనులోను ఫుడ్ కమిటీలు మొదలైనవి వుండేవి. అలాంటప్పుడు అవి సరిగా పనిచేయలేదు. అవి సరిగా పని చేసేటట్లుగా చూసినట్లయితే ఆయా డివిజనులలో పండే పంట, ఆ డివిజనుకున్నటువంటి పంచదార కోటా ఈ కమిటీకి తెలుస్తుంది తరువాత గ్రామ లెవెల్‌లో పంచాయితీ బోర్డులెవెల్‌లో ప్రతివ్యక్తికీ ఎంతెంత కోటాయివ్వాలనేది నిర్ణయించడం జరిగింది కూడా పంచాయితీ area ప్రకారంగా, జనాభా ప్రకారంగా పంచడానికి ఏర్పాటు చేస్తారా, తరువాత మిగతా ఆహారపదార్థలను కూడా ఆదేవిధంగా పంచిపెట్టడానికి తగినటువంటు ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ వి బి. రాజు :—అధ్యక్షా ! ఒక్క పంచదారే నేడి ఈ విధంగా వున్నది. తక్కిన ఆహారపదార్థాలన్నీ కూడా చాలా free గానే available గా వున్నాయి. ఒక్క పంచదారకు మాత్రమే యిప్పుడు నేను మనవి చేసినట్లుగా shortage ఉన్నది. వచ్చే crop వరకు ఓపికపట్టినట్లయితే పరిస్థితి బాగుపడవచ్చు ననే విశ్వాసం నాకు వుంది.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) — అధ్యక్షా. మంత్రిగారు తెలివిస్తూ control వున్నప్పుడు దాదాపు 12 వేల చిల్లర టన్నులు ఈ State కు యిస్తుండే వారని, de-control చేసిన తరువాత 4 వేల చిల్లర టన్నులు ఈ State consumption కు యిచ్చినారని చెప్పినారు. అయితే ఈ State లో ఫ్యాక్టరీల వద్ద ఎంత మంది purchese చేసినారు ఇట్లా purchese చేసిన సరుకు ఎంత ? లేక బైట వున్న States నుంచి purchese చేసిన సరుకు ఎంత ?

శ్రీ వి. బి. రాజు .— అది మన దగ్గర లేదండి. According to the new policy of the Govenment of India, they would take 60 percent of the sugar from the factory. తక్కిన 40 percent ఫ్యాక్టరీల వారికి free market కు వదిలి పెడతారు. ఆ 60 percent లోనూ factory లో తీసుకున్నంత మనకు యివ్వరు, దాని నంతా వారు central pool కు తీసుకొని మనకు 4 వేల 771 టన్నులు యిస్తున్నారు. తక్కిన బోగట్టా మనదగ్గరలేదు.

శ్రీ ఎస్ వేమయ్య (సర్వేపల్లి) :— అధ్యక్షా, ఈ కోటా తక్కువగా రావడం ఒకటిన్నీ, తరువాత distribution లో కూడా చిక్కులు వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో చిన్న బస్తాలలో పల్లెటూళ్లలో ఒక్కొక్క చోట ఒక్క వెయ్యి మందే ప్రజలు వున్న చోట్లేమో ఎక్కువగా రెండు బస్తాలుపంచుతారు. 3 వేలు లేక 4 వేలు ప్రజలుండే చోట్ల కూడా ఒకే బస్తా పంచుతున్నారు Towns లోను, cities లోను, comparative గా తీసుకుంటే పల్లెల కంటే చాలా ఎక్కువగా ఇస్తున్నారు. అంటే కొంచెం ఎక్కువగా వుండవలసిన అవసరం వున్నప్పటికినీ, ఉండవలసిన దాని కంటె కొంచెం ఎక్కువగా వున్నట్లు కూడా మాకు అనుభవంలో తెలుస్తోంది. అందువల్ల ఈ distribution సరైనటువంటి పద్ధతులతో చేస్తారా ? రెండవది, ఎవరికంటే వాళ్లకు, ఒక వారం పంచాయితీ బోర్డును ప్రెసిడెంటునేమైనా distribute చేయమంటారు. మరో వారం licence holder అంటారు. తరువాత వాణ్ని cancel చేసి యింకొకరిని distribute చేయమంటారు అదేమిటో ఆ పద్ధతి మాకు అర్థం కావడం లేదు ఈ distribution లోనే పొరపాట్లు ఎక్కువగా వున్నట్లు తెలుస్తోంది. దీనినేమైనా అరికడతారా ?

శ్రీ వి. బి. రాజు .— మొట్టమొదటిది urban areas లో ఎక్కువ ఖర్చు వుందన్నమాట నిజమే. అదేమీ partiality కాదు. అది వారి యొక్క అలవాటు చొప్పున వారు ఎక్కువ టీ, కాఫీ తాగుతూంటారు, కనుక యిక్కడ యింత అవసరం. urban areas లో ఎక్కువ sugar consume చేస్తారు. దాంట్లో rural areas అని, urban area అని తగాదా పడి కూడా ఏమీ లాభం లేదు. రెండవది ఎవరైతే licence holders వున్నారో వాళ్లు కానివ్వండి, పంచాయితీ బోర్డువారు కానివ్వండి, ఇంకా ఎవరైనా కానివ్వండి. ఈ పంచదారను పంచడానికి చెప్పేసి licence ఎవరైతే తీసుకున్నారో, వారి ద్వారానే యిది పంపకం జరుగుతుంది,

### CONFISCATION OF FOODGRAINS

2491—

* 5641 Q.—Sri Ahmed Hussain (Sitarambagh) :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) the number of lorries confiscated during 1966-67 for smuggling of foodgrains to Karnataka, Maharashtra and Madras States;

(b) the action taken against them, and

(c) the names of persons involved in these cases ?

Sri V B. Raju —(a), (b) & (c) A statement is placed on the Table the of House.

STATEMENE PLACED ON THE TABLE OF THE HOUSE [VIDE ANSWER TO L A. Q. No 5641 (*2491)

| | |
|---|---|
| (a) the number of lorries confiscated during 1966-67 for smuggling of foodgrains to Karnataka, Maharastra and Madras States. | 5 |
| (b) the action taken against them, and | The accused were prosecuted |
| (c) the names of persons involved in these cases | The particulars are furnished bellow |

| S No | NAME OF THE DISTRICT. | NAMES OF THE PERSONS INVOLVED. |
|---|---|---|
| (1) | Mahabubnagar | Sri Koteswar Reddy |
| (2) | Chittoor .. | i) Sri Pullakara Balaiah, S/o Lakshmaiah, Proddatur, Cuddapah district<br>ii) Sri L. Dastagiri, S/o Md. Saheb, Proddatur, Cuddapah district.<br>iii) Sri N Basha, S/o KarimSaheb, Jammalamadugu, Cuddapah Dist. |
| (3) | Adilabad. .. | i) Sri Mahabeer Prasad<br>ii) Sri Abdul Qader<br>iii) Sri Radha Kishan. |

SUPPLY OF RICE TO CENTRAL POOL

2492—

* 5067 Q – Sri C V K Rao :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state.

(a) whether it is not a fact t at Government proposed to send 6 lakh tonnes of rice outside State for Central Pool in 1967 68,

(b) whether it is not a fact that the Central Government promised to supply 2 lakh tonnes of wheat and milo in 1967-68, and

(c) if so, whether Central Government kept up its promise?

Sri V. B Raju —(a) It is proposed to send only 4 lakh tonnes of rice outside the State for central pool

(b) Yes, Sir.

(c) The Government of India have so far allotted a quantity of 1 26 lakh tonnes of wheat and milo They will, no doubt, allot the balance in due course.

శ్రీ సి. వి. కె. రావు — అధ్యక్షా, Central Pool కు 4 lakhs of tons of rice ఏ quality rice యిచ్చారో, చెప్పగలరా ?

Sri V B. Raju :— Both fine and coarse rice.

శ్రీ సి. వి. కె. రావు :— Fine ఎంత?Coarse rice ఎంత ?

శ్రీ వి. బి రాజు :— ఆ breakup లేదండి. ఆ 4 lakhs యింకా యింతవరకు యివ్వలేదండి. ఇంకా యిచ్చేదున్నది. ఇప్పటికి యింతవరకు 4వ జూలై వరకు 2 lakhs 51 thousand 758 tons పంపించినాము, Still we

have got the period upto the end of October 31st and we will be able to export 4 lakhs tons. This consists of both fine and coarse.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— ఈ 'B' లో whether it is not a fact that the Central Government promised to supply in 2 lakh tonnes of wheat and milo 1967-68' అని ఉంది. దానిని గురించి చెప్పవలసి ఉంది.

Sri V B Raju :— They are giving liberally 15,000 tonnes of wheat every month. They have promissed to arrange to send us some 4 000 tonnes of wheat from Hariana also and with thanks I had to say no' because I hold 24,000 tonnes of State stock and a few lakhs tons of Central stock here In the State there is not much demand for wheat and some varieties of wheat products also are lying idle with us. We have to start giving more wheat to flour sales so that the products may have a market There is no problem for wheat as such

శ్రీ సి. వి. కె. రావు :—పుచ్చిపోయినవికూడా ఏమైనా పంపిస్తున్నారా?

Sri V. B. Raju :— We are taking care to see that nothing deteriorates

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— Central Pool కు State నుంచి 1966-67 లో మనం పంపించినటువంటి బియ్యం ఎంతో చెప్పగలరా?

Sri V. B. Raju :— I can give you the figures. In 1964-65, we have exported 5,24,000 tonnes which is the maximum Then we came down to 2.39,000 tons 1965-66 Then we exported 3,58,000 tonnes in 1966-67 Now this year upto July 4th we have exported 2,51,758 tons as I just now said. We have to send 4 Lakhs tonnes more.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఎల్లారెడ్డి) — అధ్యక్షా, యిప్పుడు Minister గారు చెప్పారు, యిక్కడ ఏదో wheat కు అంత అవసరంలేదని. మరి wheat ధర పెరిగిందన్న సంగతి మీకు తెలిసినదా? అయితే మరి ఎంతవరకు పెరిగిoది per quintal అది మీకు తెలుసునా? wheat ఇక్కడ మనకు అవసరం లేదని చెప్పారుకదా?

శ్రీ వి. బి రాజు — ఎక్కువ వున్నదనే చెప్పాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—Quintal ధర ఎంత వున్నదండి? ఒక బస్తా ఎలా అమ్ముతున్నారని?

శ్రీ వి. బి. రాజు :—ధరల గురించి వేరే ప్రశ్న ఉంది. ఆ Question answer చేసేటప్పుడు చెప్తాను ఇప్పుడే చెప్పవలెనా?

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—ఇప్పుడు చెప్పేసెయ్యండి.

శ్రీ వి. బి. రాజు —ఇప్పుడు Wheat products యొక్క ధరలు, Ex-Food Corporation godowns 17-6-68 దగ్గరనుంచి ధరలు revise అయినవి అధ్యక్షా, Ex-Mill price after 17-6-68 per Quintal 5 రూపాయలు మైదా ఆరు రూపాయలు రవ్వ, Resultant ఆటా 72 రూ॥లు 50 పైసలు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ .—నేనడిగేది Wheat ధర ఎంత ? అని;

శ్రీ వి. బి రాజు :—అసలు Wheat grain, as such, imported wheat యొక్క ధర పెంచారా ? Just now, I do not have this wheat price.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి —ఇదే ration రేటు ప్రకారం per quintal 103 రూపాయలు వున్నదండి. ఛాలా పెరిగి పోయింది. ధర మీకేమైనా తెలుసా అని ?

శ్రీ వి. బి. రాజు :—Subsidy, అవన్నీ తీసిపారేసి Wheat ధర పెంచినారు అధ్యక్షా.

శ్రీ పి. సుబ్బయ్య —అధ్యక్షా ! ఇప్పుడు మన రాష్ట్రం నుంచి కేంద్రానికి కేరళకు పంపించినటువంటి బియ్యం ఆ central pool నుంచే పంపిస్తున్నారాండి. ఈ మధ్య గోదావరి ప్రాంతాల నుంచి దాదాపు, ఇటీవల, రోజుకు రెండు లారీల ప్రకారంగా కేరళకు పంపాము. అవి కేంద్ర పూల్ కు లోబడేనా. లేక outside the purview of the pool అండి ? అది ఒకటి, రెండవదేమిటంటే Bengal gram shortage మనకు వుందికదా దానిని ఇంకా ఎక్కువ చేయాలనే మైనా మనం కేంద్రం పైన ఒత్తిడి తీసుకువచ్చామాండి ఇంతవరకు ఎప్పుడైనా ?

శ్రీ వి. బి. రాజు —మొట్ట మొదటిది అక్కుళ్లు తక్కువగా పంపిస్తున్నామంటె కేరళకు పోయే బియ్యము ఎక్కువగా boiled rice తరువాత second crop rice ఎక్కువగా పోతుందని నేను మొన్ననే మనవిచేసి ఉన్నాను. మొట్ట మొదటి ధాన్యమంతా కూడా ఈ సంవత్సరం ఎక్కువ పంపించకుండా మన దగ్గరనే మన అవసరాల కోసం ఇక్కడ ఉంచినాము. ఈవేళ ration stocks లక్ష, 76 వేల టన్నులు ఈ మొట్ట మొదటి crop ధాన్యం మనం consume చేసేటటువంటిది ఇప్పుడు మన godowns లోనే ఉన్నది. వారికి పంపించడంలేదు. వారికి పంపించేది boiled rice ఈ second crop ది ఇక్కడ consume కానటువంటి rice వారికి పంపించడం జరుగుతున్నది. వారికి ఆ rice అవసరం లేదు. Bengal gram విషయంలో కూడా ఇవ్వేళ ఇబ్బందులు అంటె మన దగ్గర stock ఉన్నది Bengal gram, Bengal gram dhal తీసుకొనే వాళ్లు కూడా తక్కువైనారు.

మిస్టర్ స్పీకర్ .—జిల్లాలకు, తాలూకాలకు పంపిస్తున్నారా ?

శ్రీ వి. బి. రాజు —ఇది చాలా ఉన్నది అందరిని అడుగుతున్నాము. ఎంత కావాలంటె అంత తీసుకొమ్మని.

శ్రీ కె. రామనాధం :—రెండవ పంట చాలా ఎక్కువగా పండినదని, చాలా ధాన్యం ఉన్నదని అందరూ చెప్పుతున్నారు, ఇక్కడ 4 లక్షల టన్నుల ధాన్యం కంటె మన రాష్ట్రం నుంచి ఎక్కువ ఎగుమతి చేయడానికి అవకాశం ఉంటుందని అనుకొంటున్నాము, బయట రాష్ట్రాలవాళ్లు మన రాష్ట్రంలో వచ్చి open market లో వచ్చి కొనుకొనేటటువంటి ఏర్పాటు చేస్తే, ఇప్పుడు ఉన్నటువంటి stocks రైతుల నుంచి కొనుకొనేదానికి అవకాశం ఉంటుంది గనుక

ఆ అవకాశం ఏమైనా బయట రాష్ట్రాలకు కలిగిస్తారా లేకపోతే ఈ 4 లక్షల కంటె ఎక్కువగా బయటికి export చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, రాష్ట్రంలో అవసరాలకు ఏమీ లోటు కలగకుండా, ఎంత ఎక్కువ బయట పంపించడానికి అవకాశం ఉంటె అంత పంపడానికి ప్రయత్నం చేస్తున్నాము. 4 లక్షలకు మించి 5 లక్షలు వరకు కూడా వీలుంటె పంపించాలనే. కాని free trade బయటనుంచి వచ్చి కొనుక్కోపోడానికి అవకాశం ఇచ్చినట్లయితే ఇక్కడ ధరలు పెరిగిపోతాయి. అందువల్ల ప్రభుత్వ policy లో ఏమీ మార్పు లేదు. Free trade కు, Wholesale trade కు మట్టుకు అవకాశం ఇవ్వడానికి ఈ సంవత్సరం అవకాశం లేదు. ప్రభుత్వ పరంగానే నిర్ణీతమైన ధరలకు కొని పంపించడానికి ఏర్పాటు అవుతుంది. గౌరవ సభ్యులకు చెప్పేది. ఎక్కువగా పంపించడానికి వీలు అయితే పంపిస్తాము. అయితే ఒక ఇబ్బంది ఏమిటంటె, రైల్వే wagons కొరత ఒకటి వచ్చింది. ఆ కొరత తీర్చినట్లయితే, ఇంకా ఎక్కువగా పంపించే వాళ్లము.

శ్రీ బి జి. సుబ్బరామరెడ్డి (కాళహస్తి) — ఇప్పుడు మన Central Government ఇతర దేశాలనుంచి తెప్పించుకొంటున్నటువంటిది subsidy ద్వారా కొరత రాష్ట్రాలకు తక్కువ ధరలకు ఇస్తారు. Subsidy ద్వారా భరిస్తుంది Central Government. మన రాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలకు పంపించేటప్పుడు subsidy మనకు ఎందుకు ఇవ్వకూడదు. పోనీ రైతులకిచ్చినా సరే, లేక మన ప్రభుత్వానికి ఇచ్చినా, దాన్ని ఇతర ప్రాజెక్టులు కట్టుకొనేదానికి ఉపయోగపడుతుంది.

శ్రీ వి బి రాజు :—ఆ ధాన్యం మీద ఇతర రాష్ట్రాలకు subsidy ఏమి ఇస్తున్నారో, అది మనకు కూడా దొరుకుతున్నది ఎందుకంటె ఇప్పుడు గోధుమలు మనకు వస్తున్నాయి. గోధుమలు మీద subsidy ఉండేది. కొంత ధర తక్కువ ఉండేది. అది మనకు దొరికింది. కాని ఇతర రాష్ట్రాలు ఈ గోధుమలే కాకుండా బియ్యం కూడా తీసుకొంటున్నాయి. వాటి మీద ఎక్కువ subsidy కేరళ.. .. for instance వాళ్లు ఎక్కువ బియ్యము imported వాటి నుండి తీసుకొంటున్నారు. దాని మీద వాళ్లు ఎక్కువ subsidy తీసుకొంటె మహారాష్ట్ర వాళ్ళు గోధుమలు మీద ఎక్కువ తీసుకొంటారు. ఇతరులకు ఏ subsidy వస్తుందో, అది ధాన్యము తీసుకొనేటప్పుడు మనకూ ఆ proportionలో వస్తుంది, మనకు పంపించే rice కు... . .... ఇది పెద్ద వ్యాపారము కాదు. ఇది పెద్ద లాభము కోసం చేసేది కాదు. ఒకరి కొకరు సహాయం చేయడం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — మనము pool కు తీసుకొనేటటువంటి ధాన్యంలో బియ్యం వాటికి ఏ ధర అయితే ఇస్తున్నారో ఆ ధర తక్కువగా ఉన్నది. గనుక దానిని compensate చేయడానికి free market లో ఉన్న దానిని మీ ఇష్టము వచ్చినట్లు పెంచవచ్చును అని ప్రభుత్వము ప్రతిచోట అనుమతిస్తున్నారు. అది కాగితం మీద ఇవ్వకపోయినా, ప్రతివాళ్ళకు మీరు చేసుకొంటె మాకు అభ్యంతరంలేదని అంటున్నారు.

ఆ విధంగా ప్రతిచోట వసూలు చేస్తున్నారు. అది అవుతారా? లేకపోతే ఎక్కడికో పంపించి ఆ భారము మా నెత్తిమీద వేయడం ఎందుకు? ఇప్పుడు మీరు pool కు కొంటున్నారు గవర్నమెంటు తరఫున. ఆ ధాన్యం Food Corporation కొంటున్నారు. Food Corporation కొంటున్నప్పుడు అది తక్కువ ధరగా ఉంటున్నది. Millers ఏమంటున్నారంటె, మాకు రావలసిన ధర రాలేదు గనుక మీరు ప్రతి తడవ ఇదే తీసుకోపోతే ఎట్లాగు. మాకు ఇచ్చేది ఏమైనా మాకు తక్కువ ధరకు ఇవ్వండి మీరు market లో మాత్రం కావలసినంత పెంచుకోండి, మాకేమీ అభ్యంతరం లేదు అని చెప్పుతున్నారు.

శ్రీ వి బి. రాజు.—అంటే వారు చెప్పేవి రెండు ధరలు ఉన్నాయి. ఒకటి, Food Corporation వారు రైతుదగ్గర తీసుకొనే ధరకంటె market లో millers అమ్మే బియ్యము ధర ఎక్కువ ఉన్నదని అన్నాము. That is exactly the contention ..

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—అదీగాక మీ యిష్టమువచ్చినట్లు చెప్పుకొమ్మన్నారని కూడా దాంట్లో ఉన్నది.

శ్రీ వి. బి. రాజు :—వాళ్లకు ఎందుకు ఇటువంటి instructions ఇవ్వబడతాయి! వాళ్లకు ఎందుకు అవసరం ఇది. ధర నిర్ణయం అయిపోయింది. వడ్లకు ఎంతధర కావాలి, ఆ తీసుకువచ్చిన వడ్లను millers నుంచి బియ్యంగా మార్చిన తరువాత మిల్లులో బియ్యానికి ఎంత ధర ఇవ్వాలి అనేది నిర్ణయం అయిపోయింది. ఆ తరువాత Food Corporation నుంచి కూడా ఎంత దరలో బియ్యాన్ని market లోకి ఇవ్వాలి వినియోగదారుకు, అదికూడా నిర్ణయం అయిపోయింది. నేను మొదటనే చెప్పాను. 87 పైసలకు మించకుండా coarse rice, 105 పైసలకు మించకుండా fine rice Food Corporation వారు ఇచ్చేటటువంటి బియ్యము retail sale లో consumer కు అందాలని చెప్పి, బయట millers అమ్మేది అవి market లో ఉన్న demand and supply మీద ఆధారపడి ఉంటుంది. దానిమీద control లేదు. అది నిజమే. అందు కొరకే మొన్న తీసుకొన్న నిర్ణయంకూడా millers గాని, ఇతర వ్యాపారస్తులు గాని బియ్యాను ధర ఎక్కువచేసి అమ్ముతూ ఉన్నట్లయితే, అది ఉపేక్షించి ఊరుకోకుండా ప్రతినెల 37 వేలునుంచి 40 వేలు టన్నులవరకు బియ్యాన్ని market లో release చేయవలసిందిగా instructions ఇవ్వబడినాయి. అందు చేత millers దోచుకోడానికిగాని, లేకపోతే dealers దోచుకోడానికిగాని అవకాశం లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఇప్పుడు ఈ ధర పెరగడానికి కారణం ఏమిటంటె రైతుల దగ్గరనుంచి millers తీసుకొంటారు, millers నుంచి Food Corporation తీసుకొంటుంది. అక్కడనుంచి బజార్లో వస్తుంది. దానికి అదీ ఇదీ పెరిగి ఇదంతా customers మీద పడుతుంది. ఆ విధంగా direct గా రైతులనుంచి తీసుకొనేటటువంటిది ప్రభుత్వం దృష్టిలో ఉన్నదా.

శ్రీ వి. బి రాజు :—Direct గా రైతులనుంచి వడ్లు తీసుకోవాలంటె, అవి godowns లో పెట్టాలి, అవి మళ్ళీ mills కు తీసుకోవాలి. ఆ బియ్యాము తీసుకువచ్చి మళ్ళీ godowns లో పెట్టాలి అది చాలా కష్టం అవుతుంది, ఇప్పుడు చేస్తున్న పద్ధతివల్ల charges తగ్గుతున్నాయి.

శ్రీ కె మునుస్వామి (సత్యవేడు) :- Towns లో ప్రభుత్వము ఏర్పాటు చేసినటువంటి shops లో తీసుకొనేటటువంటి బియ్యం ధరకంటే ప్రక్క పల్లెల నుంచి వాళ్లు స్వంతంగా mill చేసి తీసుకువచ్చి అమ్మేటటువంటి బియ్యం చాలా తక్కువ ధర ఉన్నది. కనీసం ఆరు అణాలు defference ఉన్నది. కాని వాళ్లకు కొన్ని restrictions ఉన్నాయి, sales tax వాళ్లని, వీళ్లని, ఆ restrictions తొలగించేసి వాళ్లకు ఆ free market ఇస్తే కొంచెము బాగుంటుంది. అది ఆలోచిస్తుందా ప్రభుత్వము.

శ్రీ వి. బి. రాజు :—మీరు చెప్పేది హల్లర్సులో రైతు తీసుకొనివెళ్ళి ఒక బస్తా, 2 బస్తాలు మార్పించుకొనే విషయం చెప్పుతున్నారు. అది చౌక అవుతుంది, ఎందుకు కాదు ! కాని దానివలన ఎక్కువ నష్టము ఉన్నది. ఎందుకంటే వచ్చే బియ్యముకూడా 5 percent తగ్గుతుంది. Huller నుంచి బియ్యం అమ్మ డానికి, తీసుకోడానికి restrictions ఏమీ లేవు కాని sales tax విషయం ఎట్లా. అది Civil Supplies Department కు సంబంధించినది కాదు. నేను చెప్పలేను,

శ్రీ ఆర్. మహానంద :—మనము Central pool కు supply చేసేది Food Corporation ద్వారానేకదా ! రైతుదగ్గర Food Corporation వాళ్ళు సేకరిస్తే, వాళ్లు కొన్నప్పుడుగాని, మరి Food Corporation ఇతర States కు supply చేసేటప్పుడు కొంత ధర వ్యత్యాసం ఉంటుంది. ఎందుకంటే వాళ్ళు కావలసిన charges అనేకం ఎక్కువగా వేసుకొంటున్నారు. ఈ middle men profits వాళ్ళకు ఇవ్వకుండా, నేరుగా రైతులే గవర్నమెంటుకు supply చేసే టటువంటిదానికి ఏర్పాటుచేస్తే యీ లాభము వాళ్ళకు వచ్చే అవకాశం ఉంటుంది. దాని విషయం ప్రభుత్వము ఆలోచించి ఏర్పాటుచేస్తారా ?

శ్రీ వి. బి. రాజు —ఇది అసంభవము. దేనికైనాగాని ఒక agency కావాలిగాని ప్రతి రైతుకూడా ఎట్లా ఇవ్వగలుగుతాడు, అది అసంభవము. పైగా capital కావాలి. నేను ఇదికూడా మనవిచేస్తున్నాను. Food Corporation గనుక యీ second crops ఇక్కడ కొనకపోతే, యీ బియ్యాని ఈ రకంగా గనుక ఏర్పాటుచేయకపోతె, రైతు దెబ్బతింటాడు. ఎందుకంటే, మిరప కాయలకు, వేరుశనగకాయలకు వీటికి పట్టినగతే పడుతుంది. ఎందుకంటే ఒక ధర నిర్ణయంచేసి, దాని ప్రకారంగా systematic గా economy అట్లానిలబడింది. ఏదైనా ఒక agency కావాలి. Either a wholesale dealer or an exporter or Food Corporation, somebody must be necessary as a link between the importer and the exporter.

### AMBULANCE CARS TO TEACHING HOSPITALS

2493—

* 5363 Q.—Dr. T. V. S. Chalapathi Rao (Vijayawada East):—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) the number of teaching Hospitals in the State;

(b) how many of them are provided with ambulance cars for the use of the patient; and

(c) how many of them are in working condition?

The Minister for Health and Medical (Sri P. V. Narasimha Rao):—(a) 21

(b) 18.

(c) 11.

### AMBULANCE CARS TO DISTRICT & TALUK HOSPITALS

2494—

* 5364 Q.—Dr. T. V. S. Chalapathi Rao:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) number of District and Taluk Hospitals in the State;

(b) how many of them are provided with ambulance cars for the use of the patients; and

(c) how many of them are in working condition?

Sri P. V. Narasimha Rao:—(a) District Headquarters Hospitals.

| | |
|---|---|
| District Headquarters Hospitals. | 15 |
| Taluk Headquarters Hospitals | 188 |
| | 203 |

(b) Eight.

(c) All.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నల్లగొండలో ambulance లేకుండా ఉన్నది. ప్రతి జిల్లా హాస్పిటల్‌కు ambulance మంచి పొజిషన్‌లో ఉంచేట్లు చూస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఈ సంవత్సరానికి వీలులేదు. ప్రతి హాస్పిటల్‌లో ఉండాలనే సూత్రాన్ని ఒప్పుకొంటున్నాను. డబ్బు ఉన్నప్పుడు ఆ ఏర్పాటు చేయబడుతుంది.

శ్రీ పి. గున్నయ్య :—ఈ యంబులెన్సు కార్సు ప్రభుత్వంవారు స్వయంగా కొంటున్నారా? లేక హాస్పిటల్సు సూపరింటెండెంట్స్ ద్వారా కొంటున్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—దానికి నియమాలు ఉన్నవి—టెండర్సు call for చేయడం, అదంతా ఉన్నది.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యశెట్టి (సింగనమాల) .—గుత్తి తాలూకా 25 వేల జనాభా ఉన్నది. అక్కడ యంబులెన్సు వేన్ లేదు. 25 మైళ్ళవరకు ఏ సౌకర్యాలు లేవు. అక్కడ ఒక యంబులెన్సు ఉంచడానికి ఏర్పాటుచేస్తారా ?

శ్రీ పి వి. నరసింహారావు :—జిల్లాల టరన్ అయిన తరువాత గుత్తి టరన్ వస్తుంది.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—Teaching Hospitals కు ambulances—18 ఉన్నవి. ఒక్కొక్క Teaching Hospital కు ఒక్కొక్క ambulance కూడ లేదు. అధమపక్షం రెండు మూడు హాస్పిటల్స్ ఉన్నప్పుడు ఒకPool పెట్టి teaching hospitals ఉన్నచోట అన్నింటికి సప్లయి చేస్తామని చెప్పారు. దానిని గురించి ఎంతవరకు వచ్చింది.

శ్రీ పి. వి. నరసింహారావు .—Pool చేసిన చోట సదుపాయాలున్నవా అనేది ఆలోచిస్తున్నారు. Requisition చేసే హాస్పిటల్సు వున్నప్పుడు బాగా availability ఉండదు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. pool చేయడం—హైదరాబాదులోనయినా—సూత్రప్రాయంగా—సాధ్యం ఆవుతుందేమోనని పరిశీలిస్తున్నారు.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) ·—Ambulance cars కొనుటకు ప్రభుత్వమువద్ద డబ్బు లేదంటున్నారు. జిల్లా వెల్ ఫేర్ కమిటీవారు కొని యిస్తామంటే తీసుకొనుటకు సంవత్సరం ఆలస్యం అయినట్లు తెలిసింది. ఏమైనా సరే హాస్పిటల్ కు యిచ్చే ధర్మదాతలుంటే ప్రభుత్వ అనుమతిలేకుండా అక్కడ హాస్పిటల్ సూపరింటెండెంట్ తీసుకునే అవకాశం కలిగిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు .—ఏలూరులో వెల్ ఫేర్ వారు యిచ్చిన Ambulance నేను స్వయంగా పోయి తీసుకొన్నాను. హాస్పిటల్ వారే నేరుగా తీసుకోవాలంటే డ్రైవరు కావాలి దానికి కావలసిన ఖర్చులు మంజూరు చేయాల్సి వుంటుంది. దానికొరకు ప్రభుత్వానికి రావాలి. దీనిలో ఆలస్యం జరగకుండా చేయడానికి అభ్యంతరం లేదు. అటువంటివి కృతజ్ఞతతో స్వీకరిస్తాము.

Smt B. Jayaprada :—There is a proposal to abolish the D M. & S. Course in Vijayawada Teaching Hospital. Is it a fact ? The second thing is a proposal also to make that hospital a taluk hospital when that is of an important town Is that also a fact ?

Sri P. V. Narasimha Rao :—We are in ambulances at the moment Sir. (Laughter)

Smt. B. Jayaprada :—But teaching Hospitals are also there.

Sri P. V. Narasimha Rao —It is a fact Sir that D. M. & S. Course was wound up with effect this year at Vijayawada.

శ్రీ వి. సి. కేశవరావు ( సంతనూతలపాడు ) :—ప్రతి హాస్పిటల్ కు ambulance supply చేయడానికి ధనాభావంవల్ల వీలులేకపోతోందంటున్నారు. మిలటరీ వాన్సు చీపుగా డిఫెన్సువారు యిస్తున్నారు. అవికొని ambulance vans గా convert చేయడానికి వీలులేదా ?

శ్రీ పి. వి. నరసింహారావు —పరిశీలించినట్లున్నారు. ఆ chassis కు తగిన బాడీ కావాలి. ఇప్పుడు దానిని గురించి ఇదిమిద్ధంగా చెప్పలేను. గా. సభ్యులు చెప్పిన దానిని నేను స్వీకరిస్తున్నాను

X-RAYS TO TALUK HEADQUARTERS HOSPITALS

2495—

* 5757 Q—Sri G. Bhupathi (Nerella):—Will the hon. Minister for Health and Medical be pleased to state·

(a) whether Government propose to provide an X-Ray Department and Pathological Laboratory to each Taluk Headquarters Hospital,

(b) if so, when, and

(c) if not, reasons therefor ?

Sri P V, Narasimha Rao.—(a) & (b) It is hoped that proposals may be made in the IV Five Year Plan

(c) Does not arise·

REHABILITATION OF EX-CONVICTS

2496—

* 5680 Q—Sri P· O Satyanarayana Raju (Yemmiganur)·— Will the hon. Minister for Prisons be pleased to state:

(a) the No. of Centres existing in our State for rehabilitating the Ex-convicts,

(b) the total number of Ex-convicts rehabilitated during 1967-68 in each of the Centres, and

(c) the amount sanctioned for maintenance of the Centres during the year 1967-68 ?

The Minister for Prisons (Sri Mohd Ibrahim Ali Ansari) -(a) At the beginning of the year 1967-68 there were two State After Care Homes for Men at Rajahmundry and the other at Hyderabad functioning onsequent on the abolition of the State After Care Home at Rajahmundry with effect from 31-8-67, the State After Care Home at Hyderabad only is functioning

| | State After Care Home Rajahmundry (upto 31-8-67) | State After Care Home Hyderabad. |
|---|---|---|
| (b) | | |
| (i) | No. admitted-10 | 10 |
| (ii) | No rehabilitated-Nil | Nil |

(c) Amount sanctioned during the year 1967-68·

(1) State After Care, Home, Hyderabad Rs. 24,410

(2) State After Care, Home, Rajahmundry Rs. 7,950

ENHANCEMENT OF BOARDING GRANT

2497—

*5296 Q.—Sri V. Kurmayya (Tiruvur) —Will the hon Minister for Social Welfare be pleased to state.

(a) whether the Government is going to enhance the rate of boarding grant per boarder per month from Rs· 20 to Rs. 30 as it was

enhanced in Maharashtra, Gujarat, Madhya Pradesh, Rajasthan, Kerala, etc States in view of the soaring prices of food and essential commodities, and

(b) whether the Government is going to enhance the rate of residential scholarships to be sanctioned to the Scheduled Caste students studying in all the Colleges. Arts and Professional and also post-graduate courses to meet the growing food and other charges in the hostels attached to the Colleges and Universities?

The Minister for Social Welfare (Sri A Ramaswamy) :— (a) and (b) No, Sir.

శ్రీ యస్. వేమయ్య :—ఇప్పుడున్న పరిస్థితులలో కొంచమైనా పెంచకపోతే యిబ్బందిగా ఉన్నది. ఈ రేట్సులో—గవర్నమెంటు హాస్పిటల్ కు, సబ్సిడైజ్డు హాస్టల్ కు తేడా ఉంటోంది ఇది సమన్వయం చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎ. రామస్వామి :—Subsidised hostel కు రు. 20 లు ఇస్తున్నారు. Additional గా యివ్వాలంటే యింకా మొత్తం పెరిగిపోతుంది. కాబట్టి యిప్పటి పరిస్థితులలో గవర్నమెంటు యిచ్చేట్లు లేదు.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—డబ్బు లేదంటున్నారు. రు. 20 లతో సరిగా ఆహారం పెట్టుట కష్టముగా ఉన్నది. మాడుస్తున్నారు. Number of boarders తగ్గిస్తే బాగుంటుంది—amount లేకపోతే—oral practice అవకాశం వున్నది. ఆ విషయం పరిశీలిస్తారా?

శ్రీ ఎ. రామస్వామి :—పెరిగే సమయంలో తగ్గించమనడం పూర్తిగా ఆపివేయండి అన్నట్లవుతుంది. కాబట్టి యీ ప్రశ్నించే గౌ. సభ్యులు యింకా ఎక్కడైనా భిక్షమెత్తనా హాస్టల్సును నడుపుటకు తోడ్పడితే మన దేశాన్ని రక్షించుకొన్న వారము అవుతాము.

శ్రీ మహానంద :—గవర్నమెంటు అధికారులు నిర్వహించే హాస్టల్సు ఎక్కువ. ప్రైవేటు వారివి తక్కువ. ఈ హాస్టల్సులో రు. 20 లు యిచ్చినా సక్రమంగా జరగడంలేదని complaints ఉన్నవి. ఈ డబ్బు తల్లి దండ్రులకే యిచ్చి పిల్లలను వారివద్దనే ఉంచి విద్య వచ్చే పద్ధతి ప్రయత్నిస్తారా?

Insitead of giving the boarding grant of that Rs. 20/-per boarder per month, why don't you give that to the parents itself? Why cannot you do this?

శ్రీ ఎ. రామస్వామి :—గవర్నమెంటు గ్రాంటు యిచ్చేది లేదు. Schalorships ద్వారా యివ్వవచ్చును. ఇవి subsidised hostels.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇవాళ ధరలు ఎట్లా ఉన్నవో మంత్రిగారు గమనించాలి. ఎప్పుడో బాబాయ్ కే జమానేమే నడిచినట్లు యిప్పుడు కూడ రు. 20 లతో నడిపించమంటే ఎట్లా? రు. 20 లకు అన్నం వస్తుందా? Tiffin, lunch, dinner, యివ్వగలరా? ఇవి గాక యింకా బిల్డింగ్ ఖర్చులు లేక వేరే ఖర్చులు ఉంటాయి. ప్రభుత్వం డబ్బు లేదంటే వేరే ఖర్చులు తగ్గించి యిక్కడ యివ్వండి. అన్యాయాలు కూడ జరగకుండ చూడాలి.

శ్రీ ఎ. రామస్వామి :—అమ్మా subsidised hostels గురించి . .

మిస్టర్ స్పీకర్ :—మీ వారు మిమ్మల్ని అడిగితే మీరు వారికి సమాధానం చెప్పడం, అమ్మగారు అనడం యిది మీకు వారికి private conversation కాదు.

శ్రీ ఎ. రామస్వామి :—అధ్యక్షా, ఈ హాస్టలులో ఎక్కువ చేయమనే దాని కొరకు తక్కువ చేయమని చెప్పడం, నేను అవతల మాట్లాడితే యిక్కడ ఉన్నటువంటి opposition వారందరు నా మీద వేస్తారేమోనని భయం, అందు కొరకు ఆమెను ప్రత్యేకంగా అమ్మా అని address చేశాను ఇవి subsidised hostels అని పదే పదే చెపుతున్నాను. దానిలో శ్రద్ధగల వారు భిక్షం ఎత్తి తెచ్చి పెంచవచ్చు అటువంటి hostels ఉన్నాయి. గవర్నమెంటుకు యివ్వాలి అన్నప్పుడు మీరు యివ్వవద్దు అంటారు. ఇచ్చేది ఉంటే అడుగుతారు, ఇది మీ గవర్నమెంటేనని తెలుసుకోవలసింది.

శ్రీ ఎస్. వేమయ్య :—ఈ ప్రశ్న (a) భాగంలో మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాజస్థాన్ కేరళలో పెంచినట్లుగా కూడ అడిగి ఉన్నది. అక్కడ పెంచి ఉన్నారా? దానితో సమానం చేస్తారా అని అంటున్నారు అక్కడ ఎంత rate ఉన్నాయో తెలియచేస్తారా? దానికి మనకు తేడా చూసుకోవచ్చు.

Sri A. Ramaswamy —The information is placed on the Table of the House

BALA GRIHAS

2498—

*2750 Q —Sarvasri Badrivishal Pitti (Maharajgunj), Ahmed Hussain and B V. Ramanayya (Allavaram) :—Will the hon Minister for Social Welfare be pleased to state:

(a) the places where "Bala Grihas" intended for destitute children are functioning and the strength in each, and

(b) the number of children admitted into each of these houses during 1966-67 ?

Sri A. Ramaswamy :—The Information is placed on the Table of the House.

Information placed on the Table of the House Vide L. A. Q. No 2750 (Starred) (*2498)

| S. No. | The places where Balagriha (Children Home) is functioning | Strength of the home as on 1-12 1967. | The No of Children admitted during 66 67. |
|---|---|---|---|
| 1. | Rajamundry | 84 | 5 |
| 2. | Nuzvid | 50 | 5 |
| 3. | At Sangareddy (Medak) | 45 | 12 |
| 4. | Bapatla | 45 | 2 |
| 5. | Machilipatnam | 46 | 3 |
| 6. | Jagtial | 42 | 25 |
| 7 | Siddipet | 37 | 12 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 8 | *Adilabad | 33 | 33 |
| 9 | Dharmavaram | 39 | 27 |
| 10 | Bheemunipatnam | 33 | 14 |
| 11. | Warangal | 34 | 30 |
| 12 | *Bobbili | 22 | 22 |
| 13 | Vikarabad | 41 | 1 |
| 14 | *Anakapalli | 30 | 32 |
| 15. | Madanapalli | 45 | 45 |
| 16. | *Kalahasti | 43 | 52 |
| 17 | Peddapadu | 82 | 39 |
| 18. | Gudur | 44 | 19 |
| 19 | Bhadrachalam | 38 | 6 |
| 20. | Nalgonda | 44 | 12 |
| 21. | *Tanuku | 49 | 49 |
| 22 | Srikakulam | 42 | 30 |
| 23. | Nellore | 47 | 26 |
| 24. | Hyderabad | 50 | 11 |
| 25 | *Kamareddy | 45 | 55 |
| 26. | Karimnagar | 41 | 37 |
| 27 | Siddhout (Cuddapah District) | 44 | 50 |
| 28. | Hindupur | 42 | 12 |
| 29 | Alwal | 40 | 49 |
| 30. | Addathigala | 48 | 31 |
| 31 | Cuddapah | 39 | 9 |
| 32 | Khammam | 38 | 16 |
| 33 | Atmakur (Manabubnagar) | 47 | 17 |
| 34. | Jangoan | 50 | 50 |
| 35 | Bhongir | 45 | 13 |
| 36. | Nizamabad | 42 | 6 |
| 37 | Guntur | 49 | 5 |
| | | 1587 | 822 |

Note :— The sanctioned strength for all the Children's Home is 50 except Peddapadu of Kurnool District, where it is 100

* The Childrens Homes at these places were started in the year 1966-67 in the plan schemes Hence all are new admissions.

NON-SUPPLY OF MAIDA ETC. BY FOOD CORPORATION OF INDIA

2499—

* 5640 Q.—Sri Ahmed Hussain :—Will the hon Minister for Revenue and Civil Supplies be pleased to state

(a) whether the Civil Supplies Department is aware of the fach that the Food Corporation of India has stopped the supply of Maida, Flour and Rawa direct from the Flour Mills and entrusted the supply work to the Central Warehouse, due to which the price per quital has increased by Rs 8.22 ,

(b) whether it is also a fact that due to thair supply through another agency via., the whole-sale godowns at begumbazar. Abid Road and Masab tank, Hyderabad, the price has been increased by Rs 23 00 per quintal and that consequentlythe rate of Rawa, Maida and Flour supplied by the Flour Mills at Rs 86 62 P is being sold at Rs 107 46 P. per quintal in retail , and

(c) the steps proposed to be taken by the Government to restore the prices prevailing previously ?

Sri V. B Raju —(a) No, Sir. The Food Corporation of India never contracted the work relating to supply of wheat products to the Central Warehouse.

(b) & (c) The answer is placed on the Table of the House.

ANSWER PLACED ON THE TABLE OF THE HOUSE

VIDE ANSWER TO CLAUSES (B) AND (C) OF L. A. Q. No 5640 STARRED ( * 2499 )

ANSWER

(b) Wholesalers have been appointed to cater to the needs of the special permit holders. The Ex. mill prices of wheat products fixed by the Government of India Ex. Food Corporation of India Depot, adjacent to mill prices, wholesale and retail prices prevailing during the period from 25-8-1968 to 16-6-1968 are as follows

| Commodity | Ex. Mill Price fixed by GOI (per quintal) | Ex. FCI Depot Price per qtl. | Whole sale price per qtl. | Retail price per K.G. | Difference per qtl |
|---|---|---|---|---|---|
| | Rs. p | Rs. p. | Rs p. | Rs. p. | Rs p. |
| Maida | 39–25 | 92–75 | 101·92 | 1–02 M | 12–75 |
| | | | | 1–03 C | 13–75 |
| Rawa | 93–62 | 97–12 | 101–32 | 1-01 M | 87–88 |
| | | | | 1–02 C | 8–38 |
| Resultant Atta | 69–62 | 73–12 | 80–57 | 0–81 M* | 11–88 |
| | | | | 0–82 C* | 12–88 |

*M. for Municipal Area.

*C. for Contonment Area.

It will be seen that the difference in between the ex. mill prices and retail prices of wheat products range from 7.38 p. to 13·75 p per quintal and not Rs. per quintal.

(c) Consequtnt on the upward revision of prices of wheat, the Government of India have revised and enhanced the ex mill prices of wheat products with effect from 17-6-1968 as follows.

| Commodity | Ex Mill Price prior to 17 6-1968 (per qtl.) | Ex Mill price after 17-6-1968 (per quintal) |
|---|---|---|
| | Rs. p. | Rs p |
| Maida | 89–25 | 95–00 |
| Rawa | 93–62 | 99-00 |
| Resultant Atta | 69–62 | 7 –50 |

In view of the above position the Government cannot take any action to restore the prices prevailing previously.

PROCUREMENT PRICE PADDY

2500—

* 5789 Q.— Sri A. Madhava Rao — Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state

(a) whether it is a fact that the procurement prices of paddy in our State are lower when compared to the prices in some other States in the country and if so, is it not discriminatory ;

(b) whether the Government be pleased to place on the Table of the House (in so far as they are having information) a list showing the prices of procurement fixed by Government of India for various States ; and

(c) the basis or principles on which these prices are fixed by the Government of India ?

Sri V. B Raju — (a) Procurement price of paddy differs from State to State, depending upon various factors such as production, cost of cultivation etc. There is no discrimination in the fixation of prices.

(b) A statement is placed on the Table of the House.

(c) While fixing the procurement prices of paddy for the year 1967-68 crop year the Government of India is reported to have taken into consideration the decisions arrived at the Chief Ministers' Conference and also the recommendations of the Agricultural Prices Commission, besides important factors like constant increase in the cost of agricultural inputs and the need for giving incentive price to the farmers.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

Vide Answer to clause (B) of L. A. Q. No 5789 (Starred) (*2500)

STATEMENT SHOWING THE PROCUREMENT PRICES OF PADDY FIXED BY GOVERNMENT OF INDIA FOR VARIOUSE STATES FOR 1967-68

(Rs per quintal)

| S. No | Name of the State. | Variety | Procurement price of paddy suggested to the State Government. 1967-68 |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1 | Andhra Pradesh | Akkullu | 46-00 |
| 2. | Madras | Kattaisamba | 45-00 |
| 3. | Mysore | Coarse | 45-00 |
| 4 | Orissa | Common | 48-00 |
| 5. | Haryana | Begmi | 52-00 to 53-00 (notional) |
| 6. | Madhya Pradesh | Gurmatia | 52-00 to 53-00 (notional) |
| 7. | Gujarat | Sathe | 55-00 |
| 8. | Bihar | Coarse and medium | 56-25 |
| 9. | Assam | Wintersali | 56-25 |
| 10. | Kerala | Palghatmatta | 56-25 |
| 11 | Punjab | Begmi | 52-00 to 53-00 (notional) |
| 12 | Uttar Pradesh | Coarse III | 56-25 |
| 13. | West Bengal | Common | 56-25 |

శ్రీ ఎ. మాధవరావు :—Prices fixation చేసేటప్పుడు cost of production గురించి data ఏమైన ప్రభుత్వం దగ్గర తయారుచేస్తున్నారా? దానికి ఎట్లా ఏర్పాట్లు ఉన్నాయి. ఏమి principles ఉన్నాయి.

శ్రీ వి. బి. రాజు :—Agriculture Prices Commission యివన్నీ దృష్టిలో పెట్టుకొని Government of India కు recommend చేస్తుంది. Chief Ministers ను పిలిచి ఒక conference అవుతుంది ఆ Prices Commission యొక్క report వారి ముందరకు వస్తుంది. Standard of variety of rice ఏదైతే ఉంటుందో దానికి ప్రైస్ వారు fix చేస్తారు. మన దగ్గర అక్కుళ్ళు బియ్యం price Rs. 43-50 p వారు fix చేసినట్లు ఉన్నారు. దానిని మేము ఒప్పుకోలేదు. It was raised to Rs. 46 తక్కిన prices అన్నీ దాని మీద ఆధారపడి యిక్కడ State Government fix చేస్తుంది.

శ్రీ జి. శివయ్య (పుట్టూరు) —మంత్రిగారు ప్రశ్నలో ఎ. భాగానికి direct గా సమాధానం చెప్పలేదు. The question is "whether it is a fact that the procurement prices of prady in our State are lower when compared to the prices in some other states in the country దానికి స్పష్టంగా అవును కాదు అని చెప్పలేదు. ఇతర Statesలో ఉన్న prices ఏమిటి? మన State లో ఉన్న prices ఏమిటి?

శ్రీ వి.బి. రాజు :—ఆ statement చూసినట్లయితే తెలుస్తోంది.

Sri G Sivayya —I have seen the statement, Sir.

Sri V B. Raju —The statement is self explanatory Sir. Table మీద ఉన్నది. అది చూసినట్లయితే తెలుస్తుంది. కొద్దిగా ఎక్కువ ఉన్నది. కొద్దిగా తక్కువ ఉన్నది.

## EXPORT OF FOOD-GRAINS

2501—

* 5941 Q.— Sri S Vemayya :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) quantity of Food-grains exported to other States for the year ending 31-3-1968 (1967-68), and

(b) whether the quantity is more or less to that of the previous year ?

Sri V B, Raju — (a) A quantity of 2,63,203 tonnes of rice and 33,844 tonnes of maize was exported to other states during the year ending 31-3-1968.

(b) It was less in the case of rice and more in the case of maize.

శ్రీ ఎస్. వేమయ్య —Crop year ప్రకారం latest figure చెపుతారా?

శ్రీ వి.బి. రాజు :—ఇంతకుముందు ప్రశ్నకు సమాధానమిస్తు చెప్పాను. Crop year 1964-65 గురించి తెలియజేశాను. I am giving figures now for crop years.

Quantity of food grains exported —

| | |
|---|---|
| In the year 1964-65 | 5,24,000 tonnes |
| In the year 1965-66 | 2,39,000 tonnes |
| In the year 1966-67 | 3,58,000 tonnes |
| From November to 4th July, 1968 | 2,59,753 tonnes. |

శ్రీ టి. అచ్చన్న (సోంపేట).—ఇంతకుముందు ప్రశ్నలో ధరలు మద్రాసుకంటె మనకు ఎక్కువ ఉన్నదని తెలిపిచ్చారు. ఇప్పుడు ఏ ధరకు export చేస్తున్నారు. యిక్కడ whole sale shop వారికి యిచ్చిన ధరకు మీరు export చేస్తున్నధరకు తేడా ఎంత ఉన్నదో చెపుతారా?

శ్రీ వి.బి. రాజు —State Government direct గా export చేయదు. Food Corporation of India కు యిస్తుంది. ఆ నష్టాలు లాభాలు వారే పడతారు. Food Corporation of India ఏ ధరలో బియ్యం Miller దగ్గర

నుంచి బియ్యం కొనాలి, ఎంత పన్ను యివ్వాలి, ఇవన్నీ నిర్ణయం అయి ఉన్నాయి. ఏ ధరకు కేరళకు యివ్వాలి, ఏధరకు West Bengal కు యివ్వాలి అనేది మనం నిర్ణయం చేయము. Government of India వారు మొత్తం చూసుకొని నిర్ణయం చేసుకుంటారు.

శ్రీ జి. లచ్చన్న :—అయితే Food Corporation వారు కొంటున్న ధరకు, export చేస్తున్న ధరకు, మన State Government వారు యిక్కడ కొని local consumption కు యిస్తున్న ధరలు ఎక్కువ ఉన్నాయి అని మేము అర్థం చేసుకోవచ్చును.

శ్రీ వి. బి. రాజు :—లేదండి ఇదివరకుకూడ అనేకసార్లు సమాధానం చెప్పాను. Food Corporation వారు ఏ ధరకు బియ్యం మిల్లర్ దగ్గరనుంచి తీసుకోవాలి. ఏ ధరకు వారు wholesaler కు issue చేయవలె, retailer కు issue చేయవలె, retailer consumer కు issue చేయవలె, అదికూడ fix up అయిపోయింది. అందుకని Food Corporation వారు miller దగ్గరనుంచి తీసుకున్న ధర 72 రూపాయలు అయినట్లయితే వారు retailer కు పంచడం కోసం యిచ్చేది—It will be round about Rs 82 About Rs. 10 as overhead charge etc. are there.

శ్రీ పి. కోటయ్య —విదేశాల నుంచి Government of India వారు బియ్యాన్ని import చేస్తూ ఉన్నారు. ఆ ధరను, మనము export చేస్తూ ఉన్న మన procurement ధరను దృష్టిలో పెట్టుకొని మన గవర్నమెంటుకు ఏదైనా bonus యిస్తున్నారా ? ఇవ్వకపోతే bonus యివ్వవలసిందని మన ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నదా ?

శ్రీ వి. బి. రాజు :—వారు బైటనుంచి ఏ ధరకు తెప్పిస్తున్నారో మనకు తెలియదు, కాని యిక్కడ యితర State కు fix చేసినట్లుగానే Standard variety కి వారు ధర fix చేసినారు, రైతుకు యిచ్చేది. మనము ఏమి export చేయడము లేదు. Food Corporation ద్వారా యింతధర ఇప్పించి తీసుకున్న తరువాత Government of India కు handover చేస్తున్నాము. ఇక్కడ మన ఖర్చులు వెళ్ళడము కోసమని కొంత meet out అవుతారు.

### Transfer of Gazetteers work to Universities

2502—

* 5618 Q.—Sri A. Eswara Reddy (Tirupathi):—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether there is any proposal with the Government to entrust the work of compiling of district Gazetteers to the concerned and respective universities,

(b) if so, the decision taken thereon ?

Sri V. B Raju .—(a) The proposal to entrust the compilation of Gazetteers in respect of Hyderabad, Medak, Visakhapatnam and Srikakulam Districts wholly to University personnel was considered,

(b) The proposal was placed before Editorial Advisory Board on 6-2-1968 for its consideration and as decided by the Editorial Board the State Editor was authorised to select suitable University personnel in consultation with the Vice Chancellors concerned for specified chapters and entrust the work to them on mutually agreed terms

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు వారు చెప్పిన దానిలో రెండు అగుపడుతున్నవి. యూనివర్శిటీస్‌కి అప్పజెప్పడమనేది ఒప్పుకున్నామని; అక్కడ నుండి పిలిపించుకుని యిక్కడ చేస్తామని సెంట్రల్‌గా గెజిటీర్ ఆఫీస్ వుంది. కోఆర్డినేట్ చేసి, చేస్తారా ? ఏ జిల్లాకు ఆ జిల్లా, ఏ యూనివర్శిటీకి ఆ యూనివర్శిటీగా యిచ్చి చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— యూనివర్శిటీస్‌కు యివ్వడం లేదు. వైస్ చాన్సిలర్స్‌తో కన్‌సల్ట్ చేసి, సమర్థులుంటే వారి సర్వీసెస్ తీసుకుని ఆయా విషయాలు వారిచేత వ్రాయించడము, అడ్మినిస్ట్రేటివ్ మాటర్స్ యిక్కడి స్టేట్ ఎడిటర్ దగ్గరనే ఏర్పాటు కావడం జరుగుతుంది.

శ్రీ జి. రత్నసభాపతి (రాజంపేట) —డిస్ట్రిక్ట్ గెజిటీర్స్ తయారు జేసే సంస్థ యిక్కడనే వున్నదిగదా. ఎన్ని జిల్లాలకు సంబంధించి యిప్పటికి తయారు జేయడం జరిగింది ? అవి యం. యల్. ఏస్ కు సర్క్యులేట్ చేశారా ? దానిలో పునరాలోచించే అవసరమేమైనా ఏర్పడినదా ? అవి సక్రమంగా వున్నవా ?

శ్రీ వి. బి. రాజు :- పునరాలోచన లేదు. కడప జిల్లాది యిష్యూ చేశారు.

శ్రీ జి. రత్నసభాపతి —మెంబర్స్‌కు (యమ్. యల్. ఏస్.) కు యివ్వ లేదు.

శ్రీ వి. బి. రాజు .—పే చేస్తే యిస్తారు.

శ్రీ జి. రత్నసభాపతి .—ఫ్రీగా యిస్తామని చెప్పారు.

శ్రీ వి. బి. రాజు :—చాలా పెద్ద వాల్యూమ్, ఫ్రీగా సప్లయ్ చేయడము కష్టమవుతుంది.

శ్రీ జి. లచ్చన్న :—ప్రశ్నలో "Whether there is any proposal with the Government to entrust the work of compiling of District Gazetteers to the concerned and respective Universities" అన్నదానికి మంత్రిగారు సమాధానంగా "Yes" అన్నారు. అంటే వారికి ఆ వర్క్ ఎన్‌ట్రస్ట్ చేస్తామన్నట్లుగా అర్థం చేసుకుంటున్నాము. కాని, వివరాల లోనికి పోయినప్పుడు పర్సొనల్‌ను తీసుకొని ప్రభుత్వ ఆధ్వర్యానే వర్క్ సాగిస్తామనే అర్థంగా కనబడుతున్నది. స్పష్టంగా పరిస్థితి ఏమిటో వివరిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఇది స్టేట్ ఎడిటర్ యొక్క ఆధ్వర్యానే జరుగుతుంది. దీనినంతా రద్దుచేసి యూనివర్శిటీస్‌కు అప్పజెప్పడమనే మాట లేదు.

Sri A. Madhava Rao – Apart from the personalities concerned, here there are two points to be considered. One is whether the Advocate is competent to issue a notice to the person concerned to show from what source of information he has spoken in the Assembly and whether it was a fact that he spoke in the Assembly. That is one point. The other point is whether any per on abo t whom a reference had been published in the paper is compentent to call upon the member to divulage the informati n with reference to which he is spoaking These things are not in any way concerned with the Assembly and they are far away from the Assembly.

Mr Speaker ·—All these things will be considered by the Privileges Committee.

Sri A. Madhava Rao ·—Whenever any matter—

Mr Speaker :—All these points will be considered Not only that , after the report of the Privileges Committee is received, the House will take it up

Sri A Madhava Rao ·—I am not standing in the way in regard to that matter What I am saying is, if any matter is to be referred to the Privileges Committee, there must be a prima facie case in regard to the Advocate and his client. That is a matter to be considered now·

Mr. Speaker :— Is it your contention that it is not a fit case ?

Sri A Madhava Rao —I say there is no *prima facie* case The Advocate is competent to issue a notice whenever a client says with regard to any information not covered by those proceedings

Mr Speaker —There is a clear provision in the Constitution under which for whatever a member says he is immune from any kind of legal action

Sri A Madhava Rao :—I agree True—

Mr Speaker - If that is so, supposing somebody gives a notice, does it amount to breach of privilege or not ? The point which you are raising can be considered

Sri A Madhava Rao —Certainly that may be one view of the matter The other view of the matter is

Mr Speaker - We are not expressing any opinion at this stage, and it won't be proper also for us to express any opinion at this stage, because we are referring it to the Privileges Committee. It is for them to consider all these issues

Sri A Madhava Rao —If that is that case, whenever any matter comes up, it has to be referred

Mr Speaker .—There is no necessity for you to speak

Sri C V K Rao —I am very much surprised at the way Mr Madhava Rao, our MLA, who is also an Advocate, comes to the rescue of another Advocate. Tomorrow they may even give a notice against the Speaker for admitting a thing So, Sir, you have to definitely protect the right of a member of this House since he is immune for what he says in the House

Mr Speaker .—If a notice is given to me, I know how to protect myself (Laughter) So far as Mr Madhava Rao is concerned, forget that he is an Advocate

Sri G Siviah —An Advocate is Advocate He is always protected by law.

Mr Speaker —Now, it will be straightaway referred to the Privileges Committee for consideration and report

Sri G Venkat Reddy .—Will the notice be against the Advocate or both of them ?

Mr. Speaker :—Notice is only against one person, Mr Venkaiah Naidu. Any way, I will go through the whole thing.

## BUSINESS OE THE HOUSE

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు —తిమ్మారెడ్డిగారి స్టేటుమెంటుపై adjournment motion ఇచ్చి చాలా రోజులైనది. ఒకటి రెండు సార్లు ఆలోచించి చెబుతామని తమరు చెప్పారు. ఈ విషయం శాసనసభకు బైట ఆంధ్ర దేశంలోనే కాకుండా పార్లమెంటులోను యావద్భారత దేశంలోను ప్రాముఖ్యత వహించింది ఆంధ్ర శాసన సభ దానిపై ఏ వైఖరి వహిస్తుందనే ఆందోళన ప్రజలలో ఉన్నప్పుడు దీనిపై చర్చించడం చాలా అవసరం ఆ విధంగా చర్చించి ఈ సమస్యపై ప్రజా ఆందోళనను వ్యక్తపరచడం మా విద్యుక్త ధర్మంగా భావిస్తున్నాము. అందుకు తమరు అవకాశం ఇవ్వాలి.

Mr Speaker —I think it a very reasonable suggestion which you have made I will certainly consider about it whether I should give an opportunity to this House to discuss it in the form of an adjournment motion or under some other provision of the rules and give my ruling on Monday.

శ్రీ సి. వి. కె. రావు — తమరు డిస్కషన్‌కు అవకాశం ఇస్తే మా విద్యుక్త ధర్మాన్ని మేము నెరవేర్చినవారం అవుతాము.

Mr Speaker .—That is exactly what I am saying If I have heard Mr Rajeswara Rao correctly, without going into the merits of the other thing, we are only concerned with the unfortunate lot of the Harijans and we want a discussion on this matter. It is only with regard to that you have given an adjournment motion Now, either in the shape of adjournment motion or under Rule 63 or under any other provision, he wants discussion on the matter.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఇది పార్లమెంటులో అయినది. ఇక్కడ యింకా డిలే చేయకుండా తొందరగా తీసుకుంటే బాగుంటుంది

Mr Speaker .— Day after tomorrow I will give my ruling.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :—అధ్యక్షా, మన రాష్ట్రంలో పి యు సి. పరీక్షల ఫలితాలు క్రితం నెల 21 వ తారీఖున ప్రకటించబడినవి.

Mr Speaker :— I am not in a position to say anything

శ్రీ కె. రామనాథం — ప్రశ్నలు వేసే విషయం కాదు

Mr. Speaker —If you have got anything, please send notice and I will certainly consider about it

శ్రీ కె. రామనాథం :— అది కాదు. యూనివర్సిటీలలో టెక్నికల్ కోర్సులకు అడ్మిషన్సుకు 8, 9 తారీఖులు ఆఖరు తేదీలు ఇంతవరకు విద్యార్థులకు మార్కుల పత్రం రాలేదు. దానిని గురించి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు. అందుచేత మార్కులను వెంటనే పంపే యేర్పాటు చేయడం, టైము పొడిగించడానికి కూడా మంత్రిగారు యేర్పాటు చేయడం చాలా అవసరం. లేకపోతే స్టూడెంట్సు చాలా యిబ్బంది పడతారు. కనీసం మన రాష్ట్రంలోనయినా అవకాశం కలుగచేయవలసిన అవసరం ఉంది కనుక ముఖ్యమంత్రిగారు అవకాశాన్ని యిస్తారని టైము పొడిగించేట్లు చేస్తారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—నేను వాయిదా తీర్మానానికి నోటీసు యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ :— నాకు రాలేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— నోటీసు యిచ్చినప్పుడు రాలేదంటే యెట్లా ?

మిస్టర్ స్పీకర్ :— మీరు నోటీసు యిచ్చి ఉండవచ్చు. ఏమి నోటీసు యిచ్చారో యేమి ఆర్డర్సు పాసు చేశానో నాకు జ్ఞాపకం లేదు.

(Sri Mal. Venkata Narayana rose in his seat)

Mr Speaker — I am not prepared to answer any of you. You will get an endorsement. I will ask the office to give you the endorsement

(Mr. Deputy Speaker in the Chair)

GOVERNMENT RESOLUTION

re ESTATE DUTY IN RESPECT OF AGRICULTURAL LANDS

Sri V B Raju . —Sir, I beg to move

" Whereas during the period of operation of the Proclamation of Emergency, the Estate Duty Act, 1953 (34 of 1953), has been amended by Parliament by the following Acts, namely .—

1 The Central Boards of Revenue Act. 1963 (54 of 1963).

2. The Finance Act, 1964 (5 of 1964).

3. The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (11 of 1964).

4 The Direct Taxes (Amendment) Act, 1964 (31 of 1964).

5. The Finance Act, 1965 (10 of 1965)

6 The Finance (No. 2) Act, 1965 (15 of 1965)

7 The Taxation of Laws (Amendment and Miscellaneous Provisions Act), 1965 (41 of 1965) ; and

8 The Finance Act, 1966 (No. 13 of 1966).

AND WHEREAS under clause (2) of article 250 of the Constitution, the Acts aforesaid in so far as they relate to estate duty in respect of agricultural land, shall cease to have effect on the expiration of a period of six months after the proclamation has ceased to operate;

AND WHEREAS after the proclamation has ceased to operate Parliament has no power to make laws for the States except as provided in article 249 of the Constitution with respect to matters specified in the Acts aforesaid in so far as they relate to estate duty in respect of agricultural lands ;

AND WHEREAS it appears to this Assembly to be desirable that the matters specified in the Acts aforesaid should be regulated in the State by Parliament by law notwithstanding the expiration of the period of six months after the Proclamation has ceased to operate,

NOW, THEREFORE, this Assembly hereby resolves in pursuance of article 252 of the Constitution that the matters specified in the Acts aforesaid in so far as they relate to estate duty in respect of agricultural land should be regulated in the State by Parliament by law."

Mr. Deputy Speaker :—Resolution moved.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— తీర్మానాన్ని మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను

శ్రీ వి. బి. రాజు — అధ్యక్షా, ఎస్టేటు డ్యూటీ ఆక్టు, 1953 పార్లమెంటు చేత శాసనం చేయబడినది అది 15-10-53 నుంచి అమలు లోకి వచ్చింది అయితే అగ్రికల్చరు లాండు మీద విధించే యెస్టేటు డ్యూటీ స్టేటు సబ్జెక్టు ఆ అధికారం స్టేటు లెజిస్లేచరుకు ఉంది అయితే కాన్‌స్టిట్యూషను క్రింద స్టేటు అసెంబ్లీలు పార్లమెంటును కోరితే యూనిఫార్మిటీ కోసము యీ శాసనం పార్లమెంటు చేయండి. మాకు ఆమోద యోగ్యమని కోరితే పార్లమెంటు ఆ శాసనం ఆ స్టేటు కోసం చేయవచ్చును ఆ శాసనం పార్లమెంటు చేసిన తరువాత యితర స్టేట్సు వారు తీర్మానం చేసేటట్లయితే మా స్టేటుకు కూడా అమలు పెట్టాలి తీర్మానం చేసినట్లయితే ఆ స్టేటుకు కూడా వర్తిస్తుంది. 1953 లో చేయబడిన ... డ్యూటీ ఆక్టు మనకు వర్తించాలని యేవిధముగా జరిగిందంటే అప్పుడు హైదరాబాదు అసెంబ్లీ కోరింది, ఆంధ్ర స్టేటు కోరింది, మళ్లా 1960 లో ఆంధ్ర ప్రదేశ్‌గా మన అసెంబ్లీ కూడా ఒక రిజల్యూషను పాసు చేసి వర్తింప చేయవలసినదిగా కోరింది ఎస్టేటు డ్యూటీ ఆక్టు 1953 అగ్రికల్చరు లాండు మీద వేసినది మనకు వస్తుంది. అయితే అధ్యక్షా, కాన్‌స్టిట్యూషనులో యింకొక ఆర్టికలు ఉంది. యెమర్జెన్సీ కనుక ఉంటే స్టేటుగవర్నమెంటుకు సంబంధించినటువంటి శాసనాల కూడా పార్లమెంటు చేయవచ్చు. షెడ్యూలులో లిస్టు 2 లో ఐటెమ్సు పార్లమెంటు చేయవచ్చు. ఎమర్జెన్సీ పీరియడు ప్రొమూల్గెటు చేసినది, అధ్యక్షా తమకు తెలుసును. 1962 లో

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— షెడ్యూలు లో లిస్టు 2 లో యెప్పుడూ చేయవచ్చు.

శ్రీ వి. బి. రాజు :— షెడ్యూలులో లిస్టు 3 భారతదేశంలో యెమర్జెన్సీ డిక్లెరు చేయబడిన మాట తెలిసినదే, అక్టోబరు 1962 నుంచి ఆ యెమర్జెన్సీ 10-1-68 కి తీసివేయడం జరిగిపోయింది అయితే కాన్‌స్టిట్యూషనులో ప్రొవిజను యేమిటంటే యెమర్జెన్సీ తీసివేసిన ఆరు నెలల లోపల పార్లమెంటు చేసిన శాసనాలు యేవయితే స్టేటుకు సంబంధించినవి వర్తించడం కావాలో స్టేటు రిజల్యూషను చేయకపోతే అవి వర్తించవు, అందుచేత ఇట్ యీజ్ యె క్వశ్చన్ ఆఫ్ వేలిడిటి. గవర్నమెంటు ఆఫ్ యిండియా ఉత్తరము వ్రాశారు. 10-7-68 తేదీకి మద్దతు పీరియడు అయిపోతుందని కాబట్టి తీర్మానం చేసి పంపించవలసినదిగా ఒక లిస్టు యిచ్చారు. అది కూడా సర్క్యులేటు అయినది. ఆ లిస్టులో ఉన్నవి రిజల్యూషనలో చదివాను 8 అమెండుమెంట్సు యెస్టేటు డ్యూటీ ఆక్టుకు ఉన్నాయి. ఈ అమెండుమెంటు వేలిడుగా వర్తించాలని యీ రకంగా తీర్మానం చేసినట్లయితే ఉంటాయిగాని లేకపోతే ఆ అమెండుమెంట్సు ఫలితం మనకు ఉండదు, అందుచేత ఇటీజ్ వేలిడేటింగ్ ప్రొవిజన్ ఇంతకంటె చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. దీనిని పాసు చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సి వి. కె రావు :— అధ్యక్షా, Emergency period లో ఈ పవర్సు ఉపయోగించుకొని సెంట్రల్ గవర్నమెంటు ఏమైనా మార్పులు చేశారా?

శ్రీ వి.బి రాజు —8 అమెండుమెంట్సు చేశారని మనవి చేశాను. Estateduty Act కీ చేసిన 8 అమెండుమెంట్సు మన స్టేటుకు వర్తించాలని ఈ తీర్మానంద్వారా కోరినట్లయితే అది validate అవుతుంది.

శ్రీ సి.వి.కె రావు —దాని effect ఏమిటో explain చేయాలి.

Sri V B Raju Under the Central Board of Revenue Act 1953, the former Central Board of Revenue, which is one of the authorities under the Estate duty Act, was bifurcated in to the Central Board of Direct Taxes and the Central Board of Excise and Customs.

By the Amendment Act The Finance Act 1964), the scope of Estate duty liability was extended as to include the agriculture lands situats in the state of Orissa as well.

I think State interests would not suffer by these Acts, that is what I can assure In all these Acts amendments referred, in some cases, to administrative matters, and, in others, to formal matters

Sri C V K Rao —What is the amendment that has effected us and how are we going to modify it?

శ్రీ వి. బి రాజు - ఒరిస్సాకు సంబంధించిన దానిలో కొన్ని మార్పులు చేశారు. Exemption was also given in respect of one house or part thereof exclusively used by the deceased for his residence, the exemption being to the extent of Rs 1 lakh of the value if the house is situate in a place with a population exceeding 10,000 and the ful value of the house. if the houseis situate in a place with a lesser population

Under the Principal Act (As amended by Estate Duty (Amendment Act, 1958) half of the court fee paid for obtaining probate was allowed as a deduction from the estate duty payable This relief was extended to the full extent of the court fee paid for obtaining probate etc

The prohibition against disclosure of information was removed and provision was made, as in the Income Tax Act, to furnish information in respect of assessments on application to the Controller.

The rates of Estate Duty were stepped up considerably, the maximum having been enhanced from 40% over 50 lakhs to 85% over Rs. 20 lakhs.

ఒక్కొక్క Act లో కొన్ని అమెండుమెంట్సు చేయబడినవి. నష్టమువచ్చే వ్యవహారాలు లేవు. The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964, is only another amendment.

Mr Deputy Speaker :— Do you want to repeat the whole thing?

Sri V· B· Raju :— I have circulated a small bundle containing the main features in the Amendment Acts.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా. ఇప్పుడు circulate చేసినవి వున్నదను కోండి. ఎప్పటికప్పుడు అష్టావధానం చేసి, సంగతులు తెలుసుకొని చర్చలో

పాల్గొనడం సాధ్యం కాదు కదా? అందువలన వారు కలవిస్తే సందేహాలు తీరుతాయి

Sri V B Raju —Notes on important changes made in the Estate Duty Act, 1958 ఈ Acts కి సంబంధించి వివరముగా మనవిచేశాము దీనివల్ల మన interest suffer కావడములేదు కదా అని గౌరవసభ్యులు అడిగారు. They are actually perfectly in order and these amendments are safe amendments and we can easily agree to this resolution.

శ్రీ జి. లచ్చన్న —మన interest suffer కాలేదని అన్నారు. ఈ Estate Duty Act వల్ల ఇప్పుడు ఎంత ఆదాయము వస్తున్నది. ఈ తీర్మానము వల్ల ఎంత పెరుగుతుందో కలవిస్తారా?

Sri V B Raju —The finance figures have not been worked out, because it is a formal resolution

శ్రీ జి. లచ్చన్న —డబ్బు లాభము లేకుండా ఈ తీర్మానము ఎందుకు అధ్యక్షా.

Sri V B Raju —It is all a legal and constitutional aspect The amendments have been passed and for the last 5 or 6 years they have been in operation Whether they are administrative changes or slight tax changes or duty changes, they are perfectly allright and it is a formal resolution

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, దీనిలో 2 ప్రధాన సమస్యలున్నవి. Federal system లో States కు వున్న అధికారాలు తక్కువ. States కు వున్న అధికారాలు కేంద్రప్రభుత్వానికి ఇవ్వడమా అనేది సమస్య Estate duty ని వసూలు చేయడానికి States అన్నీ కేంద్రానికి అధికారము యిచ్చినది. 10% ఖర్చులకోసము తీసుకొని మిగతా డబ్బు అంతా States కు ఇస్తారనేది Finance Commission నిర్ణయించినది దీని వసూలుచేయడములో చాలా చిక్కులు వస్తున్నవి. కేంద్రప్రభుత్వ చేతులలో వుండ మువల్ల basis ఎప్పటికప్పుడు మారుతున్నారు పెద్ద పెద్ద భూస్వాములు, ఆస్తిపరులు వున్నారు. వారికి వున్న ఆస్తి ఎంతో కేంద్రానికి పూర్తిగా తెలియదు రాష్ట్ర ప్రభుత్వము దగ్గర లెక్కలు లేవు చనిపోయినప్పుడు certificate ఇవ్వాలంటేను, registration time లోను కేంద్రప్రభుత్వం రంగములోకి దిగుతుంది. ఎస్టేటుదారు చనిపోయినప్పుడు వారికి ఏమీ వ్రాయనప్పుడు కొడుకులకుగాని, భార్యకుగాని సంక్రమిస్తే ఎంత ఆస్తి అయినప్పటికి ప్రభుత్వ నోటీసుకు రాకుండా పోతుంది దీనివల్ల రావలసిన ప్రయోజనము రాలేదని కేంద్రము తన యిష్టము వచ్చినట్లు మార్పులు చేస్తున్నారు. అతను చనిపోయినప్పుడు ఒక సంవత్సరము లోపల లెక్కలు ఇవ్వాలని అన్నారు. 1964 లో 2 సం. రాలు అని amend చేశారు. అంటే 2 సంవత్సరాలలోగా ఈ ఆస్తి ఎవరెవరికి transfer అయినప్పటికి వారంతా లెక్కలు యిచ్చుకోవలసి వుంటుందన్నమాట. 1965 లో 2 సంవత్సరాలు అయితే ఇబ్బందిగా వున్నదని ఒక సంవత్సరము అని సవరణ చేశాము అన్నారు. 2 సంవత్సరాల కాలములో 3 acts చేసి confusion ని

create చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వానికి అధికారములేదు. ఒకసారి surrender చేసిన తరువాత ఏమి మార్పులు చేసినా సవరణచేసే అధికారము మనకులేదు. ఎప్పుడైనా చెప్పారా ? Gold bonds లో ఈ డబ్బు వుంచినట్లయితే దానికి estate duty కట్టనక్కరలేదని నిర్ణయించారు. Gold bonds వల్ల కేంద్రానికి లాభము వచ్చినది. State కు లాభము ఏమి వస్తుంది ? ఈ amounts దీనిలోకి రాకుండా పోతున్నప్పుడు ఏమి చేశారు ? Emergency వచ్చినది కనుక ఏమీ చేయడానికి వీలులేకపోయినది ? Emergency period లో వారి యిష్టమువచ్చినట్లు చేసుకొనే పరిస్థితి వుంది. 10-10-68 న emergency ని ఎత్తివేశారు. 6 నెలల లోపల మనము దీనిని pass చేసి పంపకపోతే మరల States వసూలు చేసుకోవలసి వస్తుంది. మన హక్కు మనకు వుండిపోతుందన్నమాట Art. 249 క్రింద States కు వున్న హక్కులను రాజ్యసభవారు తీసుకొంటున్న తీర్మానము pass చేస్తే Schedule I, II కాకుండా III కూడ కేంద్రము చేతులలోకి పోతుంది. Discretion వారికి ఇవ్వడానికి వీలులేదు. Uniformity కోసము వసూలుచేసినపుడు ఎంతడబ్బు వస్తున్నదో చూస్తే ఇతర స్టేట్సుకు మనకు వచ్చే ఆదాయములో చాల తేడా కన్పిస్తున్నది. తక్కిన స్టేట్సులో ఆదాయము సంపాదించడానికి తగిన మెషినరీ వున్నది. మనకు అటువంటి మెషినరీ లేదు. అందువల్ల మన ప్రభుత్వం దాదాపు కోటిరూపాయలు మిషినరీ లేకపోవడంవల్ల నష్టపడుతున్నది. ఆ కోటిరూపాయలు వచ్చే పద్ధతి ఆలోచించినప్పుడే మన State కు ఉపయోగంగా వుంటుంది. కేంద్రప్రభుత్వం తన చిత్తం వచ్చినట్లు వరోజు కారోజు మార్పేసి పర్సంటేజిలో తేడాలు చూపిస్తున్నది. ఒక సారి స్లాబ్ పెరిగి చెప్పారు. Formally, valuations in exeess of Rs. 1 lakh or Rs. 2 lakhs - 25%. This slab was spitt up into two—Rs. 1 and 1 1/2 lakhs..15%; and the next Rs. 50,000 @ 17 1/2%. The highest slab of 50% was raised from 3 1/2 lakhs to 5 lakhs. మనకు అసలు ఎ క్కౌంట్స్ వుండేవికదా. 50 slab లో మన state లో ఎప్పుడు అయినా ఒక డ్యూటి వసూలు అయిందా అంటే దమ్మిడి వసూలు కాలేదు. అన్నీ తప్పుడు లెక్కలు. మనది ఎక్కౌంటెడ్ ఇన్‌కమ్ కాదు. ఎక్కౌంటెడ్ కాపిటల్ కాదు. గ్రామంలో పొలం వుంటుంది. కొనేటప్పుడు 8000 రూపాయలు ఇస్తాడు. సర్టిఫికెట్ 200 రూపాయలకు వుంటుంది. ఈ వేవరిస్ నుండి రక్షించటానికి ఏవిధంగా ప్రయత్నిస్తారు ? గిఫ్ట్ టాక్సులో కొన్ని ఎగ్జంపన్స్ ఇచ్చారు. పెన్షన్స్‌కు ఎగ్జెంపన్ ఇచ్చారు. పెన్షన్సులో కమ్యూటెడ్ ఎమౌంట వుంది. రెగ్యులర్ ఎమౌంట్ వుంది. రెగ్యులర్ ఎమౌంట్ తగ్గించాలని నేను అనను. కమ్యూటెడ్ ఎమౌంట్‌గా వుంటుంది. కమ్యూటెడ్ ఎమౌంట్ ఏమి చేశారు ? ఇవన్నీ కలిపి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది. కేంద్రప్రభుత్వానికి ఏమి చెప్పింది ? వారు ఒక్కటే డైరెక్టివ్ ఇచ్చి, త్వరగా తీర్మానంచేసి మీ హక్కులు మీకు సరెండర్ చేయమని చెప్పారా ? 6 సంవత్సరాలలో ఎకౌంట్స్‌లోకాని, ఇన్‌కమ్‌లోకాని, స్లాబ్‌లోకాని, ఎడ్మనిస్ట్రేషనులోకాని వచ్చిన కష్టాలు ఏమిచెప్పారు ? కేంద్రప్రభుత్వ రెవిన్యూ బోర్డు మారిపోయింది కనుక ఇదికూడా direct act కనుక

ఈ ఎమౌంట్ వారిచేతికి ఇచ్చామన్నారు అంతకన్నా ఎక్కువ వచ్చిందా? మమ్మల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసికొని అవన్నీ మాకే చెప్పండి. ఈ తీర్మానం సరెండర్ చేస్తే మనకు ప్రయోజనం. ఆడవారు వాయినాలు చేయించు కొంటారు ఇచ్చేటప్పుడు ప్రజయోజనం వుండేట్లు చూస్తే, ఎక్కువ ఆదాయం వచ్చేట్లు చేస్తే మంచిదని వాటికి జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు —అధ్యక్షా, మనం ఇంతడిటైల్స్‌లోకి, ఇంత ఫైనాన్షియల్ మేటర్‌లోనికి .

Mr. Deputy Speaker —He asked two points. 1930 లో అధికారం మనకు ఇచ్చారు.

శ్రీ వి. బి రాజు :—అది రిజల్యూషన్ ద్వారా 1960 లో మనం ఒప్పుకొంటున్నామని ఇస్తిమి. 53 లో చేయబడిన యాక్టు హైదరాబాదు ఎసంబ్లీ ఒప్పుకొన్నది ఆంధ్ర ఎసంబ్లీ ఒప్పుకొన్నది తరువాత ఆంధ్రప్రదేశ్‌కు ఆ శాసనం వర్తింపచేయమని ఒప్పుకొన్నారు.

మిస్టర్ డెప్యూటీస్పీకర్ :—ఎందుకు తీసికోకూడదని.

శ్రీ వి. బి. రాజు —ఇప్పుడు మనముందు వున్నవి వారు చేసిన ఎమెండ్‌మెంట్స్ మనం ఎమర్జన్సి పిరియడ్‌లో వాటిని ఒప్పుకోవటం అనేది. మళ్ళా తిరిగి ఆ అధికారం ఎగ్రికల్చరల్ లాండ్స్‌కోసం ఎస్టేటుడ్యూటి మనం తీసికొంటాం అనేది ప్రత్యేకంగా మోషన్ ద్వారా రావాలి. అది తీవ్రంగా ఆలోచించి ఫైనాన్షియల్ యాస్పెక్ట్సు ఇవి బడ్జెటు టైమ్‌లో చూడవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మన బడ్జెటులో ఇది చర్చించటానికి వీలులేదు.

శ్రీ వి. బి. రాజు :—మన రిసెర్చిలో వుంది, మనం డిస్కస్ చేయవచ్చు, డిటైల్స్ కావాలని అడగవచ్చు. ఆ డిటైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి కలెక్షన్ ఛార్జెస్ ఎంత deduction చేసుకొన్నా, అవన్నీ .. ...

Sri Vavilala Gopalakrishnayya :—It is only 10% I know it.

Mr. Deputy Speaker —Supposing we do not pass this resolution. What will be the effect ? You will have a right to collect.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ తీర్మానం pass చేయకపోతే we will have the right to enact.

శ్రీ వి. బి. రాజు —కాదు ఈ తీర్మానం పాస్ చేయకపోవటంవల్ల ఈ ఎనిమిది ఎమెండింగ్ యాక్ట్సు ఎప్లికెబుల్ కావు.

Mr. Deputy Speaker .—The resolution can be amended.

Sri V. B Raju .—The question is whether rescinding of the resolution could be done. In 1960 the same Legislature has passed a resolution requesting the Government of India to extend the Act,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఎమర్జన్సీ లో వారు స్వంతంగా చేసుకొనేటప్పుడు అంతటితో end అయింది. మీరు పర్మిషన్ ఇస్తే వారికి వుంది. లేకపోతే లేదు.

శ్రీ వి. బి. రాజు :—ఆ Act emergency లో చేయలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—పర్మిషన్ ఇవ్వకపోతే మనకు నష్టంకదా మళ్ళీ ఎనాక్ట్‌మెంట్ తేవటానికి.

Sri V. B. Raju —That is rescinding the resolution passed by the House making the Act applicable. This resolution merely refers to the acceptance of the amending Acts that are passed during the period of emergency

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —వారి తీర్మానంలో last sentence చూడండి. 'Now therefore, this Assembly hereby resolves in pursuance of Article 252 of the Constitution that the matters specified in the Acts aforesaid in so far as they relate to estate duty in respect of agricultural land should be regulated in the State by Parliament by law'' అప్పటిది కాదు, ఇప్పుడు చేయబోతున్నారు.

Sri V. B. Raju :—That the matters referred to in the 8 Acts...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇప్పుడు చేయకపోతే నష్టం ఏమి వస్తుంది. It is already implemented.

Sri V B Raju :- It is being mixed up By a resolution of the Assembly this Act was made applicable to Andhra Pradesh During the emergency in 1962 68, 8 amending Acts have been passed which have been listed. These amending Acts are also in force If you do not accept those amendments they will not have force, but the amending Act as such is in force What confusion it will create if you do not accept them, it is to be legally examined

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Article (250) (B) చదవమనండి. "A law made by Parliament which Parliament would not but for the issue of a Proclamation of Emergency have been competent to make shall, to the extent of the incompetency, cease to have effection the expiration of a period of six months after the Proclamation has ceased to operate, except as respects things done or omitted to be done before the expiration of the said period'' ఇంతకుముందు జరిగినవి, జరిగిపోయినవి అమలు జరుగుతున్నాయి. జరగనట్లు వుంటే ఇప్పుడు ఈ యాక్టు చేయకపోతే తరువాత అమలులోకి రావు. తమరు ఒకసారి చదవండి.

Sri V. B. Raju —I am very clear. If the resolution is not accepted, the result is that the amending Acts will not have any effect in future from 10th July

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అంటే మనకు హక్కు వస్తుందన్న మాట.

Sri V. B. Raju :—The original Act itself is in force.

Sri Vavilala Gopalakrishnayya —There is a vacum

Mr Deputy Speaker.—Any way, the Government have to examine.

Sri Vavilala Gopalakrishnayya —Here we are concerned only with the main thing ఈ వేళ ఈ తీర్మానం చేయకపోతే ఏమి అవుతుందంటే కొంప మునుగుతుందంటున్నారు ఎమర్జన్సీ క్రింద యాక్టుచేశారు అది 6 నెలలు వుంటుంది. 6 నెలలు రేపు 10 వ తేదీతో అవుతాయి. ఈ లోగా మనం యాక్టు చేయకపోతే ఏమి జరుగుతుంది ? ఆ యాక్టులు మన స్టేటులో అమలు జరగవు.

Mr Deputy Speaker.—You will have to bring now enactments

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అంతవరకు ఒప్పుకొంటే తరువాత చూద్దాము

Sri V B Raju —I am submitting to the hon Member. Let us not mixup two things The present resolution has limited scope that the amendments made during the emergency shall continue to be in force even after 10th July. But supposing the resolution is not accepted, it does not affect the resolution of 1960. The original Act will apply

శ్రీ ఎ మాధవరావు —అట్లా చెప్పలేదుకదా.

Mr. Deputy Speaker.—There is no difference of opinion.

The question is :

" Whereas during the period of operation of the Proclamation of Emergency, the Estate Duty Act, 1953 (34 of 1953), has been amended by Parliament by the following Acts, namely .—

1 The Central Boards of Revenue Act, 1963 (54 of 1963)

2 The Finance Act, 1964 (5 of 1964)

3. The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (11 of 1964)

4 The Direct Taxes (Amendment) Act, 1964 (31 of 1964)

5. The Finance Act, 1965 (10 of 1965)

6. The Finance (No 2) Act, 1965 (15 of 1965)

7 The Taxation of Laws (Amendment & Miscellaneous Provisions Act), 1965 (41 of 1965), and

8 The Finance Act, 1966 (No. 12 of 1966)

And whereas under clause (2) of Article 250 of the Constitution the Acts aforesaid in so far as they relate to estate duty in respect of agricultural land, shall cease to have effect on the expiration of a period of six months after the proclamation has ceased to operate ,

And whereas after the proclamation has ceased to operate, Parliament has no power to make laws for the States except as provided in Article 249 of the Constitution with respect to matters specified in the Acts aforesaid in so for as they relate to estate duty in respect of agricultural lands ,

And Whereas it appears to this to be desirable that the matters specified in the Acts aforesaid should be regulated in the State by Parliament by law not with standing the expiration of the period of six months after the proclamation has ceased to operate,

Now Therefore, this Assembly hereby resolves in pursuance of Article 252 of the Constitution that the matters specified in the Acts aforesaid in so far as they relate to estate duty in respect of agricultural land should be regulated in the State by Parliament by law."

The motion was adopted·

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH PUBLIC PREMISES (Eviction of Unauthorised Occupants) BILL, 1968

The Minister for Communications (Sri J V. Narsing Rao) — I beg to move ·

"That the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised occupants) Bill, 1968, be read a first time."

Mr. Deputy Speaker —Motion moved.

శ్రీ జె.వి నరసింగరావు — అధ్యక్షా ! మిత్రులు ఎక్కువగా దీనిని హరిజన house sites కు కాని, ఇతర భూములకు వర్తింపచేయకూడదని చెప్పారు. కాని బహుశః వారు పూర్వంవున్న Actను, ఈActను పోల్చిచూసుకోలేదని నేను భావిస్తున్నాను. ఇది వరకు మనం 1961లో pass చేసిన Act లో Section 2, 'D' క్రింద 'any premises means any land or any building' అని వుండేది కాని యిప్పుడు ఈ land తీసి, building వుంచితే ఇది land కు వర్తిస్తుందనే దానిలో నాకేమీ అర్థం కాలేదు. బహుశః వారు చూడలేదని నేను భావిస్తున్నాను. ఈ Act ను తీసుకురావడానికి కారణం ఏమో సిన్ననే నేను మనవి చేసినాను Section 5 రాజ్యాంగ చట్టములో Article 14 కు వ్యతిరేకంగా వున్నదని High Court తీర్మానించటం వల్ల ఒక్క clause 11 యొక్క scope ఎక్కువ చేస్తూ Bill తేబడింది, దాని తరువాత Central Act లో ఏవైతే కొన్ని మార్పులు ఈ మధ్యనే తీసుకురాబడినవి, మన Act లో కూడా ఆ మార్పులు అన్నికూడా చేర్చబడ్డవి ఇవి తప్ప ఇంక కొత్త విషయాలేమీ లేవు. ముఖ్యంగా మిత్రులు నోటీసు గురించి కూడా చెప్పారు నోటీసుకు సంబంధించి ఆ కాలం తగ్గించడంకూడా అవసరం. 60 దినాలకు బదులు 30 దినాలని, 30 దినాలకు బదులు 15 దినాలని తగ్గించి ఆక్రమించుకొని కూర్చున్న స్థలం నుంచి ఎంత త్వరగా తొలగించగలుగుతే అంత మంచిది. అనే ఉద్దేశ్యంతో యిది తగ్గించబడింది. అది చాలా అవసరమైనది

Appeal విషయములో కూడా Direct Judge కి appeal చేసుకోడానికి కూడా వీలువున్నది. Appeal అధికారం కూడా మనం తీసివేయలేదు. తరువాత second appeal కావాలని కొందరు కోరారు. Second appeal అనేది అనవసరమని భావించి మొదటి Act లో కూడా మనం అప్పీలుకు అవకాశం పెట్టుకున్నాం దాని తరువాత మిత్రులు వావిలాలగోపాలకృష్ణయ్య గారు state officer అంటే ఒక general proposition గా మన Assembly లో వుండే ఈ State Officer కూడా దీనికి వర్తిస్తుందని అన్నారు. అది సరియైనది కాదు. Section 1 (A) క్రింద officer to be appointed అని చూపెట్టారు, దానిలో districts లో అయితే Tahsildar rank గల వారుంటారు. ఎక్కువ ఖర్చు కాకూడదని వున్న officer తోనే పనితీసుకోవడం, అదే rank గల వ్యక్తిని ఇక్కడ కూడా ఏర్పాటు చేసే అవకాశం వుంది దీని enforcement ఆలస్యం చేస్తున్నారని అన్నారు అది కాస్త ఆలస్యం మాత్రం అవుతూవుంది. ఎందుకంటే President assent అవసరం, Article 254 of the constitution క్రింద Section 6 (II) ప్రకారం యిది Transfer of Property Act కు, Civil Procedure Code కొంచెం భిన్నంగా వుంటుంది కనుక president assent తీసుకోవలసిన అవసరం వున్నది దాని తరువాత తక్షణమే అమలులో పెట్టాలని వుంది. తప్పకుండా మీ అందరి సహకారంతో ఆక్రమణ దారులందర్ని కూడా తొలగించడానికి ప్రయత్నం చేస్తాము.

Mr Deputy Speaker. — The question is :

"That the Andhra Pradesh Public Premises (Eviction of unauthorised occupants) Bill, 1968, be read a first time"

The motion was adopted

Sri J V Narsinga Rao — I beg to move

"That the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Bill, 1968, be read a second time."

Mr. Deputy Speaker — Motion moved.

Sri Vavilala Gopalakrishnayya — I beg to move :

"That the Bill be circulated for eliciting public opinion."

Mr Deputy Speaker Motion moved
(Pause)

Mr Deputy Speaker :— The question is :

"That the Bill be circulated for eliciting public opinion."

The motion was negatived

Sri Vavilala Gopalakrishnayya :—I beg to move :

"That the Bill be referred to a Seclect Committee."

Mr. Deputy Speaker .— Motion moved.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :— నా idea ఏమిటంటే మొదటిది దాంట్లో public opention అక్కరలేదని అనుకున్నాము. అందుచేత వదిలేశాము. రెండవది ఈ బిల్లులో వున్నటువంటి కొన్ని దోషాలను గురించి కూడా మొన్ననే నేను మాట్లాడుతున్నప్పుడు మనవి చేశాను. పెద్ద పెద్దవి తీసేసి చిన్న చిన్న వాటికి అవసరమైన వాటికి exemptions అట్లాంటివాటికి ఏదైనా చేయడానికి వీలయ్యేటట్లుగా, వాళ్లకు alternative site యివ్వాలి అనేటటువంటిదేదైనా వుంటే వుపయోగపడుతుంది కనుక దీనిని, తరువాత తక్కిన major issues పెట్టుకున్నారు Act లో depects వున్నాయి కనుక అవి కూడా సరిదిద్ది పూర్తి చేస్తే బాగుంటుందని కనుక why cannot it be referred to a select committee.

శ్రీ జె. వి. నరసింగరావు :— ఏట్టి house sites కు వర్తించదని నేను మనవి చేశాను కదా, మొదట్లో మనం pass చేసిన Act లో land and brildings అని వుంటే యిప్పుడు land తీసి ఒక building వరకే వుంచాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అది సరే అంత వరకు సంతోషమే మాకు కావలసింది అది building లు కూడా .

Mr. Deputy Speaker.— He wants land also. ఏది తీసుకుంటారో దానికి compensation గా land ఎక్కడైనా యివ్వించాలని .

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య .— అది కాదు యిప్పుడు ఎక్కడి నుంచైనా ఎవరైనా హరిజనులు, దిక్కులేని వాళ్లుంటారనుకోండి, అవుండే వాళను ఎక్కడైనా పంపిస్తా మంటున్నారు. ఒప్పుకుంటున్నాము. చేతిలో అధికారం వుంది కనుక కాని ఆ వెళ్లేటప్పుడు కాస్త alternative site యిచ్చి పంపించండి అనే మాట కనక వుంటే మనమేమన్నా welfare state గా వుంటాము. లేకపోతే ఏమైనా మళ్లీ police స్టేటే అవుతుందని. అంతకన్నా ఇంకేమీలేదు. అనువల్ల welfar కావాలా అక్కరలేదా వాళ్ళకు, do you want to be us the welfar sta'e or not ? Please let me know. అట్లా అయితే అది ఏర్పాటు చేయడానికి ఒక clause పెట్టండి.

శ్రీ జె. వి. నరసింగరావు :— చాలావరకు అక్రమంగా వున్న వారే కదండీ, దీనిలో ఎలాగా హరిజన house sites కు కాని అటువంటి వాటికి వర్తించదని నేను మనవి చేశాను. దీనిలో ఏమైనా కాస్త అంతవరకు time యివ్వడం వారికి తగినట్లుగా వేరే అవకాశం కల్పించడానికి కూడా వుంది కదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అది కాదండీ........

Mr. Deputy Speaker :—He is not accepting the explanation you have given.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఒక house లో తీసుకొనివచ్చి వుంచుతారు ఒక family ని అనుకొందాము. తరువాత వాళ్ళను వెళ్ళిపొమ్మంటారు.

వెళ్ళిపొమ్మంటే వెళ్ళిపోతారు ఆ పోయేటప్పుడు వాళ్ళకు ఎక్కడైనా ఇల్లు చూపించకుండా అయితే ఎక్కడికి పోతారు. అట్లాంటప్పుడు గవర్నమెంటు స్థలం ఏదైనా ఉండేటట్లయితే కాస్త వాళ్లకు చూపిస్తామన్నది ఒనుక అందులో వుంటే ఆ obligation మనమీద వుంటుంది. అప్పుడు కొద్దిగా welfare state లో ఒక భాగంగా ఒక percent అయినా వుంటాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇట్లాంటి cases ను కొన్నిటిని consideration లో పెట్టుకోవచ్చును.

• శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : —వాళ్లు welfare state లో వున్నామనుకుంటున్నారుండి. They are still in the Police State or Fuedal State Sir·

Mr Deputy Speaker —Any way you are not accepting this amendment Select Committee కి పంపించమంటారా ?

శ్రీ జె. వి. నరశింగరావు :—అక్రమణదారుల కొరకు అక్కడ నుంచి కాళీ చేయడానికి కొంత సమయము యిస్తాము. ఆ సమయములో వారు చూసుకోవచ్చు ఆ విధముగా కాళీ చేయించే వారిలో అటువంటి పేద వారు ఉన్నారని ఊహించుకొనడము పొరపాటు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ ·—ఎక్కడైనా వెళ్లిన వారిలో ఆ విధముగా చూపించిన తరువాత వెళ్లినవారున్నారాండి.

శ్రీ జె వి నరసింగరావు ·—వారి నియోజక వర్గములోని వారెవరూ ఒక్కరు కూడా రారండి దీనిక్రింద.

Mr Deputy Speaker .— The question is·

"That the Bill be referred to a Select Committee '.

The motion was negatived.

Mr Deputy Speaker ·— The question is :

"That the Andhra Pradesh Public Premises (Eviction of unauthorised occupants) Bill, 1968, be read a second time."

The motion was adopted

## Clauses 2 & 3

Mr Deputy Speaker :— The question is :

"That Clauses 2 and 3 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2 and 3 were added to the Bill

## CLAUSE 4

Sri G· Siviah :—I beg to move ·

"In sub-clause (2) (b) ofclause 4 for the words: 'ten days' substitute the words 'thirty days .

Mr Deputy Speaker :—Amendment moved

(Pause)

Mr Deputy Speaker — The question is :

"In sub-clause (2 (b) of clause 4 for the words: 'the days' substitute the words 'thirty days'.

The motion was negatived

Sri G. Siviah :— I beg to move .

"Insert the words by Registered Post and after the words notice to be served in sub-clause (3) of clause 4 "

Mr. Deputy Speaker .—Amendment moved

(Pause)

Mr Deputy Speaker :—The question is :

"Insert the words by Registered Post and after the words 'notice to be served' in sub-clause (3) of clause 4·"

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 4 do stand part of the Bill"

That motion was adopted

Clause 4 was added to the Bill.

CLAUSE 5

Sri G. Siviah : — I beg to move.

"In sub-clause (2) of clause 5 for the words 'thirty days' substitute the words 'sixty day'.

Mr. Deputy Speaker .—Amendment moved.

(Pause)

Mr· Deputy Speaker : - The question is :

"In sub-clause (2) of clause 5 for the words 'thirty days' substitute the words 'sixty day'.

The motion was negatived.

Mr. Deputy Speaker : - The question is ·

"That clause 5 do stand part of the Bill"

The motion was adopted.

Clause 5 was added to the Bill.

CLAUSE 6

Sri G. Siviah :— I beg to move :

"In sub-clause (1) of clause 6 insert the words 'Telugu Daily' the words 'publishing the notice'.

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr· Deputy Speaker :—The Question is :

"In sub clause (1) of clause 6 insert the words : 'Telugu Daily' after the words 'publishing the notice ,

The motion were negatived.

Mr Deputy Speaker :—The question is :

"That Clause 6 do stand part of the Bill

The motion was adopted

Clause 6 was added to the Bill.

CLAUSE 7.

Sri G. Siviah .— I beg to move .

"In sub-clause (2) of clause 7 delete the words 'whether before or and for the words 'such time' substitute the words 'Ninety days.'

Mr Deputy Speaker .—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

' In sub-clause (2) of clause 7 delete the words whether before or and for the words 'such time' substitute the words : ninety days."

The motion was negatived.

Mr. Deputy Speaker .—The question is

"That Clause 7 do stand part of the Bill."

The motion was a adopted.

Clause 7 was added to the Bill

CLAUSE 8

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 8 do stand part of the Bill".

The motion was adopted.

Clause 8 was added to the Bill.

CLAUSE 9

Sri G Siviah :— I beg to move :

"In sub-clause (1) of clause 9 delete the words 'or such other judicial officer . . . in this behalf."

Mr. Deputy Speaker .—Amendment moved.

(Pause)

Mr Deputy Speaker :—The question is :

"In sub-clause (1) of clause 9 delete the words or such other judicial officer in this behalf "

The motion was negatived

Sri G. Siviah :—Sir, I beg to move :

"In sub-clause (2) (a) and (2) (b) and proviso of clause 9 for the words fifteen days' substitute the words 'thirty days."

Mr Deputy Speaker .—Amendment moved

( Pause )

Mr Deputy Speaker :—The question is :

"In sub-clause (2) (a) and (2) (b) and proviso of clause 9 for the words 'fifteen days substitute the words 'thirty day'.

The motion was negatived.

Mr Deputy Speaker :— The question is ·

"Th· t clause 9 do stand part of the Bill"

The motion was adopted

Clause 9 was added to the Bill

CLAUSE 0

Sri G. Siviah . – I beg to move

"Add the following at the end of clause 10

'except on the ground of claiming the property in question by the occupant or occupants' "

Mr Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr Deputy Speaker .—The question is :

"Add the following at the clause 10 :

'except on the ground of claiming the property in question by the occupant or occupant or occupants'."

The motion was negatived·

Mr Deputy Speaker :—The question is .

"That clause 10 do stand part of the Bill"

The motion was adopted

Clause 10 was added to the Bill.

CLAUSE 11

Mr. Deputy Speaker :—The question is :

"That clause 11 do stand part of the Bill "

The motion was adopted.

Clause 11 was added to the Bill.

CLAUSE 12

Sri G. Siviah · – I beg to move :

"In sub-clause (2) of clause 12 after the word 'Any' insert the word 'Judicial'."

Mr· Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (2) of clause 12 after the word 'Any' insert the word 'Judicial'."

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is .

"That clause 12 do stand part of the Bill"

The motion was adopted.

Clause 12 was added to the Bill.

CLAUSE 13 TO 20, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Deputy Speaker : —The question is :

"That Clauses 13 to 20, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted

Clauses 13 to 20, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill

Sri J V Narasinga Rao .—I beg to move.

"That the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Bill, 1968 be read a third time"

Mr Deputy Speaker —Motion moved.

(Pause)

Mr Deputy Speaker. The question is.

"That the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Bill, 1968., be read a third time."

The motion was adopted

## THE ANDHRA PRADESH ELECTRICITY DUTY (EXTENSION AND AMENDMENT) BILL, 1968

Sri V B Raju —Sir, On behalf of the Chief Minister I beg to move

"That the Andhra Pradesh Electricity Duty (Extension and Amendment) Bill, 1 68 be read a first time",

Mr Deputy Speaker —Motion moved

శ్రీ వి. బి. రాజు —అధ్యక్షా, ఇది చాలా చిన్నవిషయము Madras Electricity Duty Act of 1939 Sir, that Act is in force in Andhra area the purpose of the Amending Bill is to extend the Act to the Telangana area also Act లో ఉన్నటువంటి ముఖ్యమైన విషయము ఏమిటంటే, ఏ licensee అయినా electricity energy ని అతను వినియోగదారుకు అమ్మినట్లయితే దానిమీద ఒక పన్ను విధింపబడుతుందనే విషయం. ఆ Act లో భారత ప్రభుత్వము గాని లేక భారత ప్రభుత్వము చేత నడపబడే Railway concerns వగైరాలు గాని వాటికి ఉపయోగపడేటటువంటి energy మీదమటుకు exemption ఉన్నది. ఆ రకంగా Constitution లో కూడా ఉన్నది. భారత ప్రభుత్వము తాను రాష్ట్ర ప్రభుత్వము నుంచి తీసుకొనినటువంటి energy ని లేక రాష్ట్ర ప్రభుత్వములో generate చేయబడిన energy ని ఖర్చు పెట్టినట్లయితే, దాని పైన రాష్ట్ర ప్రభుత్వము విధించేటటువంటి duty ఉండదనేటటువంటి concession కేంద్ర ప్రభుత్వానికి ఉందని Constitution లో కూడా ఉన్నది. ఇప్పుడు ఈ బిల్లు ద్వారా—కొన్ని amendments కూడా తరువాత పంపించిఉన్నాము. అవి second reading— అప్పుడువస్తాయి. ఇప్పుడు ఈ బిల్లు ద్వారా చేయదలంచింది ఏమిటంటే ఆ Act ను ఇక్కడికి apply చేయడం. ఇప్పుడు Electricity Board వచ్చింది. There are three Acts relating to Electric energy. (1) 1910 Act of Government of India Electricity Act. (2) 1939 Act. (1) Madras electricity Duty Act. (3) 1948 Act 1948 Act క్రింద Electricity Boards ఉన్నాయి. What is called Electricity Supply Act of 1948, ఈ మూడవ Act క్రింద Electricity Board ను constitute చేయడము.

ఆ Board కు సర్వాధికారాలు ఉండవను. ఈ మూడు Acts క్రింది ఏర్పడిన పరిస్థితులు బట్టి ఆంధ్ర ప్రాంతములో ఎక్కడ కూడ private license లేదు. అంటే private agency ద్వారా electricity generate చేసి అమ్మడం అనేది ఆంధ్ర ప్రాంతములో లేదు. తెలంగాణాలో అటువంటిదిలేదు గాని సిరిపూర్, కొత్తగూడెం, ఈ రెండు చోట్లమటుకు అక్కడ companies వాళ్ళు electricity ని generate చేసి వాళ్లే అక్కడ ఖర్చు పెట్టుకొంటున్నారు. కనుక ఇప్పుడు 1939 Act of 1939 which is in force in Andhra Area if it is extended now through this Amending Bill to Telangana area, the effect is, Sir. కొత్తగూడెం, సిరిపూర్ లో generate అవుతున్నటువంటి Electrical energy, దాని మీద విధింపబడుతుంది. ఈ పన్ను ద్వారా ఒక పదివేల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయము ఏమైన ఉంటుందో ఉండదో అంతే అనుకోండి. సంవత్సరానికి చాలా తక్కువ ఆదాయము It is a very simple Bill It is technically extending to the other area of the State, and also the effect of enforcement will be on only two concerns and the return is also very neglible-ten thousand rupees. These are the main features of this Bill.

శ్రీ జి. లచ్చన్న :—ఈ బిల్లు ద్వారా తెలంగాణాకు extend చేస్తే 10 వేల ఆదాయం వస్తుందని అన్నారు. అంటే తెలంగాణాలో electricity consumers కు— residential, industrial and agricultural purposes కు—వారు చెల్లిస్తున్న రేట్సుకు అదనంగా యిది వేస్తున్నారా ? ఇది clarify చేయాలి.

శ్రీ సి. వి. కె. రావు :—ప్రైవేటువారు కలెక్ట్ చేసే రేట్సుకు, Electricity Board rates కు భేదం ఉన్నదా ? మనం చార్జి చేసే electricity rates ప్రకారం ప్రైవేటువారికి వచ్చేది కాకుండా అదనంగా దీనివల్ల వస్తుంది ? వారి నుంచి పదివేలు మనకు వస్తుందంటారా ?

శ్రీ వి. బి. రాజు :— Electricity Board అనేది రాష్ట్రం అంతటికీ తెచ్చారు. ఇప్పుడు యీ బిల్లు ద్వారా Electricity Board generate చేసే power మీద duty వేయడం లేదు. కొత్తగూడెం సింగరేణి కాలరీస్ వారు, సిర్పూర్ కాగజ్‌నగర్ లో వారు—యీ రెండు కంపెనీలు power generate చేసి వారి స్వంతానికి ఉపయోగించుకొంటున్నారు. అక్కడ working of the factories కు, townshiping కు వినియోగిస్తున్నారు. అక్కడ 'six pies" unit మీద వేయడంవల్ల వారి rates పెంచుకుంటారా, లేక reimburse చేస్తారా, that is a matter for them, 3 paise చాలా ప్రైవేటు వారికి లేదా duty మీద 10 వేల ఆదాయం రావచ్చును.

శ్రీ కె. మునుస్వామి :—ఈ '3 paise' మార్పువల్ల change ఏమీ లేదా?

శ్రీ వి. బి. రాజు :—ఇది decimal coinage కి మార్చడం— penalty technical —2 అణాలు అనేదానిని 12 paise చేయడం—6 paise అనేది 3 paise చేయడం—

శ్రీ పి. సుబ్బయ్య :—అంటే కుడిచేయి తీసి ఎడం చేయిపెట్టడం —ఇది ఏమి పాలసీయో ఆలోచించాలి. ఈ Electricity duty వేసేటప్పుడు మూడు విధాలుగా యీ డ్యూ వేయాలి —(1) Industrial Estate కు సంబంధించి ఒక విధంగా వుండాలి, (2) Entertainments కు ఒక విధంగా వుండాలి.

శ్రీ వి. బి. రాజు :—ఇది Electricity consumption కు సంబంధించినది కాదు—

శ్రీ పి. సుబ్బయ్య :—(3) వ్యవసాయానికి సంబంధించి ఒక విధంగా వుండాలి సిర్పూరు, కొత్తగూడెంలో 6 pais అన్నారు.

శ్రీ వి. బి. రాజు — అది అక్కడ ప్రైవేటు కంపెనీస్ generate చేసిన దానిపైన—

శ్రీ జి లచ్చన్న :—మంత్రిగారు చెప్పేది private power of generation మీద యీ డ్యూటీ అంటున్నారు—సుబ్బయ్యగారు చెప్పేది— యీ బిల్లులో మరొక పాయింట్ చేర్చమంటున్నారు—వ్యవసాయమునకు సంబంధించిన రేటు గురించి Electricity Board తగ్గించాలని.

శ్రీ వి బి. రాజు — అసలు సబ్జెక్ట్‌నుంచి ప్రక్కకు పోతున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :— Industrial Establishment కు సంబంధించి Electricity duty వేయడం రేట్సు పెంచినా ఫర్వాలేదుగాని వ్యవసాయానికి సంబంధించి యిదివరకు పెంచినది తగ్గించుటకుకూడా యిందులో తేవాలని కోరుతున్నాను. వ్యవసాయానికి సంబంధించిన electricity rates 8nP నుంచి 12nP. పెంచారు. ఇది ఉత్పత్తికి ఎక్కువ చేయుటకు దోహదం చేస్తున్నట్లా దెబ్బ తీస్తున్నట్లా? Industrial establishment కు సంబంధించి అదనంగా వేయండి వారిమీద. కాని electricity వ్యవసాయానికి వినియోగించుకొనేటప్పుడు, ప్రధానంగా agricultural purposes కు తగ్గించాలి. ఆ విధంగా కూడా amendment తీసుకురావాలని కోరుతున్నాను. వ్యవసాయానికి 12 పైసలు చేసినదానికి 8 పైసలకే ఉంచండి. మైసూరులో 5 న.పై. మద్రాసులో 7 న పై. ఉన్నది మనది ఆహార ధాన్యాలు ఉత్పత్తిచేసే రాష్ట్రం. ముఖ్యంగా మన రాష్ట్రంలో వ్యవసాయానికి రేటు తగ్గించి అధికోత్పత్తికి దోహదం చేసేట్లుగా ఉండాలి. ప్రభుత్వం యిది గమనించి తప్పనిసరిగా వ్యవసాయానికి తగ్గించి సవరణ తీసుకురండని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, ఈ బిల్లు Private electricity generation మీద duty వేయుటకు తెచ్చామన్నారు. నా మనవి— యీవిధంగా 6 pies వేసినందువల్ల ఆ కంపెనీలలో పనిచేసే ఎంప్లాయీస్ వినియోగించుకునే electricity మీద రేట్సు పెరగకుండా ఉండాలనే కండిషన్ చేర్చాలని మనవి.

శ్రీ కె కృష్ణమూర్తి (హరిశ్చంద్రాపురం) :— అధ్యక్షా, ఇప్పుడు మన రాజుగారు ప్రవేశపెట్టిన యీ అమెండ్‌మెంటును వ్యతిరేకిస్తూ కొన్ని సూచనలు -

చేయదలచుకొన్నాను. ప్రభుత్వం అనేక విధాలుగా పన్నులు వేస్తున్నది. దీనివల్ల రాబడి 10 కోట్లు అని చెబుతున్నారు. దీనికి యింత శ్రమ తీసుకోవడం అవశ్యం కాదు. కొత్తగూడెం, సిర్పూర్ లో తయారయ్యే ఎనర్జీపైన డ్యూటీ వేయడంవల్ల రాష్ట్రానికే నష్టం. ఆంధ్రరాష్ట్రం ప్రత్యేక వ్యవసాయ రాష్ట్రం. కాని వ్యవసాయానికి కావలసిన energy కొరత చాలా ఉన్నది. రైతుకు వ్యవసాయానికి కావలసిన సరఫరా చేయడంలేదు. మనరాష్ట్రం Electricity Board వారి కార్యక్రమాలు అనేక రాజకీయాలు పెట్టుకొని, పక్షపాతముగా వారికి కావలసిన గ్రామాలకు, ప్రాంతాలకే energy సరఫరా చేస్తున్నారు. శ్రీకాకుళంజిల్లాలో నూటికి 10 గ్రామాల్లో కూడ current లేదు. ఇప్పుడు యీ డ్యూటీని మినహాయించమని కోరుతూ నాకు యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ వి. సి. కేశవరావు :— అధ్యక్షా, ఈ బిల్లు చాల simple bill అయినప్పటికికూడ కొంచెం మన అసెంబ్లీ ఆలోచించవలసిన విషయాలు ఉన్నాయి మంత్రిగారు చెపుతూ electricity తయారుచేసేవి, కొత్తగూడెం, సిరిపూర్ యిక్కడ private concerns ఉన్నాయి. వాటికి మాత్రమే ఈ పన్ను వేయడానికి నిర్ణయించినాము అని అంటున్నారు. వారిని ముఖ్యంగా ఒక ప్రశ్న అడగాలి. ఇంతకాలం ఏమిచేస్తున్నారు. పన్ను వేశారా లేదా? Electricity private concerns produce చేస్తున్నారు కనుక వాటి మీద వేస్తున్నారు. రాష్ట్రంలో అన్నికూడ యిదివరకు private concerns యిట్లాగే ఉండేది. వాటి నన్నిటిని nationalise చేశారు. ప్రభుత్వంవారు తీసుకున్నారు. ఈ రెండింటిని ఈ విధంగా వదలిపెట్టడానికి కారణం ఏమిటి? వారికి ఏదైన సహాయం చేయాలనే ఉద్దేశ్యమో లేకపోతే యింకేమిటో తెలియదు. ఈ విధంగా ఈ two concerns ప్రభుత్వంవారు ఎందుకు వదలి పెట్టారు. Electricity duty యితర రాష్ట్రాలకంటె మనరాష్ట్రంలో చాల ఎక్కువ ఉన్నది. ముఖ్యంగా Industrial concerns కు చాల ఎక్కువగా వేస్తున్నారు. దానికి subsidy యిస్తామనిచెప్పారు. ఆ subsidy యింతవరకు ఎక్కడా యిచ్చినట్లు కనబడడంలేదు. మన industries పెరగాలంటే electricity duty చాల తగ్గించాలి. ప్రభుత్వంవారు మన రాష్ట్రంలో industrial development కావాలని అనుకొన్నప్పుడు ఈ duties చాలవరకు తగ్గిస్తేనే తప్ప industrial development కాదు. ఇంకొక ముఖ్యమైన విషయం. మనది agriculture రాష్ట్రం. వ్యవసాయానికి కూడ మనం పన్నులు విధిస్తూనే ఉన్నాము. ఆ పన్నులు ఎక్కడా తగ్గించినట్లు లేదు. తరువాత expansion లో కూడ agriculture కు ప్రాధాన్యత ఇవ్వాలని అంటున్నాముగాని క్రొత్తగా గ్రామాలు electrify చేయడంగాని లేదా వ్యవసాయికంగా బావులకు electricity యివ్వడంలోగాని చాల జాప్యం జరుగుతున్నది. ముఖ్యంగా యిదికూడ యీ బిల్లు సందర్భంలో ఆలోచించాల్సిన విషయం. Electricity పన్నులు వసూలుచేస్తున్నాముగాని service మాత్రం చాల తక్కువగా ఉంటుంది. గ్రామాలలో చిన్నచిన్నపట్టణాలలో చూసినట్లయితే

electricity పోతే కొన్నిరోజులదాకా మళ్ళీ supply లేదు ఎంతమంది report చేయనీ, ఎంతమంది ఆఫీసర్స్‌కు చెప్పనీ, ఎన్ని telephones చేసినా services చాల తక్కువగా ఉన్నది. ఆఫీసర్స్ ఉన్నారు Staff ఉన్నది. Staff ను తగ్గించలేదు Staff పనిచేస్తూనే ఉన్నది. కాని staff లో మందగొడితనం వచ్చినది Electricity లేకపోవడంవల్ల అనేక కష్టాలు ఉన్నాయి. Industrial concerns లోనే కాదు. వ్యవసాయకంగాకూడ. నీళ్ళు తోడుకోవాలంటే బావులకు electricity పోయిన తరువాత 4, 5 రోజులు electricity రాకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి ఉన్నది. అటువంటప్పుడు గట్టిగా శ్రద్ధతీసుకొని Electricity staff తో గట్టిగా పనిచేయిస్తే నేతప్ప దేశానికి యీ నష్టం భర్తీ చేయలేము. చాలచోట్ల వ్యవసాయికంగా చాల నష్టం జరుగుతున్నది Electricity పోయిందంటే కొన్ని రోజులవరకు రావడంలేదు. మామూలుగా రోజు పెట్టవలసిన నీరు పెట్టకపోవడంవల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు చెపుతున్నారు. ఈ సందర్భంలో యిది out of the way అయినప్పటికి ప్రభుత్వం వారు దీనినిగురించి ఆలోచించవలెనని యింతకుముందు చెప్పిన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వంవారు ఆలోచించవలెనని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు యీ బిల్లు సింపిల్ బిల్లే. Private generators మీద duty వేయాలి అన్నారు ఉన్నవారి మీద కొద్దిగా duty వేస్తారు. దానివల్ల ప్రజలకు జరిగేటటువంటి నష్టం లేదు. ఈనాడు యావత్తు విద్యుచ్ఛక్తి సరఫరా Electricity Board కు యిచ్చాము అన్నారు. దానికి ప్రభుత్వానికి అట్టే తేడా ఏమి లేదు. ప్రత్యేకమైన సంస్థ అయినప్పటికి దాని యాజమాన్యంకూడ సరాసరి మన చేతిలోనే ఉన్నదని చెప్పకోవడంలో పొరపాటు ఏమీలేదు. కాని service conditions ఏ విధంగా ఉన్నాయి అనేది ఆలోచిస్తే గ్రామాలలో చాల తరచుగా యిళ్ళలో దీపాలు పోతూవుంటాయి సరిగ్గా తిండి తినేటప్పుడు దీపం పోతుంది. లేదా పెండ్లి జరుగుతూవుంటే మంగళసూత్రం కట్టబోయేసరికి లైట్లు పోతూవుంటాయి. ఆస్పత్రులలో జరిగేటటువంటి పాట్లు యింకా చాల విపరీతంగా ఉంటాయి. General Hospitals లో power పోవడంవల్ల operations ఎన్నో రోజులుగా ఆగిపోతున్నాయి దానివల్ల వస్తున్నటువంటి నష్టకష్టాలు చాల ఉన్నాయి.

శ్రీ సి. వి. కె రావు. — ప్రగడ కోటయ్యగారు వెలుతురు చీకటిపైన ఉపన్యాసం యిస్తున్నారా, దీనిమీద మాట్లాడుతున్నారా ?

శ్రీ ప్రగడ కోటయ్య —పట్టణంలో విద్యుచ్ఛక్తి సరఫరాలో జరుగుతున్నటువంటి ఇబ్బందులు ప్రభుత్వదృష్టికి తీసుకురావడంలో ఇబ్బంది ఏమీ లేదని, దానివల్ల చిక్కు ఏమీ లేదని అనుకొనే నేను చెపుతున్నాను. Industries కు చాల నష్టం జరుగుతున్నది. చాల frequent గా lines లో interuption వస్తూ ఉంటుంది అసలు 8 గంటలకాలం ఒక shift అని ఉంటే, ఈ 8 గంటల కాలంలో workers బైటికి పోవడానికి రావడానికి వారు ఒక అరగంట 40నిమిషాలు తీసుకుంటారు. Electricity సరఫరా ఒక్కొక్క shift లో ఒక్కొక్కసారి

సారి 45 minutes, ఒక్కొక్కసారి more than one hour కూడ పోతుంది. One hour పోయిందంటే ఆ మేరకు production పడి పోయినప్పటికి wages యివ్వ వలసిందే. ఆ విధంగా industrial concerns కు మనం యిస్తామని చెపుతున్నటువంటి incentives యివ్వలేకపోగా power supply చేయడంలో ఉన్నటువంటి లోపాలవల్ల production పడిపోయి నష్టం జరగడం. రెండవవైపున ఉత్పత్తి లేకపోయినప్పటి- అక్కడ ఉన్న కార్మికులకు జీతాలు యివ్వవలసిన పరిస్థితి ఉన్నది ఇంకొక విచిత్రం ఏమిటంటే ఈ power supply లో మేము industry కి చాలా encouragement యిస్తున్నాము, water supply కి ఏర్పాటు చేస్తున్నాము ఇక్కడ భూములు యిస్తున్నాము మీకు power తక్కువ rate కు యిస్తున్నాము అని industrial tariff చాల విపరీతంగా పెంచారు. మొన్ననే start అయిన Industries అన్నిటికి, power subsidy యిస్తాము అనేది ఒకటి పెట్టి వాటికి యిస్తున్నారు దీనికి third plan లో Government of India specific గా provision చేసినది. ఈ provision ఆధారం చేసుకొని ఇక్కడ power subsidy యిస్తూ ఉంటే యిప్పుడు ఒక్కొక్క industry కి కొన్ని వేల రూపాయలు, లక్షల రూపాయల మేరకు power subsidy యివ్వాలి. It is a committed expenditure and it is very unfortunate that nothing is provided in this year budget and the Director of Commerce and Industry is saying that since there is no alloted provision he is not in a position to release this power subsidy ఈ విధంగా ఒక్కొక్క industry అసలే దివాళ కోరు పరిస్థితిలో ఉంటే వారికి యివ్వవలసిన 70 వేలు, 80 వేలు ఉంటే దానిని కూడ యివ్వకుండా పోతున్నారు. Agriculture విషయంలో కేశవరావుగారు చెప్పిన దాంతో ఏకీభవిస్తున్నాను. Agriculture transformers వగైరాలు regular గా పనిచేయక పోయినందువల్ల cropes కు ప్రమాదం. వారికి ఏదైన failure వచ్చినప్పుడు వెనువెంటనే చర్య తీసుకొనేటట్లు ప్రభుత్వం స్పష్టమైన instructions యివ్వాలి అని చెపుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. బి. రాజు: —అధ్యక్షా, ఇవి three acts ఉన్నాయి. (1) Indian Electricity Act 1910 క్రింద licence యివడం. ఎవరు licence అని చెప్పడం. (2) Madras Electricity Duty Act of 1939, Generate చేసి supply చేసే electricity మీద duty వేసేది. (3) 1948 Electricity Supply Act దాని క్రింద Electricity Board Constitute కావడం. ఇప్పుడు జరుగుతున్న చర్చ అంతా Electricity Board. Generation దాని cost of production, Higher cost on the industrial load agriculture load జరుగుతోంది. అది చూద్దాము. Electricity Supply Act క్రింద Electricity Board విషయం మనకు budget లో వస్తుంది. ఇప్పుడు Madras electricity duty act of 1939 క్రింద duty వేసేది Electricity Board దానిమీద వేయడం కాదు. 99.9 recurring వరకు Electricity Board క్రిందికి వచ్చినది ఏనుగు అంతా పోయి తోక ఉన్నట్లుగా సిరిపూరులో కొంత కాగజ్‌నగర్‌లో కొద్దిగా private generation ఉన్నది. అదికూడ తీసుకుంటుంది. కాలంగడిచేటప్పటికి చాలవటుకు అదికూడ

పోతుంది. Electricity Board క్రింద వస్తుంది, అంతకాలం uniformity కోసం ఆంధ్రలో ఉన్న Act ను తెలంగాణాకు apply చేస్తున్నాము. ఇది impact, దీనివల్ల financial realization 10 వేలు వస్తుందో రాదో అనికూడ చెప్పాను.

శ్రీ జి లచ్చన్న :—వారు చెప్పింది వాస్తవమే ఇప్పుడున్న డ్యూటి యాక్టు ఎక్స్టెండు చేయడమే ఈ పిస్‌మీల్ వర్కు ఎందుకు? ఇప్పుడున్న యిబ్బందులన్నీ సవరిస్తూ కాంప్రహెన్సివుగా ఒక ఆక్టు వస్తే బాగుంటుంది కదా.

శ్రీ వి. బి రాజు :—అది సెపరేటు ఆక్టు. అది వచ్చినప్పుడు చూచుకోవచ్చు.

శ్రీ జి. లచ్చన్న :—తరువాతనైనా దానిని ప్రవేశపెడతారని, ఆ ఆలోచన వున్నదేమో చెబితే బాగుంటుంది

శ్రీ వి బి. రాజు :—ఇది సందర్భం కాదు.

శ్రీ జి లచ్చన్న :—ఇది సందర్భం, ఎలక్ట్రిసిటీ విషయం ప్రయివేట్ విషయంవచ్చినప్పుడు చెప్పమంటారా? ఇది సందర్భం కాకపోతే మరెప్పుడు సందర్భం అవుతుంది?

శ్రీ సి వి. కె రావు :—నేను ఒక సలహా యిస్తాను. ఇప్పుడు సిరిపూర్ లోను, కొత్తగూడెంలోను వారు తయారుచేసుకుంటున్నారు. దానిపై మేము పన్ను వేస్తున్నాం, వారిని తయారు చేసుకోనివ్వండి.

శ్రీ వి. బి. రాజు :—అమ్ముతున్న దానిమీద.

శ్రీ సి వి కె రావు :—వారు తయారుచేసి అమ్ముతున్నదానిపై మేము కూడా పంచుకుంటాము లాభం అంటున్నది ప్రభుత్వం, బాదాపు పదివేలవరకు వస్తుంది అంటున్నది అది కంప్లీటుగా ఎలక్ట్రిసిటీ బోర్డు క్రింద కు ఎందుకు తీసుకురాకూడదు? అసలు యిప్పటికే ఎందుకు తీసుకురాలేదు? ఇందులో లాలూచీవున్నది సిరిపూర్ అంటే బిర్లా, ఇది యింతకుముందే ఎందుకు చేయలేదు? ఎందుకని ఈపరిస్థితి కంటిన్యూ చేస్తున్నారు? దీనిని ఉపసంహరించుకోమని, యీవిషయంలోనైనా సౌమ్యంగా మంత్రి రాజుగారు వుండాలని చెబుతున్నాను.

శ్రీ వి బి రాజు :—ఎలక్ట్రిసిటీ బోర్డు కార్యక్రమంక్రింద తీసుకుంటారు. మొత్తం అంతా అయినతరువాత. అయితే, ఎంతకాలమైతే యీ ప్రైవేటు జనరేషన్ అమ్ముతారో అంతవరకు ఒక శాసనం వుండాలి గదా. ఇప్పటి రిక్వయిర్‌మెంటు కొరకు యిది తీసుకురాబడుతున్నది.

Mr. Deputy Speaker :-The question is:

"That the Andhra Pradesh Electricity Duty (Extension and Amendment) Bill, 1968 be read a first time."

The motion was adopted.

Sri V. B. Raju : Sir I beg to move

"That the Andhra Pradesh Electricity Duty (Extension and Amendment) Bill, 1968 be read a second time."

Mr. Deputy Speaker : Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :-The question is :

"That the Andhra Pradesh Electricity Duty (Extension and Amendment) Bill, 1968 be read a second time."

The motion was adopted.

CLAUSES 2 to 4

Mr. Deputy Speaker :-The question is :

"That clauses 2 to 4 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2 to 4 were added to the Bill.

CLAUSE 5.

Sri V. B. Raju : Sir I beg to move :

"For clause 5, substitute the following :

'5. In section 3 of the Principal Act, —

(i) in sub-section (1)

(a) for the words "Andhra area of the State of Andhra Pradesh", the words "State of Andhra Pradesh" shall be substituted ;

(b) for the words "six pies", the words "three paise" shall be substituted ;

(c) for the words "two annas" in the two places where they occur, the words "twelve paise" shall be substituted ;

(ii) in sub-section (4), for the words "two annas" the words "twelve paise" shall be substituted."

Mr. Deputy Speaker :- Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"For clause 5, substitute the following :—

"5. In section 3 of the Principal Act,—

(i) in sub-section (1)—

(a) for the words "Andhra Area of the State of the Andhra Pradesh", the words "State of Andhra Pradesh" shall be substituted,

(b) for the words "six pies", the words "three paise" shall be substituted,

(c) for the words "two annas" in the two places where they occur, the words "twelve paise" shall be substituted,

(ii) in sub-section (4), for the words "two annas" the words "twelve paise" shall be substituted "

The motion was adopted.

Mr. Deputy Speaker.—The question is

"That Clause 5 as amended do stand part of the Bill."

The motion was adopted

Clause 5 as amended was added to the Bill

CLAUSES 6 and 7

Mr. Deputy Speaker.—The question is :

"That Clauses 6 and 7 do stand part of the Bill "

The motion was adopted

Clauses 6 and 7 were added to the Bill.

CLAUSE 8.

Sri V B Raju :—Sir, I beg to move :

"In clause 8, omit item (ii) and renumber item (iii) as item (ii) "

Mr. Deputy Speaker :—Motion moved

(Pause)

Mr. Deputy Speaker —The question is :

"In clause 8, omit item (ii) and renumber item (iii) as item (ii)."

The motion was adopted.

Mr. Deputy Speaker —The question is.

"That Clause 8 as amended do stand part of the Bill."

The motion was adopted.

Clause 8 as amended was added to the Bill.

CLAUSE 1 ENACTING FORMULA AND LONG TITLE

Mr. Deputy Speaker :—The question is :

" That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted

Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri V B Raju :—Sir, I beg to move

"That the Andhra Pradesh Electricity Duty (Extension and Amendment) Bill 1968 be read a third time"

Mr Deputy Speaker : —Motion moved.

శ్రీ ఎ. మాధవరావు :— క్లారిఫికేషన్. ఇప్పుడు ప్రయివేటు ఆపరేటర్స్ వారి ఆపరేషన్ కొంతవరకూ కన్‌ఫైన్ అయివున్నది. దానిలో, వారొక నిర్ణయం తీసుకొని ఎక్స్‌టెండ్ చేసినట్లయితే వారికి లాభం వస్తుంది కదా అప్పుడు ఏమి చేస్తుంది ప్రభుత్వం?

Sri V B Raju :—They cannot make a dent into the zone and area of the Electricity Board

శ్రీ ఎ. మాధవరావు :—వారు యిప్పుడు ఆపరేట్ చేస్తున్న ప్రాంతంగా, యింకా ఎక్స్‌టెండ్ చేసినట్లయితే వారి అయివేజు పెరుగుతుంది కదా

శ్రీ వి. బి. రాజు :—వారికి లైసెన్సు వుంటుంది. దాని ప్రకారంగా వారు ఎక్స్‌టెండ్ చేసుకోవచ్చు. ఆ లైసెన్సు ప్రకారంగా అమ్మినదానిపై పన్ను పడుతుంది.

శ్రీ ఎ. మాధవరావు :—ఇంతకుముందు వారు కొంత పోర్షను తీసుకొన్నారు. అందులో కొంతవరకు మాత్రం ఆపరేట్ చేస్తున్నారు. ఇప్పుడు దానిని ఎక్స్‌టెండ్ చేస్తారు. దానిలో వారు నిర్ణయించుకొన్న ప్రకారం ఆ రేటు పెంచుకోవచ్చు. అప్పుడు వారి అయివేజు సహజంగా పెరుగుతుంది. ఆ సమయంలో ప్రభుత్వం ఏమి చేస్తుంది?

శ్రీ వి. బి. రాజు : వారు ఆ టారిఫ్‌ను పెంచితే దానికి గవర్నమెంట్ పర్మిషన్ వుండాలి

శ్రీ జి. లచ్చన్న :—వారు ఆ టారిఫ్‌ను రైజ్ చేయడానికి గవర్నమెంటు యొక్క అప్రూవల్‌కు పంపుతే, లోకల్ ఎంప్లాయిస్‌కు నష్టం కలగకుండాను, యితరత్రా ఏమీ దెబ్బతగలకుండాను, వుండడానికి వారు అడిగినదానికి అప్రూవల్ యివ్వము అని మంత్రిగారు ఎస్యూరెన్సు యిస్తారా?

Sri V. B. Raju : That will be considered on merits

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, మన ప్రభుత్వం తెచ్చిన విప్లవాత్మకమైన మార్పులలో యిదొకటి. పైసాని పైసె అన్నారు. గొప్ప విప్లవాత్మకమైన మార్పు.

బెజవాడ పోయి విజయవాడఅయింది. కోకనాడపోయి కాకినాడ అయింది, పైస పోయి పైసె అయింది—ఇది 20 సంవత్సరాల మహోత్తర విప్లవం—20 సంవత్సరాల తరువాత మనం యిది చేశాము, అంతకంటె సంతోషించవలసిన విషయం ఏమీ లేదు. వారు ఏమి చెయ్యాలో మళ్లా ఆలోచిస్తాము అన్నారు. కన్స్యూమర్స్‌మీద ఎక్కువ చేస్తారేమోననే అనుమానం నాకున్నది మెరిట్‌పైన చూచి, కన్స్యూమరుపైన పడకుండా చూడాలని కోరుతున్నాను కొత్తగూడెములో ఎలక్ట్రిక్ పవర్ హౌస్ వున్నది మనది ఆ లైనునుంచి పవర్ వస్తున్నది. రేపు వారు అడిగితే యివ్వడానికి అవకాశం వుంటుంది. వారు మా దగ్గర ఎగ్జాస్ట్ అయిపోయిందంటే రాదు ఆ ఏరియా వారికి మోనాపలీ యిచ్చాము కనుక మనం ముట్టుకోడానికి వీలులేదు. ఈ ఎనామలస్ పొజిషను నుంచి బయటపడవలసివుంటుంది. వర్కర్సు కాలనీలకే కాకుండా అక్కడి ఇతర కుటుంబాలవారికి కూడ—సిరిపూరులో కూడ యిట్లాగే—సివిల్ లైఫ్ వుంది, వ్యాపారస్థులు ఇతర ఉద్యోగస్థులు వుంటారు. వారికి కూడ యిస్తున్నారు. మంచిర్యాల లైను వేస్తుంటే మనది యిస్తారా, లేక వారికే వదిలుతారా లేక సప్లయి అంతా స్వాధీనం చేసుకోబోతారా? వారి వర్క్‌షాపులు, ఇంజనులు నడుపుకోడానికి కావలసిన ఎలక్ట్రిసిటీ వారు తీసుకుంటారు. అదిగాకుండ అమ్మడానికివచ్చినప్పుడు — ఇప్పుడు రిస్ట్రిక్ట్ చేసినది అదే. మద్రాసు రాష్ట్రంలో వుండగా పవర్ సప్లయికి సిటీలలో దాదాపు అన్నీ ప్రయివేటు కంపెనీలే వుండేవి వాటిని కోటి రూపాయలు కాంపెన్సేషను యిచ్చి ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. పవర్ అమ్మడం వరకు రెస్ట్రిక్ట్ చేసేటట్లయితే మనం ఎందుకు యివ్వకూడదు? వారి పవర్ హౌస్ ఆపేసి మనమే వారి డే టు డే ఇండస్ట్రీకి అవసరమైనది యిస్తామా?

శ్రీ వి. బి. రాజు — 3 పైసె ఎక్కువ వేయడంవల్ల 6 పైసె కాదు. డ్యూటీ వేయడంవల్ల కన్స్యూమర్ రేటు కూడ పెంచుతారా, టారిఫ్ పెంచుతారా అనేది ఇదివరకే మనవి చేశాను. Under Section 7 of the Madras Electricity Act "Any debt due under this Act which remains, any licensee may with the previous sanction of the Provincial Government and subject to such conditions as they may think fit, must recover from any person or class of persons to whom energy is sold at a price of more than 2 annas per unit, the debt which falls to be paid by the licensee in respect of energy so sold or any part of it as may be determined by the provincial Government". వారు ముందర దరఖాస్తు పెట్టుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న — "More than two annas" అని వుంది. అంటే, ఒక రూపాయవరకు వెళ్లవచ్చు కదా.

శ్రీ వి బి రాజు — టారిఫ్ టు అనాస్ కంటె ఎక్కువ వున్నట్లయితేనే 12 పైసె డ్యూటి యీజ్ అప్లికబుల్. రెండవది, యీ అండర్‌టేకింగ్స్ తీసుకోవాలంటే దీనికి కొంత కర్మకాండ వుంది ఎ పి. ఆంధ్ర ఏరియా

ఎలక్ట్రిసిటీ సప్లయి అండర్ టేకింగ్ అక్విజిషన్ చట్టం వున్నది. అది యింకా తెలంగాణాకు ఎక్స్టెండు కాలేదు.

శ్రీ వి. కృష్ణన్న :—ఇంతకు ముందు చేసేటప్పుడు ఎప్పుడూ ప్రభుత్వ శాంక్షను పొందాలా?

Sri V B Raju - Any licensee may with the previous sanction of the Provincial Government and subject to such conditions as they may impose, recover from any person or class of persons to whom energy is sold at a price of more than two annas per unit More than two annas కు అమ్మినప్పుడు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయడానికి ప్రభుత్వం దగ్గరకు ప్రీవియస్ శాంక్షను రావాలి. ఆంధ్ర ఆక్టును తెలంగాణాకు ఎక్స్టెండు చేసి, ఎలక్ట్రిసిటీ బోర్డు యాక్వయిర్ చేయవలసివుంటుంది.

Mr. Deputy Speaker :—The question is :

"The Andhra Pradesh (Andhra Area) Electrical Undertakings Acquisition (Amendment) Bill 1968 be read a third time".

The motion was adopted.

## THE ANDHRA PRADESH PAYMENT OF SALARIES AND REMOVAL OF DISQUALIFICATIONS (AMENDMENT) BILL, 1968

Sri P V. Narasimha Rao : -Sir, I on behalf of the Chief Minister beg to move :

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1968 be read a first time"

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఇది సభ్యులకు సంబంధించినట్లుగా వున్నది. 280 సభ్యులలో ఎవరికీ యిష్టం లేనిది, మనపై రుద్దనక్కరలేదు అందుచేత, వారు దీనిని ఉపసంహరించుకుంటే బాగుంటుందనుకుంటున్నాను.

శ్రీ పి. అప్పన్న :—అధ్యక్షా, శాసన సభ్యులకు గౌరవప్రదంగా వారి దినచర్య గడవడం లేదనే భావంతో దీనిని తెచ్చినట్లుగా వున్నారు. ఇందులో వున్న విషయం ఒక్కటి మాత్రం ప్రభుత్వం విస్మరించినట్లు వుంది. ప్రభుత్వం ఆర్థికాభావమనే పేరుతో గ్రామాలలో ఏ చిన్న పని కావాలన్నా, స్కూలు విషయంగాని, రహదారి విషయంగాని పంచాయతి గాని, పంచాయతీ సమితి గాని ఏదైనా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తే డబ్బు లేదు, చేయడానికి వీలులేదు అంటున్నారు. ప్రజల ... సందిన అవసరాలకు కూడా డబ్బు లేదనే కారణంతో నిరాకరించడం జరుగుతోంది. అంతేగాక, ఉపాధ్యాయుల సంగతి నేను చెప్పనక్కర లేదు. రేపల్లె తాలూకా కూచినపూడి స్కూలులో ఫిబ్రవరి నెలనుంచి జీతాలు అందడం లేదని నాకు నిన్ననే ఒక టెలిగ్రాం వచ్చింది. ఇస్తున్నవే తక్కువ జీతాలైనా అవి కూడా సకాలంలో చెల్లించకపోవడం— ఆర్థిక భావం వచ్చి చెల్లించ లేని పరిస్థితి వుంది. దైనందిన జీవిత వ్యయం ఎక్కువ అవుతున్నది, డి. ఎ.

యివ్వండి అని అడిగితే ప్రభుత్వానికి సేవచేస్తూ, ప్రభుత్వం క్రింద పనిచేస్తున్న సిబ్బందికి కనీసావసరాలు కూడ తీర్చడానికి డబ్బులేదని చెబుతన్న యీ ప్రభుత్వం యీనాడు శాసన సభ్యులకు సంబంధించినంతవరకు జీతాలు, భత్యాలు అదనం చేసుకున్నట్లయితే మనం ప్రజలకు ఏ విధంగా సమాధానం చెప్పగలుగుతామనే విషయం ప్రభుత్వం ఆలోచించినట్లు లేదు. మన యిబ్బందిని మనం గుర్తించ గలిగేస్థితి వచ్చినప్పుడు మనం దేశంలోని ప్రజలదగ్గరనుంచి అనేక రకాల పన్నులు వసూలు చేస్తున్నాము. మన ఆదాయం సుమారు 210 కోట్లవరకు పెరిగింది. ఆంధ్ర ప్రదేశ ఏర్పడినప్పుడు 1957 లో మన సంవత్సర ఆదాయం సుమారు 38 కోట్లు వుంటే ఇప్పటికి దానిని 210 కోట్లవరకు పెంచుకున్నాము 3 కోట్ల 80 లక్షల జనాభా కలిగిన ఆంధ్ర ప్రదేశ్‌లో తలసరి పన్ను కనీసం 55 రు లు వసూలు చేస్తున్నాము. అంత పన్ను వసూలు చేస్తూ గ్రామానికి కావలసిన అవసరాల గురించి మాట్లాడవలసి వస్తే డబ్బులేదని కడుతున్న స్కూలు బిల్డింగులు కట్టినట్లే ఆపేశారు. ఇంతవరకు కట్టిన గోడల ఇటుకలు, రాళ్లు— వాటికి దిక్కూ మొక్కూ లేదు మట్టిరోడ్డు వేసుకోండి, కంకర రోడ్డు ఇస్తామన్నవి అట్లాగే వుండి పిల్లలు, బండ్లు, పశువులు ఆ బురదలో బాధలు పడి దెబ్బతినే పరిస్థితి వస్తోంది. కనీస అవసరాల అన్నిటికీ డబ్బులేదని కారణాలు చెబుతూ మనంతట మనం జీత భత్యాలు పెంచుకోడానికి ప్రయత్నించడం ఎంతవరకు సబబు అనేది తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. ప్రజల అవసరాలు, సిబ్బంది అవసరాలు చూచి మన అవసరాల గురించి ఆలోచించడం ధర్మం. లేకపోతే సరియైన విధానం కాదని మనవిచేస్తూ దీనిని ఉపసంహరించుకోడం మంచిదని మనవి చేస్తున్నాను

శ్రీ జి శివయ్య —అధ్యక్షా, మంత్రిమండలి జీతాలు, ఇతర ఆదాయాలు పెంచుకోడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది, Incidentally also to increas the salaries of theLegislators రాష్ట్రం మొత్తంమీద వేలకొలది ఉద్యోగులను డబ్బు లేదని తీసివేస్తున్నారు.

శ్రీ వెంకటరెడ్డి — వావిలాల గోపాలకృష్ణయ్యగారి మాదిరిగా, మీరు oppose చేస్తున్నారు కాబట్టి ఈ రు, 100 లు State Exchequer యిస్తే బాగుంటుంది.

శ్రీ జి లచ్చన్న —అసెంబ్లీ, ఆదాయం వారు ప్రయివేట్ ప్రాపర్టీ అనుకుంటున్నట్లున్నది, మేము పంచుకుని తింటాము; మీకు ఇష్టం లేకపోతే మాని వేయండి అన్నట్లున్నది.

శ్రీ జి. శివయ్య —చిన్న ఉద్యోగులు చాలీచాలని జీతాలతో అవస్థలు పడుతున్నారు, పందులు నివశించే ప్రాంతాలలో నివశిస్తున్నారు. బంజరు భూములను distribute చేయాలంటే 420 మందిని survey and land records నుంచి తీసివేస్తున్నాం అంటున్నారు. హాస్పిటల్సులో మందులు లేవు, కొత్త

క్లాసు తెరవాలి అంటే నాలుగువేలు కట్టండి అంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో మనం జీతాలు ఎందుకు పెంచుకోవాలో అర్థంకావడంలేదు. ఇది మంచిది కాదని నేను అనుకుంటున్నాను. శాసనసభలో శాసనసభ్యులు పెరవేర్చవలసిన కొన్ని వసతులు మాకు కల్పిస్తే విషయాలన్నీ తెలుసుకొని ప్రజలకు తోడ్పడడానికి వీలున్నది. బ్లాకులలో ఏపులున్నాయి, వాటిని రాష్ట్రం మొత్తంమీద ప్రభుత్వ పను కుకా స్వతంత్రమైన పనులకు ఉపయోగించుకుంటున్నారు. నెలకు 5 రోజులు, అంటే సంవత్సరానికి 60 రోజులు, జీపును లెజిస్లేటరుకు ఇస్తే వారు ప్రజలలో తిరిగి వారి కష్టసుఖాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది, ఇటువంటి facility కల్పించాలని కోరుతున్నాను. మాబోటివారికి నెలకు రూ 25, 30 లు పోస్టలుఛార్జి క్రింద ఖర్చు అవుతున్నాయి. సర్వీస్ స్టాంపులు మాకు ఎందుకు సప్లై చేయకూడదని అడుగుతున్నాను. To correspond with the Government Officials on all public matters. సర్వీస్ స్టాంపులు ఇస్తే కొంచెం సౌకర్యంగా ఉంటుంది. ఒక నియోజకవర్గంనుంచి మేము ఎన్నికై వచ్చినప్పటికీ మేము రాష్ట్రం మొత్తంమీద పరిస్థితులను ఆలోచించి నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్రం అంతా తిరిగినట్లయితే రాష్ట్రప్రజలు కోరికలు, ఇబ్బందులు, అన్నీ తెలుసుకోడానికి అవకాశం ఉంటుంది. అందుకు R. T. C. బస్సులలోను, రైయిన్సులోను పాసులు ఇచ్చినట్లయితే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు పర్యటించి ఏ విషయంలోనైనా సక్రమమైన నిర్ణయాలకు రావడానికి ఎక్కువగా తోడ్పడగలను. ఈ మూడు సౌకర్యాలు కలిగించినట్లయితే ప్రజలకు ఇంకా ఎక్కువగా శాసన సభ్యులు తోడ్పడడానికి అవకాశం ఉన్నది. ఇటువంటి సౌకర్యాలు విషయం ఆలోచించకుండా జీతాలు పెంచాలి అనడం సరియైనది కాదు. మంత్రివర్గానికి ఉన్న సౌకర్యాలు చాలక conveyance క్రొత్తగా కావాలట—అది కూడా with retrospective effect, 6-3-1967 నుంచి కావాలిట. డిప్యూటీ స్పీకర్, డిప్యూటీ చైర్మెన్, లెజిస్లేటర్లు వారికి ఇచ్చే క్రొత్త జీతాలు మాత్రం ఈరోజునుంచి ఇవ్వాలట.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇందులో డిప్యూటీ స్పీకర్‌కు ఏమీ లేదు.

Sri G. Sivayya :— I am subject to correction. మంత్రి మండలికి కొన్ని సౌకర్యాలు retrospective effect గా కల్పించారు. మిగతా వారికి ఈ రోజు నుంచే, I oppose to rally every thing. దానిని withdraw చేసి లెజిస్లేటర్లకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. "If the Minister or the Speaker or the Chairman does not use the Government House, he will be given a House Rent Allowance. Why? వారి స్వంత ఇండ్లలో ఉంటే రూ 600 లు house rent allowance ఎందుకు? We come here to do some social service, టి ఏ, ఇస్తున్నారు; టి. ఏ. ఇచ్చేటప్పుడు conveyance allowance ఎందుకు? మన రాష్ట్ర పరిస్థితులు ఆలోచించినపుడు రాష్ట్ర financial position ఆలోచించినపుడు unemployment పెరుగుతున్నప్పుడు, మాకు పనులు కావడంలేదని ప్రజలు

అంటున్నప్పుడు తిండిలేక నీళ్లులేక, బావులుకూడలేక బాధలు పడుతున్నప్పుడు ఈబిల్లును తేవడం మంచిదికాదని దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఈ బిల్లును oppose చేస్తూ మాట్లాడాలి అనుకుంటున్నాను. ఎన్నికలైనుండి ఇక్కడకు వచ్చినప్పటినుంచి డబ్బులేదు, డబ్బులేదు అనేమాట ఒక్కటే వింటున్నాము. దేనికిహూడా డబ్బులేదు. మరి ఏమిచేయాలి? ప్రజలపై టాక్సువేయాలి. ఏవిధంగానైనా డబ్బురాబట్టాలనే తప్ప మరేమిలేదు. 175 మంది టీచర్లను రిట్రెంచ్ చేసారు, వందలకొలది ఇంజనీర్లను రిట్రెంచ్ చేసారు డాక్టర్లను తీసివేసారు. దినదినం unemployment పెరుగుతోంది. స్కూలు బిల్డింగులు కూలిపోతున్నాయి. పిల్లలమీద పడి చచ్చిపోతారని భయంగా ఉంది, ప్రభుత్వం అట్లాగే నడిపిస్తోంది వారిపిల్లలు కాదుకదా. ఎవరిపిల్లలోకదా ఇటువంటి పరిస్థితులలో ఈబిల్లు ఎందుకుతెచ్చారో ఆశ్చర్యంగా ఉంది, మంత్రులకేమి-ఫ్రీ బంగళా, ఫ్రీ సర్వెంట్సు ఫ్రీ కారు-ఏదో మైలేజికి పెట్రోలు అవుతుంది, వారికి allowances సరిపోవని ఇంకా కావలని అనుకుంటున్నప్పుడు ఆవిషయమే అడిగితే బాగుండేది. అట్లాకాకుండా శాసనసభ్యులను involve చేసి వారికి ఏదో ఇచ్చినట్లు చూపెట్టి ఈబిల్లును నెత్తిమీద రుద్దాలని అనుకుంటున్నారు. నేను చాలాగట్టిగా oppose చేస్తున్నాను ప్రజలకు మేమిచ్చినవాగ్దానమేమిటి? ప్రజలపై tax వేయము అని చెప్పాను. ఇపుడు మన జీతభత్యాలను పెంచుకుంటున్నానన్నమాట ఈబిల్లును return తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తున్నాను. అంతేకాక శాసనసభ్యులకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాను, 120, 130 గ్రామాలనుంచి లక్షన్నర జనాభానుంచి, ప్రతినిధిగా ఎన్నికై వచ్చినపుడు ఆ ప్రజలతో సన్నిహితసంబంధాలు ఉండడానికి అవకాశం కలిగించాలి రు. 250 లు అయినా, రూ. 350 లు అయినా శాసనసభ్యుడు తిరగడానికికాని ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెంచుకోడానికికాని కనీసం దారిఖర్చులకుకూడా సరిపోతాయని నేను అనుకోడంలేదు. ఈరోజున మన శివయ్యగారు, మన రిపబ్లికన్ పార్టీ సభ్యురాలు శ్రీమతి ఈశ్వరీబాయిగారు చాలా గట్టిగా అపోజు చేస్తున్నామన్నారు. కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు అపోజు చేస్తున్నారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. Let them not take their salaries at the enhanced rates. Let them take Rs. 250 and Rs. 16 D.A. (interruption) If they want to take the enhanced rates and still prefer to oppose the Bill, it would be better they resign. Otherwise let them not oppose the Bill, I challenge them on this ground.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు :— ఛాలెంజ్ చేసుకోవడానికి చాలా ముఖ్యమైన విషయాలు! పెద్ద విషయాలు ఉన్నాయి.

శ్రీ జి. లచ్చన్న :— వారు బిల్లు చేస్తున్నారు సంతోషమే. కాని అసలు మేము శాలరీసు యెక్కువ ఇయ్యబడ్డిన్నాము కాబట్టి పుచ్చుకోవద్దని అన్నారు. ప్రయివేటు ప్రాపర్టి చేసుకుందాం అన్నారు. మేము టాక్సు వేయ వద్దు అన్నప్పటికి పన్నులు వేస్తున్నారు.

Sri P. V. Narasimha Rao :—I admit that they have a right to oppose and greater right to take. (Laughter)

శ్రీ జి. లచ్చన్న :—యుక్తి యుక్తంగా చెప్పినంతమాత్రాన కాదు. యథార్థాన్ని యెందుకు ఆలోచించరు ? ఈ రోజు గ్రామాలకు మంచినీటి బావులు త్రవ్వించాలని జి. ఒ. చేసి డబ్బు లేదని త్రవ్వించిన గోతులు అదేమాదిరిగా వుండి పోయినవి. మంత్రిగారు కాదంటారా ?

(Mr. Speaker in the Chair)

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో మాకు నమ్మకం వుంది. ప్రజల ద్వారా మేము ఎన్నుకోబడినాము. ప్రజలకు గొప్ప సేవ చేస్తున్నామని అపోజిషను మెంబర్సు చెబుతుంటారు. కేరళ గవర్నమెంటు వుంది. అది పూర్తిగా కమ్యూనిస్టు చేతిలో వుంది. లెఫ్టు కమ్యూనిస్టులు మరికొన్ని పార్టీలతో చేరి గవర్నమెంటును ఫార్మ్ చేసినది. అక్కడ జీతం 250 నుంచి 350, దిన భత్యం 11 నుంచి 21 వరకు పెంచారు. అది కమ్యూనిస్టు గవర్నమెంటు కాదా? కాంగ్రెసు గవర్నమెంటు మైసూరు గవర్నమెంటు పెంచడంవల్లనే కాంగ్రెసు యిట్లా పెంచిందని అంటున్నారు, కేరళ గవర్నమెంటుకు వుత్తరం వ్రాయలేక పోయినారా, పెంచినది తగ్గించుకోవలసినదని. పంజాబులో గిల్ గవర్నమెంటు వాతావరణం గ్రహించి ప్రజలలో సన్నిహిత సంబంధాలు కలిగి వుండడానికి కనీస సౌకర్యములు అవసరమని దృష్టిలో పెట్టుకుని జీతం 400 చేయడం, దిన భత్యం 25 రూపాయలకు పెంచడం జరిగింది. చుట్టుప్రక్కల అన్ని రాష్ట్రాల శాసన సభలు పెంచినవి. మదరాసు రాష్ట్రం పెంచలేదు ఎందుచేతనంటే అక్కడ జీవన వ్యయం తక్కువగా వుంది కాబట్టి వారు మాత్రం 250 వుంచుకున్నారు. తక్కిన రాష్ట్రాలలో 350 నుంచి 450 వరకు చేయడం జరిగింది. ప్రజలలో సన్నిహిత సంబంధం కలిగి వుండడానికి బస్సులలో గాని రైళ్ళలో గాని వుచిత సౌకర్యం రాష్ట్రం అంతటా తిరగడానికి కలుగచేయ వలసినదిగా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. స్వతంత్రపార్టీ పరిపాలన సాగుతున్న ఒరిస్సాలో 450 రూపాయలు జీతం, ట్రెయినులో తిరగడానికి ఫస్టుక్లాసు పాసులు.

శ్రీ జి. లచ్చన్న :—నిన్న బిజినెసు అడ్వయిజరీ కమిటీలో చెప్పిన అంకెకు గౌరవ సభ్యులు చెప్పిన అంకెకు 100 రూపాయలు తేడా వుంది, అది గ్రాంటు ఇస్తారా ?

Mr. Speaker :— I will get it clarified.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—100 రూపాయలు హెచ్చింపు చేయవద్దని చెప్పినప్పటికి లోపల చాలా సంతోషపడుతున్నారని నాకు బాగా తెలుసును. దీనిని

సవరించబడిన న్యాయములో వున్న విషయం కనుక హృదయపూర్వకంగా ఆమోదించాలని కోరుచున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:-- అధ్యక్షా, వారు వ్యాసంలో ఉన్న విషయాలను బయట పెట్టవలసిన అవసరం గుర్తు చేశారు కనుక బయట పెట్టదలిచాను. ఈ సమస్యపైన పరిశీలనగా సున్నితంగా వున్న అంశాలను ఆందోళనతో వున్నాఫోంతో పెడ్తున్నారు. దీనిని ప్రత్యేక దృష్టితో ఆలోచించవలసిన అవసరం వుంది. శాసనసభ్యులకు 100 రూపాయలు పెంచే సవరణ కూడా వుంది అన్యథా శాసనసభ్యుల మరియు శాసనసభ్యుల యొక్క విధులు యీ దేశంలో ప్రజాస్వామ్య వుద్యమాన్ని నిర్మించడంలో ప్రజాస్వామ్య సంప్రదాయాలను నిలబెట్టడంలో తమ వ్యక్తిధర్మం నిర్వహించడంలో చాలా బాధ్యతలున్నాయి. వారు తమ నియోజకవర్గాలలో రాష్ట్ర వ్యాప్తంగా తమ బాధ్యతలను నిర్వహించాలంటే పర్యటన చేసి పరిశీలనను చేసి ప్రజలతో సంబంధాలు పెట్టుకొని సమస్యలను అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. శాసనసభలో సంవత్సరానికి 70 రోజులు లేక 60 రోజులు మాత్రమే కార్యాలయానికి వెళ్ళి కూర్చోవడం అనే సమస్య కానేకాదు శాసనసభ తరవాత మిగతా సమయంలో తన నియోజకవర్గంలో వున్న గ్రామాలకు పోయి అక్కడ ప్రజలు ఏ పద్ధతిలో జీవిస్తున్నారో వారి కష్టసుఖాలేమిటో అర్థం చేసుకుని గ్రహించి వాటిని గురించి ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పరిపాలన యంత్రాంగం ద్వారా శాసనసభలో ఫోకస్ చేయడానికి బాధ్యత కలిగి వుండాలి. సమాజంలో కట్టుబడిదారి సమాజంలో కొన్ని శక్తులు కలిగి వుండి ప్రతినెల వేల రూపాయలు సంపాదించుకొన వచ్చు. కావలసిన సౌకర్యాలు అనుభవించవచ్చు కుబేరులుగా శెలాసులు కావచ్చు. ఈ సభలో వ్యక్తుల పేర్లు చెప్పడం నా ఉద్దేశ్యం కాదు రాజకీయ జీవితంలోకి పోవడం సరియైనదికాదు తమ కుటుంబ బాధ్యతలు వదులుకొని దేశం కోసం త్యాగం చేసి కాకలుతీరిన వారున్నారు. వారికి జీతం ప్రధానం కాదు కేవలం ఛాలెంజెస్ చేసుకొనవలసిన సమస్య కాదు సమస్యను అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మంత్రులకు వేయిరూపాయలు యిస్తున్నారు కనుక శాసనసభ్యుల సేవకు విలువ కడితే 700 రూపాయలు చాలవు, శాసనసభ్యుల కాలానికి సేవకు విలువ కట్టడానికి వేయి రూపాయలు కూడా చాలవు. ఇది అనరోరియం గాని జీతం కాదు. శాసనసభ్యుడు శాసనసభలోను బయటా చేసి సేవకు కార్యక్రమం నిర్వహణలో చూపించే బాధ్యతకు విలువ కట్టే సమస్య లేదు. అవసరం అని మనవి చేస్తున్నాను.

మేము ఈ కార్యక్రమం నిర్వహించడానికి ఈ ఆనరోరియమ్ అవసరం. పార్లమెంటరీ డెమొక్రసీ వచ్చిన తరువాత శాసనసభ్యుల గౌరవాన్ని రక్షించడానికి, వారి అవసరాలు తీర్చడానికి మంచి వసతులు, సౌకర్యాలు కలుగచేస్తున్నారు. దానివల్ల కొంత కార్యక్రమము సాగుతున్నది. అది సరిపోవడము లేదు ప్రతి నెల ఉండడానికి బస్సుకిరాయిలు ప్రతి 40 రూ. లు చెల్లించుకోవలసి వస్తున్నది ప్రజాస్వామ్య రెడ్డి ప్రభుత్వ ఈ సౌకర్యాలు కలుగచేస్తే ఈ 40, 50 రూ. ల ఖర్చు

[illegible]గుతుంచే మా [illegible] [illegible] తింగి చ్చు. Free Bus passes, Railway passes ఇస్తామని అనుకొన్నాము. అప్పుడు [illegible] జిల్లాయే కాని, గుంటూరు జిల్లావారు ఎక్కడికైనా వెళ్ళి ప్రజల కష్టసుఖాలు తెలుసుకోడానికి అవకాశము వుంటుందని [illegible]. [illegible] నెలకు 4 [illegible] [illegible] తిరగడానికి అవకాశము వుంటుంద[illegible] [illegible] వంటి [illegible] ర్యాలను [illegible] రుతున్నాము. ఇన్ని వందల రూపాయలు [illegible] కాదు అని [illegible] [illegible] డబ్బు [illegible] ప్రిపట్టుకొని [illegible] అలవాటు [illegible] అటువంటి సంప్రదాయము [illegible]. దయచేసి ప్రతి పక్షాన్ని అంతచులకనగా [illegible] [illegible] చేయడము మానుకొంటే బాగుంటుంది. అందువల్ల [illegible] ర్యాలను [illegible] ఆలోచించాలని, డబ్బు ప్రధానము కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ తంగి [illegible] (శ్రీకాకుళం) :—అధ్యక్షా, ఈ బిల్లును ఎవరైతే oppose చేస్తున్నారో వారు [illegible] [illegible] [illegible] [illegible] మిత్రుల నుంచి [illegible] [illegible] [illegible] challenge ని స్వీకరిస్తాము. మేము oppose చేసే అన్ని శాసనాలు మా మీద అపులు [illegible] అంటే [illegible] దీనిని అంగీకరిస్తాము. డబ్బు పుచ్చుకోము. Principles మీద oppose చేస్తున్నప్పుడు పుచ్చుకోవద్దని అనడము [illegible] [illegible]. కొన్నింటికి 1967 మార్చి నుంచి అమలు పరచాలని చెబుతున్నారు శాసనాలు pass చేసేప్పుడు [illegible] broad outlook తో చేయాలి కాని మనకు అనుకూలముగా శాసనాలు చేయడము మంచిది కాదు. ఉన్నత సంప్రదాయాలను నెలకొల్పాలి. ఆ దృష్టితో ప్రభుత్వము ఆలోచన చేయాలి. retrospective effect అనేది ఈ చట్టములో లేకుండా చేయడము ఉచితము. ప్రతిపక్షనాయకులకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత లేక పోవడము [illegible]చనీయము. ముఖ్యమంత్రిగారికి గాని, మంత్రులకు గాని, స్పీకరుగారికి, చైర్మన్‌కు గాని ప్రత్యేక బాధ్యతలున్నవి కనుక ప్రత్యేకముగా అలవెన్సులు ఇవ్వాలనే ఆలోచన చేయడము జరిగింది. శాసన సభ్యులకు కొన్ని బాధ్యతలున్నవి కొంత మేరకు salary ఇస్తున్నారు. ప్రతిపక్షనాయకులు కూడ ఇతర సభ్యులతో పాటు సమానముగా గౌరవించబడుతున్నారు. మంత్రిగారి కంటె వారికి కూడ తక్కువ బాధ్యతలు ఏమీ లేవు. ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని మనము ఇంగ్లండు నుంచి adopt చేసుకొన్నాము. ఆ దేశములో కూడ ప్రతిపక్షనాయకునికి కాబినెట్ మినిష్టరు హోదా యిచ్చి గౌరవించడము వుంది. ఒరిస్సాలో స్వతంత్ర పార్టీ ప్రభుత్వము వచ్చిన తరువాత ప్రతిపక్షనాయకునికి కాబినెట్ మినిష్టరు హోదా యిచ్చి, అలవెన్సులు యిచ్చి గౌరవిస్తున్నారు. ఇక్కడ కూడ ప్రతిపక్షనాయకునికి వున్న బాధ్యతలను దృష్టిలో పెట్టుకొని ఆ హోదాను కల్పించాలని మనవి చేస్తున్నాను. Shadow Cabinet ని form చేయవలసినవారు ప్రతిపక్షనాయకులు. కనుక వారికికూడ అలవెన్సులు యిచ్చి గౌరవించి ప్రభుత్వము గౌరవమును పొందాలని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యములో ప్రతిపక్షము ఎంత బలవత్తరముగా వుంటే [illegible]

ప్రభుత్వ పక్షానికి అంతమంచిది. ప్రభుత్వ పక్షము ప్రతిపక్షాన్ని పెంచడానికి పూనుకోవలసిన అవసరము వున్నది. వీటిని ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకొని పునరాలోచన చేస్తారని అనుకొంటున్నాను

శ్రీ కె రామిరెడ్డి (పోలవరం) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును బలపరుస్తున్నాను అపొజిషన్ వారికి ప్రతి సందర్భంలోను తిట్టడము అలవాటే. కొందరు అపొజిషన్ వారితో సంప్రతించి. వారు కూడా మంచిగా వుంటుందని చెప్పిన తరువాతనే ముఖ్యమంత్రిగారిని పార్టీలో convince చేసిన మీదట, పరిస్థితులు ఇలా వున్నవని చెప్పిన మీదట ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నారు. అపొజిషన్ వారికి ఈ అలవెన్సులు కావలసివుండ కూడ ఈ విధముగా అపోజ్ చేశామని చెప్పుకొనే అవకాశము వున్నది Employees కి పెంచకుండా ఇక్కడే పెంచడము జరుగుతున్నది అని చెప్పుకొనే అవకాశం వుంది. రాజేశ్వరరావుగారు చెప్పారు. మంచిదే ఆ కాల పరిస్థితులు వేరు. ఈ కాల పరిస్థితులు వేరు ప్రతి శాసన సభ్యుడు ఎన్నో గ్రామాలు తిరగవలసిన అవసరము వుంది. ప్రజలతో సన్నిహితసంబంధము వుంచకోవలసిన అవసరము వుంది కొందరు సూచించినట్లు free railway passes, bus passes ఇవ్వడము సమంజసము కాని ఇప్పుడు పెంచుతున్న 100 రూ॥ ల కన్న ఎక్కువ అవుతుందని మనవిచేస్తున్నాను దీనిని salary అనే దానికి బదులు honorarium అని పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను,

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు. – అధ్యక్షా, ప్రస్తుతము ఈ బిల్లును తీసుకురావలసిన అవసరము లేదని భావిస్తున్నాను. మన ఆర్థిక పరిస్థితి సరిగా లేదనేది అందరికి తెలుసు. దీనిని ప్రభుత్వము అనేక సందర్భములలో నొక్కి చెప్పడము జరుగుతున్నది. ఒక వైపున డబ్బు లేదనే కారణముతో 10% cut అని retrenchment ని అమలు జరుపుతున్నాము. ఆ పేరుతో కొంతమంది ఉద్యోగస్థులను బజారులోకి నెట్టడం జరుగుతున్నది. ఇలాంటి సమయములో ఈ బిల్లును తీసుకునిరావడము అన్యాయమని మనవిచేస్తున్నాను. మంత్రులకు, స్పీకరుకు సంబంధించిన housing allowance ని 250 రూ॥ ల నుంచి 600 రూ॥ లకు పెంచారు. శాసన సభ్యుల జీతాలను 250 నుంచి 350 రూ॥ లకు పెంచుతూ సవరణ తీసుకుని వచ్చారు. శాసన సభ్యుల జీతము కొరకు సంవత్సరానికి సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు అని ఇందులో చూపించారు ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పినట్లు దీనికి బదులు సభ్యులు తమ తమ నియోజక వర్గములోను, ఇంకా రాష్ట్రములోను తిరిగి ప్రజల సమస్యలను, అవసరాలను తెలుసుకోవడానికి చెయవలసిన సౌకర్యాలు చేస్తే బాగుంటుంది. శాసన సభ్యులు తమ నియోజక వర్గములో తిరగడానికి ఆయా జిల్లాలలో పంచాయతీరాజ్ సర్వీసులో వున్న జీపులను కనీసము నెలకు 6 రోజుల పాటో వారము రోజుల పాటో సభ్యులకు ఇవ్వడము అట్లాగే రాష్ట్రములో ఇతర ప్రాంతాలలో తిరగడము కొరకు పార్లమెంటు సభ్యులకు వున్నట్లుగా రైల్వే

పాసు, బస్ పాస్‌లు యిచ్చినట్లయితే బాగుంటుంది Hotel లోని సౌకర్యాలను ఈ సందర్భములో ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావలసిన అవసరము వున్నది. అటువంటివి చేయకుండా salaries పెంచినంత మాత్రాన ఉపయోగము లేదు. M. L A quarters లో ఏ చిన్న రిపేరు చేయాలని అన్నా అతీగతీ లేదు. పి. వి. నరసింహారావు గారు quarters ని చూసి వెళ్ళారు Doors Windows విషయము 4 మాసాల క్రితము చూచితే ఇంజనీర్ల దృష్టికి తీసుకుని వస్తామని చెప్పారు. తీసుకొని రావడం జరిగింది. కాని family quarters లో సరియైన సౌకర్యాల విషయములో పోయిన ఎంటిని తిరిగి రిపేరు చేయడానికి పూనుకోక పోవడము చాల ఆశ్చర్యముగా వున్నది. ఇటువంటి విషయంలో కూడా శ్రద్ధ వహించకుండా శాలరీస్ పెంచటం సరైన పద్ధతి కాదు M. L A. అందరకూ family quarters లేవు. వాటిని ఏర్పాటు చేయటానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మంత్రులు 250 రూపాయిల నుండి 500 రూపాయలకు పెంచుకొనే ఈ బిల్లును ఉపసంహరించుకొని కనీసం సభ్యులకు బస్ సౌకర్యం, జీప్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, ఇప్పుడు last లో కొన్ని amendments ఇచ్చారు. వాటిని చూస్తే స్పీకరు, డెప్యూటి స్పీకరు, మంత్రులు వీరికి కన్వేయాన్స్ రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇవ్వటమే గాక దానిని మరికొంత 400 రూపాయలకు పెంచే సవరణ కూడా ఒకటి తెచ్చారు. అంతకంటే అదనంగా యింకా సౌకర్యాలు కల్పించారు. ఇన్‌కంట్యాక్సు మన రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని పెట్టారు. మా అభిప్రాయాలను అధికార పక్షంలోని సభ్యులు సక్రమంగా అర్థం చేసుకోవటం లేదని నేను అనుకొంటున్నాను. ఇప్పుడు అనేకమంది మిత్రులు, లచ్చన్నగారు చెప్పినట్లు రాష్ట్రంలో అనేకమంది అండర్ నరిష్‌మెంట్‌లో తక్కువ జీతాలలో అనేక బాధలు పడుతున్నారు. వేస్ అండ్ మీన్స్ పొజిషన్ చాలా ప్రమాదంగా వుంది. ప్రజలలో వున్న ఒక రకమైన అభిప్రాయాన్ని మనం జాగ్రత్తగా ఆలోచించవలసివుంది. మేము చెప్పేది సరిగా అర్థం చేసుకోండి 50 రూపాయలలో 100 రూపాయలలో పెద్ద తలకిదులు అవుతుందని కాదు ఉద్యోగులను ఒక ప్రక్క రిట్రెంచ్ చేస్తున్నాము జీతాలు ఇవ్వలేకుండా వున్నాము. ఈ సమయంలో మనం పెంచుకోవటం సరైనదేనా అనేది మా విమర్శ. నిజానికి కొన్ని రాష్ట్రాలలో కేరళలో, మహారాష్ట్రలో యింకా కొన్ని ఇతర రాష్ట్రాలలో 400 రూపాయలు శాలరీ ఇస్తున్నమాట వాస్తవమే. కొన్నిచోట్ల రోజుకు 25 రూపాయల వరకు వున్న list నేను చూశాను. వివిధ రాష్ట్రాల్లో మన రాష్ట్రంలో కన్నా ఎక్కువగా వున్న మాట వాస్తవమే. నామట్టుకు నాకు జీతం అనే పద్ధతి సరైన విధానం కాదని అనిపిస్తుంది. కొన్నిచోట్ల ఫిక్స్‌డ్ ఎలవెన్స్ అని గౌరవ వేతనం అని ఇస్తున్నవి వున్నాయి పూర్వం కంటే ఇప్పుడు ఎక్కువగా పని చేయవలసిన అవసరం లేదా అంటే తప్పకుండా వుంది. లక్షాధికార్లు, కార్లు ఉపయోగిస్తున్న వారు వుండవచ్చు. పేదలనుండి వచ్చిన నాలాంటి కార్యకర్తలు చాలా మంది వున్నారు. అటువంటి వారికి

గ్రామాల్లో తను కాన్‌స్టిట్యుయన్సీలో తిర్గటం పెద్ద సమస్య అవుతున్నది. కనుక వారు ఎక్కువగా పని చేయటానికి అవసరమైన ఎమినిటీస్ ఏర్పాటు చేస్తే ప్రజలు కాదనరు. అప్పుడు ప్రజలకు యింకా సన్నిహితంగా దగ్గరగా వెళ్ళటానికి ఎక్కువ అవకాశం వుంటుంది రైల్వేపాస్ ఇవ్వండి. ప్రాజెక్టులు చూడాలంటే. ఏదైనా ఇండస్ట్రీ చూడాలంటే వీలు కల్గటంలేదు. మాకు రైల్వేపాసులు. బస్ పాసులు ఇవ్వండి అని రీజనబుల్‌గా మేము చెబుతున్నాము. పంచాయితి సమితిలో వున్న జీప్స్ — పెట్రోలు కూడా మీరు ఇవ్వవద్దు. మేమే పోసుకొంటాము నెలకు అయిదు రోజులు మా కాన్‌స్టిట్యుయన్సీలో తిరగటానికి ఇవ్వండి దానివల్ల మీకు ఒక్క పైస ఖర్చు కాదు. ఇటువంటివి ఆలోచించటంలో కష్టం ఏమిటి అని అడుగుతున్నాను. టెలిఫోన్ సౌకర్యం కలిగించండి. 100 రూపాయలు పెంచితే చేయవలసిందంతా చేసినట్లుఅవుతుందా ? పోనీ మీరు తీసుకోవటం మానేస్తారా అని అంటున్నారు. అంత చులకనగా, తేలిగా మాట్లాడటం తప్ప దానిలో సీరియస్‌నెస్ లేదని మనవి చేస్తున్నాను. మేము ఒక ఎమెండ్‌మెంట్ పెడుతున్నాము. మీరు అంగీకరించండి ఎమినిటీస్ కావాలని మేము ఎమెండ్‌మెంట్ పెడుతున్నాము. మీరు అంగీకరించండి. మీరు, మేము అందరం మానేద్దాము. మీకు వచ్చిన ఆదాయంలో మీరు ఇచ్చిన లెవీస్ ఎంత మా పార్టీవారు ఇస్తున్న లెవీస్ ఎంత అని పోలిస్తే మీరు ఈ మాటలు అనవలసిన అవసరంలేదు. మాకు వున్న ఆస్తి, మాకు వున్న ఆదాయం సరిపోల్చుకొంటే మా పార్టీకి ప్రజలకోసం పని చేయటానికి మేము ఎక్కువగా లెవీస్ ఇస్తున్నామని గమనించండి. అందువల్ల ఎమినిటీస్ ఫారమ్‌లో ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, దీనిని subjective గా ఆలోచించటం కంటే objective గా ఆలోచించటం చాలా ప్రధానం. Objective లో రెండు భాగాలు శాసనసభ్యులు సేవ చేస్తున్నారు వారు తిరగటానికి సరిపోతున్నదా అనేది సమస్య. శాసనసభ్యులు ప్రజలకు ప్రతినిధులు వారి తరపున ప్రతినిధులుగా వచ్చినప్పుడు వారి రిక్వైర్‌మెంట్స్ పూర్తి చేయకుండా మన రిక్వైర్‌మెంట్ పూర్తి చేసుకోటానికి అధికారం వుంది కనుక చేసుకోవటం కరెక్టా అనేది చాలా సీరియస్ ప్రాబ్లెమ్. ఇక subjective గా చూస్తే శాసనసభ్యులు చేస్తున్న కృషి ఎక్కువ యింది, ఈ నాడు ధరలు పెరిగాయి వారికి ఇబ్బందులు వున్నాయి, వారి ఖర్చులకే కావాల్సి వుంది. నేను కాదనటంలేదు. మనకు అధికారం వుంది కనుక మనం పెంచుకొంటున్నాము. వారికి అధికారం లేదు కనుక ఉద్యోగాలు మానుకొని బజార్లలో తిరుగుతున్నారు. మనం ఇబ్బంది పడుతున్నాము కనుక 100, 150 రూపాయలు పెంచుకోవాలని ఆలోచిస్తున్నాము. వారు మాకు ఏమీ ఇవ్వనక్కర లేదు, మన్న ఉద్యోగాల్లో వుంచండి. ఇంక్రిమెంట్స్ ఇవ్వనక్కర లేదు 8, 10 సంవత్సరాలు సర్వీస్‌లో వున్నాము. వెళ్ళగొడితే ఎక్కడికి పోతాం అని అంటున్నారు. మాకు రిలతులు అవుతుంది, ఆ రిలతులు లేకపోవటంవల్ల

మిమ్మల్ని తీసేస్తున్నాం అంటున్నారు జీతాలు పెరిగితే ఒక ప్రక్క వారికి చెబుతూ మనం 4 జీతాలు తీసికొంటే ప్రజలు ఏమంటారు? మీకు అవసరం లేదా అంటే అది వేరు విషయం. కొందరు ఖర్చులు తగ్గించుకొంటారు. కొందరు స్వైరవిహారం, మిత్రులు ఇష్టంతో ఖర్చు చేయవచ్చు ఎవరి మీదా నేరం వేయటానికి నేను చెప్పటం లేదు. కాని మన యొక్క మేజర్ రెస్పాన్సిబిలిటి ప్రజలు సంతృప్తి పడేటట్లు మనం తీసికోవాలి ముఖ్యమంత్రిగారు ప్రయినేజ్ పెంపు మీద మాట్లాడుతూ public opinion ఇవిపరకే వచ్చిందన్నారు. దానికి రాలేదు, ఒక్కసారి తీసికోండి. వారు ఫరవాలేదు, తీసికోండి అంటే తీసికోవచ్చు. మనం ఎలాగా తీసికొంటాము. పోనీ మీరు మానేస్తారా అని ఎద్దేవా చేయటానికి భంగం చేయటానికి నేను చెప్పటం లేదు. అన్ని వైపులా ఆలోచించండి. మంత్రులకు పెట్రోలు వాటికి 200 రూపాయలు చాలటం లేదు. నిజమే. నేను ఒప్పుకొంటున్నాను. మంత్రులకు 250 రూపాయలు చాల లేదని మనము ఒప్పుకున్నప్పుడు ordinary ఉద్యోగస్థుడికి యిస్తున్నటువంటి డబ్బు వాడికి చాలలేదని కూడా గ్రహించినప్పుడు కదా నిజం అయేది. లేకపోతే అప్పుడు subjective action కదా మనది. objective action లో subjective satifaction వుండడం carrect policy అవుతుందని నా అభిప్రాయం కాని మన ఎంత సేపటికి subjective satisfaction కోసం చూస్తున్నాము. objective satisfaction కోసం చూడక పోతే మనం ప్రజల తరపున వచ్చినటువంటి ప్రాతినిధ్యపు బాధ్యతను కొంత మరిచి పోయినట్లు అవుతుందేమోనని అంటున్నాను. Income tax అనీ అదనీ అంటున్నారు. నేను వాటిని oppose చేయడం లేదని చెబుతున్నాను. Income tax నే మన్నా గవర్నమెంటుకు pay చేయమనండి ఇంకా వాళ్లకు amenities యివ్వండి ఎన్ని యిచ్చినా oppose చేయదలచుకోలేదు. కాని అన్ని amenities కూడాను ఈ వేళ శాసనసభ్యులిచ్చేవి, Parliament సభ్యులకు యిచ్చేవి చూచుకుంటే మనకిచ్చేవి తక్కువే. కనుక అలాగే American Parliament సభ్యులకు వున్నటువంటివి చూస్తే అసలు లెక్క జమ అవుపడదు మనం ఏ మూల వుంటామో. వాళ్లకేమన్నా, ప్రతి Congress member కు ఒక్కొక్కరికి ముగ్గురు గుమాస్తాలు రెండు టైపు మిషిన్లు, ఒక్కొక్క గది ఇవన్నీ వున్నాయి. మనం ఇంత పని చేస్తున్నామా అంటే అదంతా వేరు. వారు చేసేపని అన్నది మాత్రం అది వేరు. ఆ చేసే పని వచ్చేటప్పటికి, పనివుంటే అంతా పని చెయ్యవచ్చు. అదికాదు. అందువల్ల Assembly మెంబర్లను, వాళ్లను గౌరవించవలసి వుంది అన్న దాంట్లో నాకేమీ అనుమానము లేదు. కాని నా point అల్లా ఒక్కటే main point ఏమిటంటే ఊళ్లోకి పోయి మనం జనం ముందు తిరుగుతున్నప్పుడు ఆ జనం యొక్క సమస్యలు గురించి వాళ్లు "ఏమండీ, స్కూళ్లలో ఉద్యోగాలు (ten) 10 per cent తగ్గించారండీ, అందువల్ల ఏమి చేశారంటె, మీరందరూ కూడా ఏమైనా మీ జీతాలలో 10 per cent తగ్గించుకో మన్నారండి. కాదంటె మీ వాళ్ల దగ్గర నంచి రూపాయి చొప్పునో రెండు రూపాయల చొప్పునో వసూలు చేయమ

న్నారండీ ఆ విధంగావసూలు చేసి ఆ 10 per cent cut సరిచేసుకోమన్నారండి" అని చెప్పినప్పుడు, వాళ్ల దగ్గరికి పోయి ఈ మాటమనం చెప్పటము కల్లా, మనం ఏ objective stand అయితే వుంటామో అది ఒకటి మాత్రం serious గా గ్రహించాలని, ఆలోచించాలని నేను అంటున్నాను. మీరు తీసుకోరా? వారు తీసుకోరా? ఎవరు తీసుకోరు? అంతాకూడా opposition అని అకబుద్ధు చెప్తున్నానని అనడం కాదు అది ఒకసారి ఏమన్నా యిక్కడ చేసినతరువాత దానికి అందరికీ బాధ్యత వుంది అంతా తీసుకుంటారా లేదా అనే ప్రశ్న మీరు అడగడం కాదు అది. లేకపోతే ఒక మాట చెప్పవచ్చు తేలిగ్గా. మేమంతా కాంగ్రెస్ సభ్యులం అనీ, ఈవిధంగా అనడం కూడాను సరియైనది కాదు. నేను అంటకే లచ్చన్న గారికి చెప్పాను ఎవరు ఒప్పుకోని పాయింట్లను వాళ్ల చేతే వాగ్దానాలు గా చెప్పించుదాము అని. ఆ విధంగా చెప్పించుదామంటె అదేమైనా ఒప్పుకుంటారా అంటే అవి ఒప్పుకోరు మేము శాసనం వదన్నాము. అని అంటే అదొకటి మేము సిద్ధన్నాము కనుక మాకు సంబంధించినటువంటి ఓటర్లకు ఎవరికీ ఆ శాసనం అమలు జరపవద్దు, మాకు సంబంధించినటువంటి ఓటరులకు అది అమలు జరపండి అంటే, డబ్బు తీసుకోడానికి వచ్చేటప్పటికి మీరు ఈ మాట చెప్తున్నారు తక్కిన అన్నింటికీ అదే చెప్తాము ఒప్పుకుంటారా? అది కాదు. ఒక Act ను చేసినప్పుడు దానిని బట్టి ఎవరికి facilities వుంటే వాళ్లు ఎంతవరకు తీసుకోగలుగుతారో, ఎంత voluntary గా cut యిచ్చుకుంటారో అట్లాంటివన్నీ కూడా ఎవరంతట వాళ్లు చూసుకుంటారు, It is left to them అందువల్ల వాళ్ళను ఎక్సేవు చేయడంకాని, యిది మీరు తీసుకున్నారని; మీరంతా అతి ఆదుర్దాతోటి అతి కోరికతోటి, అతి దురాశతోటి మీరు తీసుకోడానికి ప్రయత్నించారనీ, అతి ఎక్సెస్‌గా, మీరు వద్దనికూడా మీరూ తీసుకుంటానికి ప్రయత్నించారనీ ఈ రెండు మాటలూ చెప్పడం మాత్రం ఏంతమాత్రం balanced thinking కాదు అని నేను చెప్తున్నాను అందువల్ల నేను మనవి చేసేది; దీనిని ఉపసంహరించుకొంటే చాలా బాగుంటుందనీ, మన objective reality యిక్కడ కూడా మనము చూశామని, కానీ మనకు అధికారం వుంది కనుక చేసుకుంటామంటారా, ఎవరికి కావలసినంత వరకు, ఎవరి voluntary cut తోటివారంతా కూడా తీసుకుంటారు కాని చివాట్లు మాత్రం అందరమూ కూడా సమానంగా పంచుకుంటున్నమన్నా మాట అని చెప్తున్నాను

శ్రీ జి వి అప్పారావు (జామి) :—శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు భక్తజన రంజకులు, ఆశ్రిత జనపోషకులు. ఇప్పుడు ఈ బిల్లును బట్టి చూస్తుంటే ఆయన చాలా ఒక పక్షంగా ఉదారం కనపరచారని చెప్పేసి అనుకోవాలి. కాని ఈ సందర్భంలో మాకు 1951 లో మద్రాసులో జరిగిన ఒక విషయం గుర్తుకు వచ్చింది. మద్రాసులో ఒక ఖరాణా మంత్రిగారి వద్దకు వెళ్ళి ఒక విషయాన్ని మనవి చేశాను. ఆయన ఒక్కసారిగా ఆశ్చర్య చకితులై పోయివారు ఏమండీ అట్లా ఊరుకున్నారు, ఏవిషయం చెప్పారు కారు అని అంటే ఆయన ఒకమాట చెప్పారు, ఏమి చెప్పమంటావు అప్పారావూ, కొండంత రెడ్డి చెయ్యి పట్టుకుంటే

ఊఁ అందునా, ఊఁ ఊఁ అందునా అని ఆలోచిస్తున్నాను అన్నారు. ఇప్పుడు ఈ వ్యవహారంలో దీనిని ఏమిచెప్పాలో సమితుల్యంలో చాలా ఆలోచనీయంగా వుంది. అటుచూస్తే సంక్షోభంలో వున్నటువంటి ప్రజలు, యిటుచూస్తే పైకలు అటు చూస్తే ఆర్థిక సంక్షోభం యిటుచూస్తే వసంతోత్సవం. ఈ సందర్భంలో యింకా చెప్తామా అని ఆలోచిస్తుంటే ఒక విషయం జ్ఞాపకం వస్తుంది. అది ప్రజల దృష్టికి తీసుకురావాలి. వెనకటికి ప్రభువులే చారులని, భోజరాజు మహారాజు. ఆయన ప్రచ్ఛన్న వేషంలో తన తాలూకు రాజ్యంలో వున్నటువంటి పరిస్థితులను, పరిపాలనా విధానాన్ని తెల్సుకోవాలని ఆయన ఒక గృహస్థు యింటికి వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అక్కడ ఆ గృహస్థుతో మాట్లాడుతుంటే తటాలమే గృహిణి వచ్చి ఆ గృహస్థును వడుస్తూ పట్టుకుంది: కౌగలించుకుంది. ఏమిటబ్బ దేనికి వణుకుతున్నది అని అడిగితే పెరట్లో కాకి అరుస్తున్నది అని భయంగా వుందని చెప్పేసి యజమానిని పట్టుకంది. యజమానిని పట్టుకునే సరికి చక్రవర్తి ఆశ్చర్యచకితుడై పోయినాడు. అయ్యయ్యో నా రాజ్యంలో యింత భీరులు వున్నారా? కాకి అరుపుకే భయపడి పోయేటటువంటి మనుష్యులున్నారా అని బాధపడ్డారు. దానిపైన ఆయన దర్బారులోకి వెళ్ళి ఆయన తాలూకు అనుచరులను, సహచరులను రావించి ఈ సమస్యను యిచ్చాడు. ఇస్తే అందులో వున్నటువంటి మహాపండితుడు ఒకాయన లేచి ఆ ఇంటికి రాత్రి 12 గంటలకు వెళ్ళి చూడమన్నారు. ఆయన అట్లాగే ప్రచ్ఛన్న వేషంతోటే ఆ యింటికి వచ్చివున్నాడు. ఆ ఇంటిలో ఉండే అదే గృహిణి రాత్రి 12 గంటలకు, మధ్యాహ్నం ఒంటిగంటకు కాకి అరిస్తే భయపడి పోయినటువంటి గృహిణి రాత్రి 12 గంటలకు ఊరిబయటకు వెళ్ళిపోయింది. ఆమె వెంటపడ్డాడు భోజరాజు. చిన్నగా ఆమె గొడారి యింటికి వెళ్ళింది. గొడారి ఇంటిలో వున్నటువంటి మాంసాన్ని తీసుకొని వెళ్ళిపోయి, ఆ యిద్దరూ యమునానది ఒడ్డుకు వెళ్ళిపోయినారు. ఆ యమునానది ఒడ్డున వున్నటువంటి తెప్పను వేసుకున్నారు. ఆ తెప్పలో మాంసాన్ని పెట్టుకున్నారు. ఆ తెప్పలో వచ్చిన ఒక్కొక్క మొసలి నోట్లో ఒక్కొక్క మాంసం ముక్క వడేస్తూ అవతలి ఒడ్డుకు వెళ్ళిపోయి, తెల్లవారేసరికల్లా మళ్ళీ యింటికివచ్చి పడుకున్నది. అట్లా వుంది చూస్తుంటే. మంత్రుల తాలూకు జీతాలను, వారి T A. తదితర విలాసాలు ఒక ప్రక్క పెంచుకుంటూ ఇప్పుడు శాసనసభలో సభ్యులు ఏమైనా అంటారనే భయంతోటి ఏమైనా చెప్పాలేమో, దీనిని గురించి ప్రజలకు సమాధానము చెప్పవలసివచ్చినప్పుడు మరేమి చేయుమంటారు. శాసనసభ్యులే యీ రకంగా పెట్టారు, వారు పెట్టిన తరువాత దీనిని మేము పెంచింపక తప్పదని చెప్పేసి, చెప్పుకోవాలనే ఉద్దేశ్యమే కాని, ఒకటిమాత్రం యుక్తం, న్యాయం. వారు మంత్రులుగా ఉండి, ఆదర్శప్రియులుగా వుంటే తప్పనిసరిగా దేశంలో ఈనాడు ఆర్థిక సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని కనీసం వారైనా సరే ఆదర్శప్రాయంగా సరే శాసనసభలో సభ్యులకు మేము చేసినప్పటికిని, మేము మాత్రం తీసుకోనమని చెప్పివుంటే చాలా బాగుండునేమోనని చెప్పేసి వేస్తు

ఆలోచిస్తున్నాను ఇంక ప్రతిపక్ష సభ్యులు వదలుకుంటే చాలా సమంజసం, యుక్తం, న్యాయం, ధర్మము అని చెప్పి కొంతమంది అధికారపక్ష సభ్యులు సూచించారు. అది న్యాయమా? వారు ఆ రకంగా శాసనం తయారుచేసి యివ్వమంటే మాకెంతమాత్రం అభ్యంతరం లేదు. శాసనసభలో మన్నిమలొకర్ని విడదీసి వారే తీసుకోవడం ఏమిటి? ఇతర్రా వున్నటువంటి privilege motions మొదలైనటువంటివి, అవీయివి ఏరకంగా స్వపక్షానికి వేరు, ప్రతిపక్షానికి వేరు, అని ఈ రకంగా ఎట్లాగైతే విభజించుకుంటున్నారో, ఇతర సౌకర్యాలను, ఆరకంగానే ఇవన్నీకూడా ప్రతిపక్షసభ్యులకెంతమాత్రంకూడా ఈ బిల్లు వర్తించదని బిల్లు తెచ్చేలావుంటే అది మాకంతే చాలు. కాని అది ఆరకంగా

ఒక గౌరవ సభ్యుడు :—ఆసౌకర్యాలు privilages మొదలైనటువంటి సౌకర్యాలు ఎక్కువ ప్రతిపక్షానికే వున్నాయండి ఆసౌకర్యాలు అవన్ని కూడా మా కేమీ ఎక్కువలేవండి

* శ్రీ జి. బి. అప్పారావు :—ఇంకా ఆ సౌకర్యాలేమీ తమదాకా రాలేదేమో బహుశః అందుచేత నేను మనవి చేసేదేమిటంటే, ఈ సందర్భంలో, ముఖ్యంగా అటు దైన్యావస్థలో నికృష్టపరిస్థితులలో కృశించి పోయి, కుమిలిపోయేటటువంటి పేద ప్రజానీకంతాలూకు బిడ్డలు, పనిచేస్తున్నటువంటి చిన్నచిన్న ఉద్యోగులను తొలగించాము. ఆఖరుకు చప్రాసీలతో సహా తొలగించాము, night watchers తో సహా వారిని తొలగించాము. Peons తో సహా తొలగించాము. వారికి ఒక పైసా అడిగితే మనదగ్గర లేదంటున్నాము. ఈ సంద్భంలో మనం ఈ రకంగా చేయడం ఇదేమిన్యాయమో లేదంటే మరొక రకంగా ప్రజలు దీనిని ఊహించుకోవలసివస్తుందో అనేది ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఆ రకంగా ఒకప్పుడు ప్రజలలో వున్న యిటువంటి సంక్షోభాన్ని తగ్గించడానికైనా సరే కనీసం మంత్రులు త్యాగం చేయడం చాలా మంచిదని కూడా నేను మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వెంకటరామ నాయుడు :—అధ్యక్షా, ఈ బిల్లు ప్రస్తుత సమయంలో తీసుకురావలసినటువంటిది కాదు. ఇప్పుడే మనకు యిస్తున్నటువంటి గౌరవ వేతనాలు చాలా హెచ్చుగా వున్నవని నేను భావిస్తున్నాను. అట్లాంటి సమయంలో ఉద్యోగులను తొలగించే సమయంలో ఈ బిల్లును ప్రవేశ పెడుతున్నారు. కాబట్టి నేను ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. తరువాత శాసన సభ్యులకు ఈ నాడు వేతనాలను పెంచినారు అనిచెప్తె Panchayati samithi President లు కూడా వారి వేతనాలను హెచ్చు చేయుమని అడగవచ్చు. అలాంటి సందర్భంలో ఇప్పుడు మనం హెచ్చిస్తున్నటువంటి డబ్బు వారికి కూడా హెచ్చిస్తే 5 లక్షలో, 10 లక్షలో 15 లక్షల వరకో పెరుగుతుంది ఈ డబ్బు వుంటే మనం యిప్పుడు యింటికి పంపిస్తున్న ఉద్యోగులను పరిరక్షించడానికి ఎంతో అవసరంగా వుంటుంది కదా! కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. సాంబిరెడ్డి (ఆలూరు) :—అధ్యక్షా, ఈ బిల్లులో మెంబర్సు పరిస్థితి చూస్తూ ఉంటే, హోదా ఎక్కువ, ఆదాయము తక్కువగా కన్పడుతుంది. దానికి గాను నేను చెప్పేది ఏమిటంటే ఏదో ఒక స్థిరమైనట్లుగా వంద రూపాయలు కాకుండా ఇస్తే అయిదు వందల రూపాయలు ఇవ్వడమో లేకపోతే 250 రూపాయలు continue చేయడమో మంచిదని నా ఉద్దేశము. కాకపోతే ఒక slab system ఏర్పాటు చేసినా మంచిది. ఎట్లా అంటే పెండ్లి కాని వాళ్ళకు ఒక జీతము, పెండ్లి అయి పిల్లలు లేని వాళ్ళకు ఒక జీతము, పిల్లలు ఉండే వాళ్లకు ఒక జీతము ఇస్తే బాగుంటుంది.

తరువాత amenities గురించి చెప్పారు. ఇంకా కొన్ని చేస్తే బాగుంటుందని నా ఉద్దేశము. మనము పిలిచినంత వరకు British Parliamentary సాంప్రదాయాన్ని అనుసరిస్తున్నాము అక్కడ మామూలుగా పార్లమెంటు procedure జరిగేటప్పుడు, ఒక bar ఉంటుందని వింటున్నాము. మామూలుగా చర్చిల్ Bar లో నుంచి వచ్చినప్పుడు చాలా గొప్ప ఉపన్యాసాలు చేశాడని. అందువల్ల మనకు కూడా ఒక Bar ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అది వీలు లేని పక్షములో మనకు Excise Collector అక్కడ smuggled liquor అమ్ముతూ ఉంటాడు. సలీసు ధరలకు. ఆయనను ఎప్పుడు పోయి అడిగినా, ఏమయ్యా వచ్చిన liquor అంతా యీ మంత్రులకే సరిపోతుంది అంటాడు. అందువల్ల ఆ వచ్చిన liquor లో మాకు కూడా quota ఏర్పాటుచేస్తే బాగుంటుందని చెప్పుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ టి. సి రాజన్ :—అధ్యక్షా, ఈ Salaries Bill గురించి ఇరువైపులా మాట్లాడేది చూస్తే మనపరిస్థితిని మనము మరచి పోయి ఇక్కడ ఈబిల్లు పైన చర్చిస్తున్నామా అనే అనుమానం వస్తున్నది. ఒక్కొక్క శాసన సభ్యునికి ఇచ్చే జీతము పెంపకం పైన మన దృష్టినంతా కేంద్రీకరిస్తున్నాము గాని ఇక్కడ వచ్చే హెచ్చింపు జీతము వలన మనము ప్రజలకు ఎంత దూరము అవుతున్నాము అనేది మరచిపోతున్నాము అనే అనుమానము వస్తున్నది. ప్రతిఒక్కరికి జీతము, ఆదాయము ఎక్కువ కావలసిందే, కాదనను. కాని మనలను ఇక్కడ పంపిన వారు ఎందుకు పంపినారంటె, మన శ్రేయస్సు కోసం ప్రజల డబ్బును ఇక్కడ వినియోగిస్తాము అనుకొని వాళ్లు పంపలేదు. వాళ్ళ డబ్బును మనం భద్రపరుస్తాము వాళ్ళ శ్రేయస్సును మనము ఎక్కువగా అభిలషిస్తాము వారికోసం మనము ఆలోచనలు చేస్తాము, వారికోసం మనము చర్చలు జరుపుతామనే ఉద్దేశముతోటి మనలను ఎన్నికలలో పంపించారు. ఆ ఉద్దేశాన్ని మనము మరచిపోయి ఈరోజు మనలను గురించే ఎక్కువగా ఆలోచనలు చేసేపద్ధతిలో నడిచాము అంటె రేపు తిరిగి మనము నియోజక వర్గములో పోయినప్పుడు, మనము ప్రజలకు ఎంత దూరంగా ఉంటాము అనేది కూడా దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, ఈ బిల్లుకు ఏ శాసన సభ్యుడు కూడా సమర్థించలేడు. ప్రభుత్వ శాసనసభ్యులుగాని, ప్రతిపక్ష శాసన సభ్యులు గాని, పిల్లకు కాపించవలసిన స్థాలు, తల్లి ప్రాగడం

మొదలు పెడితే, ఆ తల్లి దగ్గర ఆ పిల్ల ఏ విధంగా పెరుగుతుంది అనేది మనము కాస్త ఆలోచించవలసి యున్నది ఇంతమంది పేద ప్రజలకు పాటుపడేవారని. 70 వేల మంది voters మనలను ఎన్నుకొని ఇక్కడికి పంపిస్తే వారి శ్రేయస్సు మరచి పోయి మా జీతాలు పెంచాలని మనం ఇక్కడ ఆదుర్దాగా మాట్లాడు కొంటూ ఉంటె, మీకోసం చేసిన సేవ ఇది అని చెప్పుకోడానికి మనకు ఎక్కడ ధైర్యం ఉంటుందని ప్రశ్నిస్తున్నాను. డబ్బు కావాల అనేది ప్రధానం అయితే రాజకీయాలకు రావలసిన అవసరం లేదు త్యాగము పైననే ఈ రాజకీయము ఆధారపడిందని మన శాస్త్రాలు అన్నీ చెప్పుతున్నాయి ప్రజలకు సేవ చేయ డం కోసం ఈ రాజకీయాలు గాని మన కోసం సేవ చేసుకోవాలి అనుకొంటె వ్యాపార రంగము ఉన్నది Industries ఉన్నాయి. ఉద్యోగాలు ఉన్నాయి. ఎన్నో రకాలుగా సంపాదించుకోవచ్చు. కాని ఈ రాజకీయ రంగము మాత్రం, కష్టాలలో ఉన్నవారికి, నోరు లేని వారికి, పేదలకు మేము సేవ చేస్తాము అని చెప్పి ఆ రోజు plat form పైన చెప్పుకొని వచ్చి ఈ రోజు మా జీతాలు చాలడం లేదు. మా జీతాలు పెంచాలి అని అనేదానికి ముందు వారికి ఏ మాత్రమైన ఇసుమంతైన మేలు కలుగ జేశామా ఈ శాసనసభలో అనేది మనము ఆలోచించు కోవాలి అసెంబ్లీ session కాకుండా ఈ ఎన్నికలు తరువాత జరిగిన session కాకుండా, అంతకు ముందు జరిగిన ఎన్నికలు అప్పటి నుంచి కూడా ఇంత వరకు పెంపకం చేసుకొంటూ దాదాపు 100 percent పెరిగిందని అనిపిస్తు ది. ప్రజలయొక్క సౌకర్యాలు ఎంతవరకు పెంచినాము అని పరిశీలించుకొని వారి యొక్క సౌకర్యాలు పెంచిన తరువాత గాని, మన సౌకర్యాలను గురించి ఆలోచించడానికి మనకు అర్హత లేదు. కాబట్టి వాళ్లను మరచిపోయి, వాళ్ల పైన పన్ను వేస్తూ నా విషయం గురించి నేను ఆలోచించడ నికి సిద్ధంగా లేను కాబట్టి ఈ బిల్లును నేను సమర్థించడానికి లేను. దీని ఉపసంహ రించుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ సి వి కె. రావు :—అధ్యక్షా, నా జీవితము ఎట్లాగు ఉన్నది అనే టట్లయితే, ఈ ప్రభుత్వానికి ఈ మంత్రివర్యులకు ఆగ్రహం వచ్చినా మనుగడ కష్టంగానే ఉన్నది. వారికి ప్రేమ వచ్చినకూడా దుర్లభంగానే ఉన్నది మా జీవితం. ఏ దుచేతనంటే అపారమైన ప్రేమతో ఇక్కడ జీతాలు పెంచాలని చూస్తున్నారు. అది వారి తత్వము. నిజంగా డబ్బుమీదే పదవులు ఆధార పడినాయా. డబ్బుమీదే హోదాలు ఆధారపడినటువంటి ఈ రాజ్యములో మేము ప్రజల తరఫున ఇక్కడ ప్రతినిధులుగా వచ్చినప్పుడు ఆ డబ్బుకు మమ్మలనుకూడా ఇక్కడ దాసులను చేయాలని ప్రయత్నం చేస్తున్నారా లేక అది అపారమైనటు వంటి ప్రేమతో, మేము తినడానికి తిండిలేక ఈ పనులతో బాధలకు లొంగిపోయి ప్రజాసేవలో నిమగ్నులై ఉండడంచేత ఈ డబ్బు కలుగజేసేటట్లయితే కొంత ఎక్కువ సేవ చేస్తాము అనేటటువంటి ప్రేమనా అని నేను అడుగుతున్నాను నేను భగవంతుని ప్రార్థించేది ఈ ప్రేమనుంచి మేము రక్షించబడుదుముగాక యని. ఇది తప్పు నేను చెప్పేదేమీలేదు. నిజంగా ఈ శాసనసభలో మేము 1½ సంవత్స

రముఅనుంచి కోరుతున్నటువంటి ఈ ప్రజలయొక్క సమస్యలు పరిష్కరించవలసిందని ఎలుగెత్తి చాటుతూ ఉన్నాము. ప్రజలయొక్క సమస్యలు పరిష్కరించడం అనేది ఉన్నట్లయితే అనేక మైనటువంటి ఇబ్బందులు. అనేక మైనటువంటి సమస్యలు ఉన్నాయి. పరిష్కరించవలసివి. ప్రజలు మనలను ఎన్నుకొన్నారు. ఎన్నుకొనిన తరువాత, ప్రభుత్వం అయితే కష్టములలో ఉన్నారో ఆ ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికి, మీరు ధనవంతులలో ఉన్నారు మీరు పదోదాలు లభిస్తున్నది. మీకు అధికారాలు ఉన్నాయి, సర్వసౌకర్యాలు ఉన్నాయి. గానివి ఉపయోగించుకొని ప్రజల సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాను. అది లేకుండా దానికి పాడైనటువంటివాళ్లు, మమ్ములనుకూడా పాడుచేయాలనేటువంటి దృక్పథంతో ఉన్నారు. ఇది మంచిదికాదు అని హెచ్చరించవలసి యుంటుంది. నిజంగా డబ్బులేనివాళ్ళు చాలామంది సభ్యులు ఉండవచ్చు. అయితే ఈనాడు మా తరపున చాలామంది ధనవంతులు ఉన్నారు. కాని ఈనాడు శాసనసభలోనికి వచ్చేది జీతముకొరకు కాదు. మన సదుపాయాలకొరకు కాదు. మీ ప్రేమ సంపాదించుకోడానికి కాదు. కాని ప్రజల హక్కులకొరకు పోరాడడానికోసం వచ్చాము. ఆ విషయంలో అతి సౌమ్యంగా democratic system లో మేము ఎలుగెత్తి పాడేటప్పుడు, నిరుద్యోగము పెంచేశారు, కరువుకాటకాలు ఎక్కువ అయిపోయినాయి. అతి సున్నితంగా తడిగుడ్డతో గొంతులు కోసేటటువంటి విధానాలు ఇక్కడ ఉన్నాయి. దానిని పరిష్కరించండి. దానిని గురించి ఎక్కువ అధికారాలు బలాన్ని చూపించండి, మేము అనుసరిస్తాము. కాని కొంతమంది అనవచ్చును, ప్రజల మధ్య ప్రచారానికి ఈ జీతాలు గురించి మీరు ఈ విధంగా అంటున్నారని. కాదు అది ఖచ్చితంగా చెప్పదలచుకొన్నాము. ఎందువల్లనంటె, మా ఆస్తి పాస్తులంతా దేశమే, దేశమే మా యొక్క సౌకర్యము. అటువంటి దేశంలో, అదికూడా ఈ 5 సంవత్సరములకొరకు ఇక్కడికి ప్రత్యేకంగా వచ్చాముగాని వృద్ధాప్యం వరకు ఇక్కడ ఉంటామని గాని కొన్ని సంవత్సరాలనిగాని కాదు. ఈ 5 సంవత్సరాలలో ఆదర్శవంతంగా పని చేశామని అనిపించుకోవాలనేగాని ఈ విధంగా అపఖ్యాతిపాలు కావడానికి కాదు. మంచి పనిచేసినప్పుడు మీకు ఖ్యాతి ఉంటుంది. కొంత మీ అపఖ్యాతిని పంచుకోడానికి గాను వంద రూపాయలకు మమ్ములను కొనదలచుకొన్నారు. కాబట్టి మిమ్ములను హెచ్చరించవలసి యుంటుంది. మొట్టమొదట మీరు శాసనం తీసుకురాండి, ఇన్ని ఎకరాలుఉన్న వాళ్లను తీసివేయాలని. మేము బలపరుస్తాము, మేము హర్షిస్తాము. అంతేగాని ఈనాడు ఈ పద్ధతులలో తీసుకువచ్చి మీరు అపఖ్యాతి కావడం మంచిదికాదు అని ఈ బిల్లు తెచ్చినటువంటి ముఖ్యమంత్రిగారిని హెచ్చరిస్తున్నాను.

శ్రీ డి. వెంకయ్య (మధిర) :—అధ్యక్షా, దీనిని Salary Bill అంటున్నారు. మొట్టమొదట దీనిని salary bill అనేదానికి నేను వ్యతిరేకిస్తున్నాను. మనకు ఇచ్చేది గౌరవ వేతనము అని నేను ఇంతవరకు అనుకొంటున్నాను. ఈ గౌరవ వేతనమును వంద రూపాయలు పెంచాలని ఇప్పుడు ప్రభుత్వము అన్నారు, కాని

ఈ శాసన సభ్యులకు ఉండే గౌరవం మాత్రం పోయింది గాని వేతనం పెంచేదానికి మాత్రం ప్రభుత్వము పూనుకొన్నది. నిజంగా శాసన సభ్యులకు గౌరవం ఉందా అని నేను ఈనాడు ప్రశ్నిస్తున్నాను. 70, 80 వేల ప్రజల తరఫున ప్రతినిధులుగా మనము ఇక్కడ వస్తున్నాము ప్రజా సమస్యలను అర్థం చేసుకొని గ్రామాలలో పర్యటించి వాటిని ప్రభుత్వ అధికారులముందు, మంత్రులముందు పెట్టినప్పుడు, వాటిని మాత్రం నిర్లక్ష్యం చేస్తే, దానికి సమాధానాలు ఇవ్వకుండా, కనీసం D. O. letter వ్రాస్తే, దానికి replies కూడా ఇవ్వకుండా, ఇప్పుడు మాకు ఏదో వంద రూపాయలు పెంచాలని పూనుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉన్నది. నేను ఈ వంద రూపాయలు పెంపకం అనే దానిని వ్యతిరేకించడమే కాకుండా ఇంకా కొన్ని ముఖ్యమైనవి ప్రభుత్వానికి సూచించదలచుకొన్నాను. అదేమిటంటే మేము ఇక్కడి శాసన సభ్యులుగా ఎన్నికైన తరువాత మా నియోజక వర్గములో పర్యటించి ముందు అక్కడ ఉన్నటువంటి ప్రజా సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వానికి నివేదించవలసిన బాధ్యత ఉన్నది. కాబట్టి నేను ఒక సూచన ప్రభుత్వానికి చేయదలచుకొన్నాను. సభ్యులు పర్యటించే దానికి ఒక సౌకర్యం కలుగజేయాలి-దానికి ఒక్కదానికి మాత్రమే మేము ఆమోదిస్తున్నాము. నెలకు వారం రోజులు మా నియోజక వర్గాల్లో పర్యటించడానికిగాను అక్కడ సమితి జీప్ మాకు యిచ్చే అవకాశం కలిగించాలి. గవర్నమెంటు రేటు ప్రకారం దానికి యివ్వడానికి సిద్ధముగా ఉన్నామని, యీ ఒక్క సూచన ప్రభుత్వానికి చేస్తూ, యీ జీతాలనేవి యీ పరిస్థితులలో పెంచడం మంచిది కాదని దీనికి వ్యతిరేకిస్తూ, విరమిస్తూన్నాను.

(శ్రీ) యం. పరాంకశం (ఉనుకూరు) :—అధ్యక్షా, మన రాష్ట్రం విపరీతమైన ఆర్థిక దుస్థితిలోవున్న యీ సమయంలో మంత్రుల జీతాలు, శాసన సభ్యుల జీతాలు, వసతులు, పెంచుకొనుటకు తెచ్చిన యీ బిల్లు చూస్తే ప్రజలు ప్రభుత్వం తాలూకు నిజస్వరూపం దీనివల్ల బయట పడుతోందని అర్థం చేసుకొన్నారు. ఈ బిలు ప్యాస్ చేస్తే రాష్ట్ర ప్రజలు క్షమించరని నా అభిప్రాయం ఇది 'మాకు ఆయుష్షు మాకు భాగ్యం' అన్నట్లుగా కేవలం స్వార్థపరత్వంతో కూడి ఉన్నది. ప్రభుత్వ చిన్న ఉద్యోగులకు చివరకు Dearness Allowance పెంచాలంటే పెంచినది కూడ యివ్వడానికి డబ్బులేదనే సమయంలో మంత్రుల శాసన సభ్యుల సౌకర్యాలు పెంచుకొనుటకు ఒక్కపైసా అదనంగా వెచ్చించడం వెర్రితనమే అవుతుంది ప్రభుత్వ పక్షంలోని సభ్యులు చెబుతున్నారు కాస్త జీతం పెరిగితే ప్రజాసేవ చేయడానికి ఎక్కువ వీలుంటుందన్నారు. కాని ప్రజాసేవ అనేది డబ్బుతో కొనేది కాదని గ్రహించాలి ఈ విధంగా ఏ మాత్రం పెంచినా ప్రజలు క్షమించరు సరికదా శాసనసభా మర్యాదను కాపాడుకొనుటకైనా దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎం. వెంకటనారాయణ (పలూరు) —అధ్యక్షా! ఈబిల్లును చాలా తీవ్రంగా, గట్టిగా బలపరుస్తూ ప్రతి పక్షాలు ప్రజల పట్ల మొసలికన్నీరు కార్చే

స్తున్నారని, అదిఅంతా కాని పోనుందేమో అవంపి అని వారికి నాసలహా! సి. వి. కె. రావుగారు చెబుతారు రూ. 100 పెంచి నసాన్నలను కొంటాం అన్నారు. అట్లాఅమ్ముడు పోవద్దని వారికి చెబుతున్నాను మేము చెప్పేది యీ రూ.100లు మానుకుంటే వచ్చే, అయిదేళ్ళలో మీరు యీ ప్రభుత్వమే రావచ్చు! లేదా ఆ రు 250లు కూడా మానేస్తే మొత్తం ఇండియా అంత రావచ్చు! ఆలోచించుకోండి chance ! (నవ్వులు)

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా! ఏమిటీ అదంతా? అమ్ముడు పోవడమేమిటి?

మిస్టర్ స్పీకర్ :—వారిని చెప్పనివ్వండి. మీరు ఎన్నిచెప్పినా వారు విన్నారు కాదా.

శ్రీ ఎం. వెంకటనారాయణ —ఎవరైనా యేమయినా, వారయినా ప్రజల మీద బ్రతికేవారమే. ప్రజల దయా దాక్షిణ్యాల మీద, వోట్లమీద వస్తున్నాం. రు 100లకు అమ్ముడు పోవద్దని వారు చెప్పిందే జ్ఞాపకం చేస్తున్నాను. ఈ జీతాలు పెంచినందువల్ల మేము ప్రజలకు దూరమై పోతామంటున్నారుగదా? వారి జీతాలు చూచుకోమనండి కేరళలో పెంచేశారు? జీతాలు తగ్గించుకొంటామని T A లు పెంచుకొన్నారు. జీతాలు పెంచుకొన్నారు. (interruptions)

Sri K. Govinda Rao :—What in all that, Sir ?

Mr. Speaker : -Please hear him, don t interrupt. మీరు ఏదో చెప్పారు. వారు చెబుతున్నారు Take it in a good spirit. మీరు చెబుతూ 'గొంతులు కోస్తున్నారు, ఏదో చేస్తున్నారు' అన్నప్పుడు వారేమయినా మాట్లాడారా?

శ్రీ ఎం. వెంకటనారాయణ :—ఈ వంద రూపాయలు వద్దని వారి కోర్కెలు చాలా చెప్పారు —రైల్వే పాస్ యివ్వాలని, Bus tickets యివ్వాలని క్వార్టర్సులో గదికి ఒక రిఫ్రిజిరేటర్, ఒక సోఫా సెట్ —యివన్నీ అడిగారు. ఇదంతా వింటూంటే ఒకటి జ్ఞాపకం వచ్చింది మా ఊరికి ఒక స్వాములవారు వచ్చారు. ఆయన చెప్పినది తనకు భోజనం వద్దని, అపక్వాహారినని—½ కిలో వెన్న. ½ డజను బత్తాయిలు 12 చెరుకుగెడలు, 1 డజను పూరీలు, యిట్లాంటివి కావాలన్నారు అని చూస్తే మా భోజనం అంతా సామాన్యంగా రు 1 అయితే ఆ స్వాములవారి భోజనం రు. 4½ అయింది. (నవ్వులు) ఆ విధంగా వారు చెప్పేది నీ ఎడం చెయ్యి తియ్యి, నా పుర చెయ్యి పెడతానన్నట్లుగా ఉన్నది. అటు (అపోజిషన్) వైపు అంతా శ్రీ వైష్ణవులు మరి ఆ బుట్టెడు రొయ్యలు ఏమవుతాయో చూడాలి రేపు కేవలం ఏదో N.G.O ల మీద ప్రజల మీద వారు ఎన్నిటి కాల్వలు' ట్టించవచ్చును. మనరాష్ట్రానికి రూ 180కోట్లు వస్తుంటే రూ 110 కోట్లు N G O. లు, ప్యూన్సు. ఉద్యోగులకే కాంగ్రెసు ప్రభుత్వం యిస్తోంది. పోతే 70 కోట్లులో—యిప్పుడు యీ రూ. 100 లు చొప్పున

పెంచినది 4½ లక్షల రూపాయలు సంవత్సరానికి అయితే దీనికి యింత గందర గోళమా? దీనికి యింత పోకబారు ప్రచారానికి దిగవద్దు. ప్రజలవద్దకే వెళ్లాము. మీ వ్యవహారం, మా వ్యవహారం గన్నవరంలో తేలింది. 14 వేల ఓట్లతో గెలిచాము. నెల్లూరు జిల్లాలో యిటీవల 15 నూపాలలో జరిగిన ఉపఎన్నికలలో చూశాంగదా? — ప్రజావాణి: ఈ సభలో మేము 200మందిమి వుంటే — మీరు 100మంది అన్ని రకాలవారు కలిస్తే — నానా గోత్రీభ్యః అన్నట్లు మీ రున్నారు. మరి ప్రజావాణిమీదా, మాదా? కనుక సిగ్గు, బిడియం వదిలేసి మాట్లాడవద్దు. ఆత్మవిమర్శ చేసుకోండి. మీరు చెప్పేది ఆచరణలో పెట్టండి —మీరు 'వద్దు' అని చెప్పేది తీసుకోనకుండ మానివేయండి, అప్పుడు వోట్లు అన్నీ మీవే వచ్చే ఎన్నికలలో! మీరు చెప్పేది ఆచరిస్తూ ప్రచారం చేసుకోనిరండి అని చెబు తున్నాను.

శ్రీ డి వెంకటేశం —అధ్యక్షా, ఈ Payment of Salaries Bill గురించి ముఖ్యంగా యిటువైపునుంచిగాని అటువైపునుంచిగాని సభ్యులు తీవ్ర విమర్శలు జరిపారు అసలు దీనిని Salaries Bill అనుట అనుచితం Allowance అని గాని Honorarium అని గాని పెట్టితే బాగుంటుందని మీద్వారా తెలియ జేస్తున్నాను. శాసనసభ్యులకు ఉన్న గురుతర బాధ్యతలు గుర్తించాలి. ప్రభుత్వ పక్షంనుంచి రూ. 350 లకు జీతాలు పెంచాలని బిల్లు ప్రవేశపెట్టారు కొంత మంది మిత్రులు మాట్లాడుతూ యిది ఎక్కువ చేయకూడదని, గాని amendities పెంచాలని కోరారు ఇప్పుడు రూ 250 లు చొప్పున యిస్తున్నారు. కనీసం నెలకు రూ 50 లు పోస్టల్ ఖర్చులు, ఫామిలీ క్వార్టర్సు రూ. 40 లు లైట్లు, ఫోను రూ 20 లు, యింకా దినానికి బత్తేస్ —యివన్నీ చూస్తే రూ. 250 లు ఏమీ చాలవు. ఇక భార్యా బిడ్డలను పోషించడానికి సరిపోవడమే లేదు. నాలాంటివారు యీ రూ 250 లకు యింకొక రూ 250 లు యింటినుండి తెప్పించుకునే పరిస్థితిలో పడినాము. ఏదో 100 రూపాయలు యిచ్చేశాము. ఈ 100 రూపాయలలో మీకు అన్ని amenities తీరిపోతాయి ఈ బిల్లుకు ఆమోదించమని ప్రభుత్వపక్షంవారు చెప్పడం, మాకు యిదివద్దు అని మేము చెప్పడం కాదు సమస్య ఏ Social worker కు అయినా సరే amenities చాల ప్రధానం. ఈ విషయంలో యితర రాష్ట్రాలతో పోల్చి చూడమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను మనప్రక్కన ఉన్న మైసూరు రాష్ట్రం తీసుకోండి. వారికి ఉచిత గృహవసతి, వారికి కావలసిన allowance పైగా honorarium ఇవన్నీ అన్ని రాష్ట్రాలకంటె హెచ్చుగానే యిస్తున్నారు మన ప్రభుత్వం 350 రూపా యలు చేస్తున్నాము దీనిని మీరంతా ఆమోదించండి అని చెపుతున్నారు. మిత్రులు శివయ్యగారు చెప్పినది చాలవరకు ఆమోదయోగ్యంగా ఉన్నది మాకు amenities బొత్తిగా లేవు. 100 రూపాయలు హెచ్చించినాగాని శాసన సభ్యుడిగా తనయొక్క constituency లో తిరగడంతోపాటు ఈ రాష్ట్రంలో తాను ఒక భాగస్వామిగా ఉండడంవల్ల ఎక్కడ ఏమూల ఏమి జరిగినా ఆ విష యాన్ని ప్రత్యక్షంగా తానుపోయి చూస్తేనేతప్ప, యితరులతో ఆ విషయాలు

వింటే. amenities కాదు. కాబట్టి ఈ విషయంలో ప్రతి ఒక సభ్యునికి అవకాశం కలిగేదానికోసం free pass చాలా essential అని మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. రేపల్లెరుంటలో railway accident అన్నప్పుడు మేము అందరము పోవాలి అనుకున్నాము. మామూలుగా ఒక శాసనసభ్యుడు ప్రయాణం అయితే దాదాపు 12 మంది follow అవుతారు. వీరందరి tea ఖర్చులైనా ఆ శాసనసభ్యుడు పెట్టుకోవాలి. వీరందరికి ఛార్జీలు ఎవరు యిచ్చుకోవాలి? అట్లాంటప్పుడు కనీసం పాస్‌లు అయినా ఉంటే ఆ శాసనసభ్యుడు ఎక్కడ ఏమి జరిగితే అక్కడ తప్పనిసరిగా పోయి చూస్తారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఎక్కడ ఏది జరిగినా వెళ్ళి చూసివస్తున్నారు. ఆయనకు అది అలవాటు అయ్యింది. పైగా ఆయనకు ఏ encumbrance లేదు. తాపీగా ఏ కారులోనో స్వంత ఖర్చుతోనో ఆ స్థలానికి వెళ్ళి చూస్తారు. మొన్న మేము గోపవరం పోవాలి అనుకున్నాముగాని పోలేకపోయాము. ఇలాంటివి ఎన్నో సమస్యలు రాష్ట్రంలో ఏర్పడినప్పుడు ప్రత్యక్షంగా పోయి చూస్తేనేతప్ప అచ్చటి విషయాలు గ్రహించుకొనే అవకాశం మాకు ఉండదు. కాబట్టి తప్పనిసరిగా pass లు యివ్వవలెనని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. 350 రూపాయలు, 500 రూపాయలు అని కాకుండా ఈ సమస్య సభా అధ్యక్షులైన మీకేయిస్తున్నాను. మీరే ఒక విధంగా తీర్మానంచేసి తీర్పు చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య శెట్టి :—అధ్యక్షా, సభ్యులంతా మాట్లాడారు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారు. వారికి లోపల ఉత్సాహంగా ఉన్నది. బైటికి ఆమాట చెప్పకపోతే పేరు బైటికి రాదుగదా! ఆ విషయం వాళ్ళకు తెలుసు. ప్రజలసేవ ప్రజలసేవ అంటున్నారు. అందరు ప్రజలసేవ చేసేవచ్చారు. ప్రజలసేవ చేయక ఎవరూ రాలేదు. ఎంతమంది ప్రజలసేవ చేశారు ఏమిటి అనేది వారికి అర్థం అయ్యే ఉంటుంది. గడియగడియకు అది ఉచ్ఛారణ చేయడం ఏమి లాభంలేదు. Pass లు యిస్తే మంచిది అని చెప్పారు. కొన్ని బస్సుమార్గాలే గాని రైలుమార్గాలు లేని నియోజకవర్గాలు ఉన్నాయి. వారు pass తీసుకొని ఏమిచేస్తారు? ఏ పల్లెకుపోయి ఎలా చూడగలుగుతారు? ఎట్లా పోగలుగుతాడు. స్వల్ప రూపంగా కొంతవరకు ఎక్కిస్తే దానికి కావలసిన సౌకర్యం ఆ సభ్యుడు ఏర్పరచుకొని పోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిని నేను బలపరుస్తూ కొంతవరకు ఎక్కువ చేయవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:-అధ్యక్షా, ఈబిల్లుపైన 19మంది గౌరవసభ్యులు మాట్లాడారు. ఉపన్యాసాలు అన్నీ వింటే నాకు అణుమాత్రం అయినా ఆశ్చర్యం కలుగలేదు. ఇంకోరకంగా ఉంటే ఆశ్చర్యం కలిగి ఉండేదేమో. ఈ సభలోకి వచ్చినప్పుడు ఎవరు ఏమి మాట్లాడాలో ఎవరిపాత్ర ఏవిధంగానిర్వహించుకోవలెనో ఆ విధంగా record వరకు నిర్వహించుకున్నారు. ఏమి సందేహంలేదు. ఇప్పుడు యిది ఎవరికో ఒక పార్టీ వారికిచెందినదని లేకపోతే కొద్దిమందికిమాత్రమే

ఈ సౌకర్యాలన్నీ పెంచుకోవాలని కోరారని, తక్కినవాళ్ళంతా కోరకున్నప్పటికీ అధిక సంఖ్యాకులకు యిష్టంలేని బిల్లుగా దీనిని ఎవరిమీదనో రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారని ఈ విధంగా చిత్రించడం సబబుకాదు. న్యాయంకాదు అని మనవి చేస్తున్నాను. ఎవరో లక్షాధికారులకు, కోటీశ్వరులకు బాగా ఆస్తిపాస్తులు ఉన్న వారికి ఉపకరించేది కాదు. కేవలం మిత్రులు గోవిందరావుగారిబోటి కార్యకర్తలకే ముఖ్యంగా యిది ఉద్దేశించబడిందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు అనేక ఖర్చులు ఉన్నాయి. ఉత్తరాలు వ్రాయవలసి ఉంటుంది. మాకు service stamps యివ్వకూడదా అన్నారు. ఈ 100 రూపాయలు కేవలం మీ గృహ కృత్యాలకు వాడుకోమనిగాని stamps పైన ఖర్చుపెట్టాలనిగాని ఎక్కడా అంత లేదు. 50 రూపాయలు బస్సులకు ఖర్చు అవుతున్నాయి అన్నారు. ఈ 100 రూపాయలలో నుంచి 50 కాదు, 10 కూడ ఖర్చుపెట్టడానికి వీలులేదని ఎక్కడా లేదు. అసలు ఈ సభ్యులయొక్క కార్యక్రమానికి వారి అపారమైన సేవలకు విలువలు కడతారా అన్నారు. క్షమించాలి. ఎప్పుడూ కూడ విలువలు కట్టే ఉద్దేశ్యం ఈ బిల్లుది కానేకాదు. ఇదివరకు ఉన్నటువంటి సభ్యులయొక్క కార్యక్రమాన్ని మరింత తీవ్రతరం చేయడానికి ఏదో పత్రం పుష్పం ఫలం తోయమని ప్రభుత్వానికి తోచినంతవరకు తీసుకువచ్చాము. అంతేగాని మీకు విలువలు కట్టడం, అమ్ముడు పొమ్మని చెప్పడం అటువంటి దురుద్దేశ్యాలు ఏమి లేవని మనవి చేస్తున్నాను. అంతా feel చేసినటువంటి విషయం. ఎవరైనా వద్దు అని అనుకుంటే, అక్కడ ఉండవచ్చు, యిక్కడ ఉండవచ్చు. మాకు అనవసరం అని అనుకొనేది. కాంగ్రెసు సభ్యులు కొంతమంది చెప్పారు. దానితో నేను ఏమాత్రం ఏకీభవించడంలేదు. నేను వారికి సవినయంగా మనవిచేసేది– మొట్ట మొదటి బిల్లు వారిదే అయిఉండాలి. Enhanced emoluments తీసుకోవడానికి మొదట వారే నడవండి. వారి వెంట మేము నడుస్తాము అని చెబుతున్నాను. కాని వారు తీసుకోవద్దు మేమే తీసుకుంటాము అని చెప్పడంలేదు. వాస్తవంలో యిది చాలమంది కావాలనుకొని తెచ్చిన బిల్లుగాని, చాలమంది వద్దని, కొంతమంది కావాలన్నటువంటి బిల్లు కాదు. రెండవది. ఈ బిల్లు తీసుకురావడంవల్ల మనం ఏదో ప్రజాద్రోహం చేశాము అనే మాట వస్తే ప్రజలముందు వారు మేము ఒకే సారి ఒకేవిధంగా జవాబుదారి అయితే మంచిది. వారిని తీసుకోవద్దని నేను అనడం లేదు. వారు తీసుకోవలసిందే. వీరు తీసుకోవలసిందే. ఉపన్యాసాలు ఎలా ఉన్నా తీసుకోవడం మాత్రం తప్పక తీసుకోండి అని మనవి చేస్తున్నాను. ఉపన్యాసాలలో వేరే సౌకర్యాలు కావాలని కోరారు. వేరే సౌకర్యాలు అంటే అవన్నీ ఉచితంగా వచ్చే సౌకర్యాలు ఏమి లేవు. బస్‌పాస్‌లు కావాలని, యింకా ఏమేమి కోరారో గౌరవ సభ్యులు వాటన్నిటికి డబ్బు ఏదో ధంగా చెల్లించుకోవలసి వస్తుంది. గౌరవ సభ్యులు కొందరు చెప్పినట్లు R. T. C. బస్సులు అన్ని జిల్లాలకు లేవు. అన్ని చోట్లకు వెళ్ళాలంటే ఈ పాస్‌లు పనికిరావు. రైల్వేలైన్లు కొన్ని జిల్లాలకు అసలు లేనేలేవు. కరీంనగర్ జిల్లావారికి రైలు pass యిస్తే 3 స్టేషన్లు మాత్రం వాళ్ళు visit చేయగలుగుతారు. అంతకన్న ఏమిలేదు.

అదిలాబాద్ వారికి 4 వ stations వుంటాయి అంటాని యిది సరైనదికాదు. ఏ రూపేణా అయినాసరే ఈ సొంత యింటి వాటిని పెంచకూడదని సంకల్పమని భావించడం జరిగింది General consensus వున్నదని నేను మనవి చేస్తున్నాను దానిని నేను యిక్కడ యిచ్చి వుంటే బాగుండేదని నేను చాల బాధ్యతతో మనవి చేస్తున్నాను ఆ తరువాత యింకా ministers గురించికూడ చెప్పారు. మంత్రులయొక్క లెక్కలను సుమారు చూస్తే, బహుశా కొన్ని సందర్భాలలో సభ్యుడిగా వుండడమే నయమేమో అనిపిస్తుంది ... జీతాలు, యిదివరకు వెయ్యి రూపాయలనుకున్నా, యిప్పటిపరిస్థితిలో, యీనాడు ఏమంత్రికైనా తీసుకున్నది ఎంత వచ్చు, ఏమిటి తెలియదు. అన్ని ఖర్చులుపోను అంటే టాక్సులు అన్నిపోగా, 900 అంటే ఏమంత్రికీ రావడంలేదు. హైదరాబాదులో, గవర్నమెంటువారు యిచ్చినకారులో తిరగాలంటే 500 రూపాయలకు తక్కువ కాకుండా పెట్రోలు ఖర్చు. ఇటువంటి మంత్రులని, సభ్యులని-మేము మంత్రులము, వారు సభ్యులని యింకొక భావంతో చెబుతున్న విషయమేమీకాదు. ఇది అక్షరసత్యం. ఇది వెరిఫై చేసి సత్యమనికూడా చెబుతున్నాను. ఈనాటిపరిస్థితులలో మంత్రులు కూడా పెట్రోలుఖర్చుకని, యితర్త్రా అలవెన్సు పెంచుకోవడం జరుగుతున్నదంటే అది ప్రజాద్రోహమని గాని ప్రజలయొక్క పరిస్థితులను తెలుసుకోకుండా నిర్ణయించుకొని చేస్తున్నారని గాని, అనుకోవడానికి వీలులేదు. సబ్జెక్టివ్‌గా కాదు, ఆబ్జెక్టివుగా ఆలోచించమని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. ఆబ్జెక్టివుగానే ఆలోచిస్తున్నాం. ఎవరెవరికి ఎటువంటి అవసరాలు వున్నాయో, ఎవరెవరికి అదనంగా యివ్వవలసిన అవసరం వున్నదో ఆలోచించకుండా యీ ప్రభుత్వం వుండలేదని నేను మనవి చేస్తున్నాను. గత రెండు మూడు సంవత్సరాలుగా, అనేక వర్గాలకుచెందిన ఉద్యోగులకు ఎప్పటికప్పుడు వారి యొక్క ఎమాల్యుమెంట్సు పెంచడం జరుగుతూ వచ్చింది. ఇక ముందు పెంచడం జరగదని చెప్పడానికి వీలులేదు, అయితే గౌరవ సభ్యులకు సంబంధించి, మంత్రులకు సంబంధించి ముగటిసారిగా, చాలాకాలం తరువాత యీబిల్లు తీసుకురావడం జరిగింది. ప్రజాసమస్యగా భావించకుండా, లేక ధనికులు బీదవారు అనే వర్గసమస్యగా భావించకుండా యీనాటి పరిస్థితులలో ప్రజాప్రతినిధులైన గౌరవసభ్యులు తమ కర్తవ్యాలను నిర్వహించడానికి యీమాత్రం యితోధికమైన సౌకర్యాలు కల్పించడం అవసరమని భావించి తీసుకువచ్చినబిల్లుగాని అంతేకాని యిందులో ప్రత్యేకమైన విశేషమేమీలేదనీ మనవిచేస్తున్నాను. ప్రస్తుతపరిస్థితులదృష్ట్యా యిదికూడా చాలదని వాదించేవారు వున్నారు, లేరనికాదు ఇతరదేశాలలో చూసినట్లయితే-అక్కడ మెంబర్స్ ఆఫ్ పార్లమెంట్, మెంబర్స్ ఆఫ్ కాంగ్రెస్, మెంబర్స్ ఆఫ్ సెనేట్‌గాని అమెరికాలో-ఎటువంటి స్టేట్‌లో వుంచుతారు, హాండ్ టు మౌత్ అనే పరిస్థితిలో వారు వుండరు. శాలరీ తీసుకుంటే మా గౌరవం పోతుంది. తీసుకునేదానిని శాలరీ అంటే మా గౌరవం తగ్గిపోతుంది అనే భావాలు యీనాటిపరిస్థితులకు అనుగుణమైనవికాదు. హౌస్ ఆఫ్ లార్డ్సుగా కాకుండా,

ఏవిధవర్గంనుండి అయినా శాసనసభ్యుడిగాగాని, పార్లమెంటు సభ్యుడిగాగాని వచ్చి అవకాశాలు అందరికి ఉపయుక్తమైయున్న కాలంలో ప్రజాసేవా కార్యక్రమాలనిర్వహణ సమయంలో శాయి తీసుకునే మొత్తంవలన గౌరవానికి భంగం కలుగుతుందనే భావం యీనాటికి పరిస్థితులకు కనుగుణమైన భావం కాదని మనవిజేస్తున్నాను. ఇంక దాని నామకరణం విషయంలో శాలరీ కాదు, ఆనరేరియం అనే యీ చర్చవల్ల యిప్పుడు లాభం లేదు. ప్రస్తుతపరిస్థితులలో ఎవరి ఆర్థికపరిస్థితి ఎప్పుడు ఏవిధంగా వుంటుందో చెప్పలేము కాబట్టి అందరినీ ఎలొవాంట్ పెంచడం, వారికి అవసరమైన సౌకర్యాలు యివ్వడం, వారికుటుంబాన్ని వారు జరుపుకునే పరిస్థితులలో ఒకరకంగా యిది కల్పించడం అవసరం కాబట్టి మనం దానినిగురించి చర్చించవద్దని మనవి జేస్తున్నాను. రెండవది ఇతరస్టేట్సులో పోల్చిచూస్తే మనం చాలాఎక్కువగా యిస్తున్నామనేమిచెప్పలేము అనేకస్టేట్సు లెజిస్లేచర్సులో యింతకంటేకాస్త ఎక్కువగాయివ్వడం జరుగుతున్నది. అందువలన, మనమేమీ ఎక్కువగా యిస్తున్నామని, అన్యాయమని విమర్శించడానికి వీలులేదు. ఇంతకంటే ఎక్కువ యివ్వడం ప్రస్తుత పరిస్థితులలో వీలుగాని ప్రజా ప్రతినిధులకు ఇంతకంటె ఎక్కువ ఇవ్వడం బాగుండదేమో ప్రజలను దృష్టిలోవుంచుకుని ఎంతవరకు వీలైతే అంతవరకు న్యాయమనిపిస్తే అంతవరకూ చేయడం జరుగుతుందని, అదేమంచిదనీ నేను మనవిజేస్తున్నాను కాబట్టి, దీనికి సంబంధించిన విషయాలు యింకా ఏమీ చర్చకు రావలసిన అవసరంలేదని, దీనిని ఆమోదించవలసినదని మనవి జేస్తున్నాను.

శ్రీ డి వెంకటేశం -అధ్యక్షా, మంత్రిగారు సెలవిస్తూ శాలరీ అని. ఆనరేరియం అని ఎలవెన్స్ అని అన్నారు శాలరీకిబదులు ఆనరేరియం అంటే బాగుంటుందిగదా.

శ్రీ పి. వి నరసింహారావు —ఇదివరకు బిల్లులోవున్నదే తీసుకువస్తున్నాం. It is not as if we are bringing it for the first time and christening it as salary for the first time, Sir.

Mr. Speaker —I think even in the other Legislatures the word used is "salary" In Parliament also, the word "salary" is used.

Sri D. Venkatesham —We are not paid people. It is only honorarium given to members. We cannot claim any pension. By having salary, one will become a pensioner. What I feel is, it is better to substitute in the place of "salary", "honorarium" or "allowance".

Mr. Speaker —You can consider about it later on.

Sri P V Narasimha Rao —This is a term which has been used in the Constitution I don't think we can go out of it

Mr Speaker.—The question is

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1968, be read a first time"

The motion was adopted.

Sri P. V. Narasimha Rao :—Sir, I beg to move.

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1968, be read a second time"

Mr. Speaker – Motion moved

(Pause)

Mr. Speaker: The question is.

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1968 be read a second time"

The motion was adopted.

CLAUSE 2

Mr. Speaker: There are as many as 9 amendments. to this clause and I suppose all of you are moving the amendments Most of the members had occasion to speak during the general discussion and so I shall straightaway put all the amendments to vote without any discussion.

Sri K. Muniswamy :—Sir, I beg to move.

"In sub-section (1) of new section 3 after the words "Council of Ministers" insert the words "and the Leader of the Opposition".

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"In sub-section (1) of new section 3 after the words "Council of Ministers" insert the words "and the Leader of the Oppposition".

The motion was negatived.

Sri G. Sivaiah : Sir I beg to move :

"In sub-section (1) of of new section 3 delete the words "and a conveyance allowance of two hundred rupees per mensem".

Mr. Speaker : - Amendment moved.

(Pause)

Mr Speaker :—The question is

"In sub-section (1) of new section 3 delete the words "and a conveyance allowance of two hundred rupees per mensem".

The mot on was negatived.

Sri K. Muniswamy :– Sir, I beg to move :

"In sub-section (2) of new section 3 after the words "other Ministers" insert the words "and the Leader of the Opposition"

Mr Speaker :—Amendment moved
(Pause)

Mr Speaker :—The question is :

"In sub-section (2) of new section 3 after the words "other Ministers" insert the words "and the Leader of the Opposition"

The motion was negatived.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move

"In the proviso to sub-section (2) of new section 3 for the words "five hundred" substitute the words "three hundred"

Mr Speaker :—Amendent moved :
(Pause)

Mr Speaker :—The question is :

"In the proviso to sub-section (2) of new section 3 for the words "five hundred" substitute the words "three hundred".

The amendment was negatived.

Sri G Sivaiah :—Sir, I beg to move

"Delete the proviso in sub-section (2) of new section 3".

Mr Speaker :—Amendment moved
(Pause)

Mr Speaker :—The question is :

"Delete the proviso in sub-section (2) of new section 3".

The motion was negatived.

Sri K Muniswamy :—Sir, I beg to move :

"In sub-section (3) of new section 3 after the words "any other Minister" insert the words "and the Leader of the Opposition"

Mr. Speaker :—Amendment moved
(Pause)

Mr Speaker :—The question is

"In sub-section (3) of new section 3 after the words "any other Minister" insert the words "and the Leader of the Opposition".

The motion was negatived.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move :

"In sub-section (3) of new section 3 delete the words "whether or not",

Mr. Speaker :—Amendment moved.
(Pause)

Mr. Speaker : The question is :

"In sub-section (3) of new section 3 delete the words "whether or not".

The motion was negatived.

Mr. Speaker : Now, there are two amendments given notice of by the Chief Minister. He may move them.

Sri K. Brahmananda Reddy : Sir, I beg to move

"In clause 2, in sub-section (1) of new section 3, for the words "two hundred" substitute the words "four hundred"

Mr. Speaker :— Amendment moved.
(Pause)

Mr. Speaker :—The question is :

"In clause 2 in sub-section (1) of new section 3, for the words "two hundred" substitute the words 'four hundred.'"

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to move :

"In clause 2, after sub-section (3) of new section 3 add the following new sub-section :—

"(4). The income-tax payable by the Chief Minister, the Deputy Chief Minister, if any, or any other Minister, in so far as it relates to the salary, allowances and perquisites mentioned in this section, shall be borne by the State Government.";

Mr. Speaker :— Amendment moved.

శ్రీ జి. లచ్చన్న:— స్టేటు గవర్నమెంటు భరించాలన్నారు. దీనిని బట్టి యీ వేళ గవర్నమెంటు ఆస్తిలేని మంత్రులకు వేయి రూపాయల జీతము, ఇంటి అద్దె 500 రూ.లు, కన్వేయన్సు అలవెన్సు 400 రూ. లు.— మొత్తం 1,900 రూ.ల వరకు పెరుగుతోంది. ఇప్పుడున్న పరిస్థితి ఏమంటే—మంత్రిగారికి వస్తున్న జీతము, ఇంటి అద్దె కలిపి వస్తున్న మొత్తం మీద వేసిన ఇన్‌కంటాక్సు మంత్రిగారే కట్టుకుంటున్నారు. ఇప్పుడు హోం మినిస్టరుగారు చెప్పినట్లుగా 1250 రూ.ల మీద ఇన్‌కంటాక్సు పోగా మంత్రులకు నెట్ వేయి రూపాయల లోపు 900 రూ.ల చిల్లర మాత్రమే వస్తున్నది. ఇప్పుడు యీ అమెండుమెంటు వల్ల గవర్నమెంటు పావుసెస్ లేనివారికి 1 800 రూ.ల వరకు ప్రభుత్వం యిచ్చుకుంటూ దానిమీద పెరిగిన ఇన్‌కంటాక్సు కూడ— ఇప్పుడు సొంత ఆస్తి లేని మంత్రిగారి పొజిషన్ ఒకటి, సొంత ఆస్తివుండి సంవత్సరానికి 20 వేలు 60 వేలు ఆదాయం వచ్చే మంత్రిగారి పొజిషను ఒకటి అవుతుంది, ఇన్‌కంటాక్సు స్లాబ్ సిస్టం మీద వారికి అడిషనల్‌గా వచ్చే మొత్తంమీద కూడ ఇన్‌కంటాక్సు మొత్తం

కూడ వారికి తప్పనిసరిగా పెరుగుతుంది ఈ విధంగా పెరుగుదలలు చూచుకుంటే గవర్నమెంటు ఇళ్లు లేనివారికి ఎంత చెల్లించవలసివస్తుంది, గవర్నమెంటు ఇంట్లో వున్నవారికి ఎంత చెల్లించవలసి వస్తుంది అనే డేటా కూడ మాకు సప్లయి చేస్తే బాగుంటుందని నా మనవి. గవర్నమెంటు ఇంట్లో లేనివారికి మాత్రం సుమారు వేయి రూపాయల జీతం, మిగతావి కలుపుకుని రెండు వేల రూపాయలకు పైగా గవర్నమెంటు ఏదో ఒక రూపంగా ముట్టచెప్పినట్లవుతుంది ఇన్‌కంటాక్సు చెల్లించడమంటే — ఇంటి అద్దె 500 రూపాయలు, సేప్చుయర్ అలవెన్సు 400 రూపాయలు, జీతం వేయి రూపాయలు— మొత్తం చూచుకుంటే 2,400 రూ. ల వరకు ప్రభుత్వ ధనం మంత్రిగారి విషయంలో ఖర్చయే పరిస్థితి కనబడుతున్నది. ఇది కొంచెం విపరీతంగా పెట్టుకున్న భారమవుతుందేమో ఆలోచించాలని మనవి చేస్తున్నాను

శ్రీ పి వి. నరసింహారావు — 200 నుంచి 400 చేసిన సప్చుయన్సు అలవెన్సుకు టాక్సులేదు. అది దీని పర్వ్యూలోకి రాదు. ఇండ్లు వున్నవారు గవర్నమెంటు యిళ్లలో వున్నట్లయితే తమ యింటిపైన వచ్చే ఆదాయమును వద్దనలేము కదా In lieu of Government house to which every Minister is entitled, we give him Rs 500 ఇతర ఆదాయాలు కలిస్తే ఇన్‌కంటాక్సు స్లాబ్ పెరుగుతుందనేది క్రొత్త విషయం కాదు. We have got several perquisites which are free from incometax in so many laws. అక్కడ ఏవిధంగా కంప్యూట్ చేస్తారో ఇక్కడ కూడ అట్లాగే చేస్తారని మనవి చేస్తున్నాను. దీనికి కావలసిన వివరాలు పనిలేదు.

శ్రీ జి లచ్చన్న — Free from income tax అనే సమస్య మనకు చెప్పడానికి అధికారంలేదు. ఈ అమెండుమెంటువల్ల ఎంత ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటువారు వేస్తారో అంత గవర్నమెంటు అదనంగా చెల్లించుకుంటుందనేది గాని ఫ్రీ ఫ్రం ఇన్‌కంటాక్సు అనే సమస్యలేదు.

శ్రీ పి వి. నరసింహారావు —Free అంటే గవర్నమెంటు చెల్లించుతుంది అన్నాము There are well established principles for computing that figure. I do not think there is any need for us to make any changes here. The intention is very clear and the income-tax people know how to calculate and it will be done accordingly

Mr Speaker ,— The question is :

"In Clause 2 after sub section (3) of new Section 3, add the following new sub-section :

'(4). The income-tax payable by the Chief Minister, the Deputy Chief Minister if any, or any other Minister, in so far as it relates to the salary, allowances and perquisites mentioned in this section shall be born by the State Government ',

The motion was adopted.

Mr Speaker —The question is :

"That clause 2, as amended 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2. as amended, was added to the Bill

CLAUSE 3.

Sri G Sivaiah :- Sir 1 beg to move :

"In sub-section (1) of new section 4, deleted the words 'and a conveyance llowance of two hundred rupees per mensem'.".

Mr Speaker .—Amendment moved.

( Pause )

Mr Speaker : The question is :

" In Sub section (1) of new Section 4, delete the words 'and a conveyance allowance of two hundred rupees per mensem ",

The motion was negatived.

Sri G Sivaiah .—I beg to move :

"Delete the proviso in sub-section (2) of new section 4".

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker : -The question is .

"Delete the proviso in sub-section (2) of new Section 4".

The motion was negatived.

Sri R. Satyanarayana Raju : -Sir, I beg to move:

"In the proviso to sub-section (2) of new section 4, for the words 'five hundred rupees', substitute the words 'three hundred rupees'.".

Mr, Speaker :- Amendment moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"In the proviso to sub-section (2) of new section 4 for the words 'five hundred rupees', substitute the words 'three hundred rupees'.".

The motion was negatived.

Mr. Speaker :—There are two amendments given notice of by the Chief Minister.

Sri P. V. Narasimha Rao :—Sir, I beg to move :

'In Clause 3, in sub-section (1) of new section 4, for the words 'two hundred' substitute the words 'four hundred''.

Mr Speaker —Amendment moved
(Pause)

Mr Speaker —The question is.

"In clause 3, in sub-section (1) of new section 4, for the words 'two hundred, substitute the words 'four hundred "

The motion was adopted

Sri P. V Narsimha Rao —Sir, I beg to move.

"In clause 3. after sub-section (4) of new section 4, add the following new sub-section

'57 The income tax payble by the Speaker or the Chairman, in so far as it relates to the salary, allowances and perquisities mentioned in this section, shall be borne by the State Government

Mr. Speaker —Amendment moved.
(Pause)

Mr· Speaker —The question is

"In Clause 3, after sub-section (4) of new section 4, add the following new sub-section

'(5) The income-tax payable by the Speaker or the Chairman, in so far as it relates to the salary, allownces and perquisites mentioned in this section, shall be borne by the State Government'

The motion was adopted.

Mr. Speaker —The question is ·

"That Clause 3, as amended, do stand part of the Bill".

The motion was adopted.

Clause 3 (as amended) was added to the Bill

CLAUSE 4.

Sri P· Narsinga Rao .—Sir, I beg to move.

"In Clause 4 for the words' three hundred and fifty rupees substitute the words four hundred and fifty rupees'."

Mr· Speaker :—Amendment moved.
(Pause)

Mr. Speaker .—The question is ·

'In Clause 4, for the words 'three hundred and fifty rupees,' substitute the words 'four hundred and fifty rupees' "

The motion was negatived,

Sri D Venkatesham :—Sir, I beg to move :

"In clause 4, for the words 'three hundred fifty rupees', substitute the words 'four hundred rupees'.

Mr Speaker Amendment moved.
(Pause)

Mr. Speaker The question is:

"In clause 4 for the words 'three hundred fifty rupees', substitute the words 'four hundred rupees'.

The motion was negatived.

Sri D Venkatesham :—In clause 4 for the words 'three hundred and fifty rupees' substitute the words 'five hundred rupees'.

Mr. Speaker: Amendment moved
(Pause)

Mr Speaker The question is:

' In clause 4, for the words 'three hundred and fifty rupees', substitute the words 'five hundred rupees'.

The motion was negatived.

Sri K. Govinda Rao. —Sir, I beg to move:

"For Clause 4, substitute the following —

'(4) Add a new sub-clause (aa) of sub-section (1) of Section 11 of the principal Act

'(a a) (i) Every Member of Legislature shall be entitled for a free quarter in the city of Hyderabad.

(ii) Every member shall be provided with a telephone at his permanent residence.

(iii) Every member shall be allowed to use free the jeep of the Panchayat Samithi of which he is a full member for not less than five days per month in his constituency.

(iv) Every member shall be entitled for a first class railway pass for travel in the State of Andhra Pradesh and pass in R. T. C. buses in our state wherever they are available.

(v) All expenditure borne by each of the members of State Legislature on postal and telegraph charges shall be reimbursed by the State Government".

Mr. Speaker :—Amendment moved.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, ప్రభుత్వానికి ఒక్క పైసకూడ ఖర్చు లేకుండా—కనీసం పంచాయితి సమితి జీపులు మాకు ఇప్పించండి కన్వేయన్సు కోసం అంటున్నాము. దీనిని గురించి ప్రభుత్వంవారు పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—లేదు. అందులో చాల చిక్కులు వున్నాయి.

Mr Speaker :—The question is

"For Clause 4, substitute the following:

'4 Add a new sub clause (aa) of sub-section (1) of Section 11 of the principal Act.

'(aa) (i) Every Member of Legislature shall be entitled for a free quarter in the city of Hyderabad.

(ii) Every member shall be provided with a telephone at his permanent residence

(iii) Every member shall be allowed to use free the jeep of the Panchayat Samithi of which he is a full member for not less than five days per month in his constituency

(iv) Every member shall be entitied for a first class railway pass for travel in the State of Andhra Pradesh and a pass in R. T. C buses in our State wherever they are availble

(v) All expenditure borne by each of the members of State Legislature on postal and telegraph charges shall be reimbursed by the State Government'."

The motion was negatived.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move

"In clause 4 for the words 'three hundred and fifty rupees', substitute the words 'two hundred and fifty rupees'."

Mr Speaker :—Amendment moved.

(Pause)

Mr Speaker :—The question is:

"In Clause 4 for the words 'three hundred and fifty rupees', substitute the words 'two hundred and fifty rupees."

The motion was negatived.

Sri R. Satyanarayana Raju :—I beg to move:

"Delate Clause 4".

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker :—The question is.

"Delete Clause 4."

The motion was negatived.

Mr. Speaker :—The question is:

"That Clause 4 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Sri G. Sivaiah :—Sir, I beg to move

"Add the following new sections at the end of Section 11 of the principal Act .

11 A All the member of the Andhra Pradesh Legislative Assembly shall be provided Government jeep cars for 60 days in an year to tour their respective Assembly Constituencies.

11 B. All the members of the Andhra Pradesh Legislative Assembly and Council shall be provided with service postal stamps for official correspondence and free passes to travel in A P. S. R T C buses and Indian Railways within the boundaries of Andhra Pradesh and Telephones at Government cost wherever the telephone system is working.

11 C. All the members of the Andhra Pradesh Legislative Assembly and Council shall be provided with free accommodation during the periods of Assembly, Council and Committee meetings".

Mr. Speaker : - Amendment moved.

(Pause)

Mr. Speaker : The question is :

"Add the following new sections at the end of Section 11 of the Principal Act.

11 A. All the members of the Andhra Pradesh Legislative Assembly shall be provided Government jeep cars for 60 days in an year to tour their respective Assembly constituencies.

11 B. All the members of the Andhra Pradesh Legislative Assembly and Council shall be provided with service postal stamps for official correspondence and free passes to travel in A P. S R. T. C. buses and Indian Railways within the boundaries of Andhra Pradesh and Telephones at Government cost wherever the telephone system is working.

11 C. All the members of the Andhra Pradesh Legislative Assembly and Council shall be provided with free accommodation during the periods of Assembly, Council and Committee meetings".

The motion was negatived.

CLAUSE 1

Sri Vavilala Gopalakrishnayya : I beg to move :

"This Act comes into force at once".

Mr. Speaker : -Amendment moved.

(Pause)

Mr Speaker —The question is

"This Act comes into force at once"

The motion was negatived

Sri R Satyanarayana Raju — I beg to move :

"In sub-clause (2) of Clause 1 for the words' on the sixth March, 1967', substitute the words 'from the date of the commencement of the Amendment Act'.

Mr Speaker —Amendment moved

(Pause)

Mr Speaker . —The question is

"In sub-clause (2) of Clause 1 for the words 'on the sixth March, 1967' substitute the words 'from the date of the commencement of the Amendment Act,"

The motion was negatived.

Sri T Satyanarayana —Sir, I beg to move ·

In sub-clause (2) of Clause 1 delete the words "except section 4 and section 4 '.

Mr Speaker ,—Amendment moved

(Pause)

Mr Speaker The question is .

"In sub-clause (2) of Clause 1 delete the words 'except section 4 . and section 4"

The motion was negatived

Sri D Kondal Rao . - Sir, I beg to move :

"In sub-clause (2) of Clause 1 delete the words 'except section 4' and' and section 4 shall come into force at once "

Mr. Speaker ·—Amendment moved

(Pause)

Mr Speaker ·— The question is :

"In sub-clause (2) of Clause 1, delete the words 'except Section 4' and' and section 4 shall come into force at once."

The motion was negatived

Sri P. V Narasimha Rao —Sir, I have got one amendment. In clauses 2 and 3 we have adopted certain amendments This is consequential, so that they may not be given retrospective effect It will have prospective effect. This amendment is meant for that I beg to move

For existing sub-clause 2 of Clause 1, substitute the following:

"(2) This Act, except the provisions in—

(i) sections 2 and 3, in so far as they relate to the conveyance allowance and the income-tax to be borne by the State Government, and

(ii) section 4, shall be deemed to have come into force on the 6th March 1967, and the provisions excepted in items (i) and (ii) above shall come into force at once".

Mr Speaker .—Amendment moved.

శ్రీ జి. లచ్చన్న :— ఈ వ్యత్యాసం చూపించడానికిగల ఉద్దేశం ఏమిటో చెబితే ఒప్పుకుంటాను. మంత్రులకు retrospective effect ఎందుకు ?

శ్రీ పి. వి. నరసింహారావు :— Retrospective effect లేకుండా ఉండాలనే అమెండుమెంటు ఉద్దేశం

శ్రీ జి. లచ్చన్న :— Income tax గురించి కూడా retrospective effect లేదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— దానికి కూడా లేదు.

Mr. Speaker : They are not giving retrospective effect It comes into force after the Bill becomes law That is the effect of this amendment The question is:

"For existing sub-clause (2) of Clause 1, substitute the following

"(2) This Act, except the provisions in

(i) sections 2 and 3, in so far as they relate to the conveyance allowance and the income-tax to be borne by the State Government, and

(ii) Section 4, shall be deemed to have come into force on the 6th March 1967, and the provisions excepted in items (i) and (ii) above shall come into force at once".

The motion was adopted

Mr. Speaker : – The question is :

"That Clause 1, as amended 1, do stand part of the Bill".

The motion was adopted.

Clause 1 as amended was added to the Bill.

ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :— The question is :

"That the Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted

The Enacting Formula and the Long Title were added to the Bill.

Sri P. V. Narasimha Rao :— Sir, I beg to move :

"That the Andhra Preaderh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill' 1968 be read a third time

Mr Speaker — Motion moved

(Pause)

Mr. Speaker:—The question is.

That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1968 be read a third time

The motion was adopted

Mr Speaker.—The House now stands adjourned till 8 30 A M on 8th July, 1968

The House then adjourned till Half-past Eight of the clock on Monday, the 8th July, 1968.